


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

సంపుటి 08, సంచిక: 313 | మంగళవారం | 14-10-2025 | కరీంనగర్

Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar**

పేజీలు: 12+8 | వెల రూ. 5.00

ఆర్ఎస్ఎస్ గతం, వర్తమానాలను ఎందుకు కప్పిపుచ్చలేరు? **06**

గాజా అంతఃకలహాల్లో 27మంది మృతి **02**

ఇదంతా నోబెల్ బహుమతి కోసం చేయలేదు : ట్రంప్



## సృజనాత్మక విధ్వంసమే మార్కెట్‌కు రక్ష!

### ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

**స్టాక్‌హోం:** ఆర్థికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ కమిటీ ఉమ్మడిగా బహుమతి ప్రకటించింది. నార్త్‌వెస్ట్రన్ యూనివర్సిటీకి చెందిన జోయల్ మోకిరీ, ఫ్రాన్స్ ఉన్నత కళాశాల–లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు చెందిన ఫిలిప్ అఘియన్, బ్రౌన్ యూనివర్సిటీకి చెందిన పీటర్ హోవిట్‌లకు నోబెల్–2025 పురస్కారం లభించింది. నూతన సాంకేతిక ప్రపంచంలో సరికొత్త ఆవిష్కరణల ప్రాతిపదికపై ఆర్థిక వృద్ధి ఆధారపడి ఉంటుందని ఈ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా వివరించారు. ఆర్థిక వృద్ధి ఎప్పుడూ తరువాయి 12లో



## సంక్షేమ హాస్టళ్ల అత్యవసర ఖర్చులకు

# రూ.60 కోట్లు

- వివిధ శాఖల సీనియర్ అధికారులకు చెక్కు అందజేసిన ముఖ్యమంత్రి
- సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి ఫేసియల్ రికగ్నైజేషన్
- వైద్య కళాశాలలతో హాస్టళ్ల అనుసంధానం, విద్యార్థులకు వైద్య పరీక్షలు
- వైద్య సేవలు, విద్యా సాంకేతికత, తనిఖీలకు ప్రత్యేక యాప్‌లు
- సంక్షేమ వసతి గృహాల సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుంచి రూ.60 కోట్లు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. హాస్టళ్లకు కేటాయించిన నిధుల చెక్కులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వివిధ శాఖల సీనియర్ అధికారులకు అందజేశారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసిసిసిలో సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపునకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా, జవాబుదారీతనం ఉండాలని ఆయన అన్నారు. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫామ్‌లు, పుస్తకాలు సకాలంలో, సక్రమంగా అందే విధంగా సీనియర్ అధికారులు చూసుకోవాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధరించాలని సిఎం సూచించారు. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని సిఎం ఆదేశించారు.

### విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సిఎం సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని సిఎం తరువాయి 2లో

## 20 మంది ఇజ్రాయెల్

# బందీలు విడుదల

### బాహ్య ప్రపంచంలోకి 2000 మంది పాలస్తీనా ఖైదీలు

### యుద్ధం ముగిసింది : ట్రంప్ ప్రకటన






**టెల్‌అవీవ్:** హమాస్ వద్ద మిగిలి ఉన్న 20 మంది సజీవులైన బందీలు సోమవారం విడుదలయ్యారు. మరోవైపు ఇజ్రాయెల్ జైళ్ళ నుండి దాదాపు 2000 మంది ఖైదీలు బాహ్య ప్రపంచంలోకి అడుగుపెట్టారు. రెండేళ్ళ తర్వాత హమాస్ చెరవీడి ఇజ్రాయెల్ చేరిన బందీలు టెల్‌అవీవ్‌లో తమకు ఎదురుపడిన కుటుంబీకులను గాఢాలింగనాలు చేసుకోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర భావోద్వేగాలతో నిండిపోయింది. కాగా నిర్జీవులైన నలుగురి మృతదేహాలను మాత్రమే స్వాధీనం చేశారు. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందం అమలులోకి వచ్చిన నాలుగోరోజు సోమవారం ఈ కీలక పరిణామాలు సంభవించాయి. మరోవైపు వెస్ట్‌బ్యాంక్ రమల్లాలో కూడా బంధువులు వందలమంది గుమిగూడి విడుదలైన పాలస్తీనా ఖైదీలకు ఆహ్వానం పలికారు. ఒప్పందంలో భాగంగా జైళ్ళ నుండి 250 మంది ఖైదీలు, నిర్బంధంలో ఉన్న 1,718 మంది పాలస్తీనియల్లను విడుదల చేశామని ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి నెతన్యాహూ తొలుత ప్రకటన చేశారు. ఇక యుద్ధం ముగిసిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ పరిణామాలపై యూరోపియన్ యూనియన్ దేశాలు హర్షం ప్రకటించాయి. గాజాలో శాంతి డోనాల్డ్ ట్రంప్ వల్లనే సాధ్యపడిందని ఆ దేశాలు ప్రశంసించాయి. చైనా దేశం కూడా ఒక అధికారిక ప్రకటన చేస్తూ, విజయవంతంగా ఒప్పందం అమలులోకి రావడంపట్ల హర్షం ప్రకటించింది. ఐతే ఇంకా 24 మంది నిర్జీవులైన బందీలను హమాస్ స్వాధీనం చేయాల్సి ఉండగా, వీరి విడుదలపై ఇంకా అనిశ్చితి నెలకుంది. బందీలు అందరూ ఇజ్రాయెల్‌కు చేరుకున్నారని ధృవీకరించిన తర్వాత పాలస్తీనా ఖైదీలను విడుదల చేస్తామని బెంజిమన్ నెతన్యాహూ తొలుత ప్రకటించారు. విడుదలయ్యే ఖైదీలు 2000 మాత్రమే కాగా, ఇంకా దాదాపు 10,000 మంది తరువాయి 12లో

**గురుకుల విద్యార్థిని ఆత్మహత్య** **03**
మహబూబ్‌నగర్ జిల్లా రాంరెడ్డిగూడ బాలికల వసతి గృహంలో ఘటన

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి మృతి

### సిఎం, ఐజెయు, టిపిసిసి సంతాపం





## రాహుల్ ఓటు చోరీ వ్యాఖ్యలపై పిల్‌ను తోసిపుచ్చిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ :** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ‘ఓట్ చోర్ గద్దీ చోడ్’ అనే నినాదంతో ‘ఓటర్ అధికార్ యాత్ర’ నిర్వహించారు. ఈ యాత్రలో ఆయన బిజెపి కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని పలుమార్లు ఆరోపించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారణకు స్వీకరిచేందుకు తరువాయి 12లో



## 18న బిసి జెఎసి రాష్ట్ర బంద్‌కు

# సిపిఐ సంపూర్ణ మద్దతు

- బంద్‌లో ప్రత్యక్షంగా పాల్గొంటాం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శికూనంనేని సాంబశివ రావు ప్రకటన
- అన్ని రాజకీయ పార్టీలనూ కలుపుకుని ముందుకు సాగాలని బిసి జెఎసికి సూచన
- బిసి కోటాపై కొందరు వంకరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన ‘బిసి ఐక్య కార్యాచరణ కమిటీ’ (బిసి జెఎసి) ‘బంద్ ఫర్ జస్టిస్’ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, బంద్‌లో ప్రత్యక్షంగా పాల్గొంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివ రావు ప్రకటించారు. రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే అన్ని రాజకీయ పార్టీలనూ కలుపుకుని ముందుకు సాగాలని బిసి జెఎసికి సూచించారు. రిజర్వేషన్ల విషయంలో కొందరు వంకరగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని స్పష్టం చేశారు. ‘బంద్ ఫర్ జస్టిస్’ పేరుతో తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ‘బిసి ఐక్య కార్యాచరణ కమిటీ’ (బిసి జెఎసి) చైర్మన్ ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, కో చైర్మన్లు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు లేఖను అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి తరువాయి 2లో

## జిల్లా, మండల కేంద్రాలలో 15న రాస్తారోకోలు

- నిరసన ప్రదర్శనలను నిర్వహించాలి
- ‘బిసి హక్కుల సాధన సమితి’ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు
- మద్దతు ప్రకటించిన బిసి జెఎసి

ప్రజాపక్షం/హైదరాబాద్

స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒపైన హైకోర్టు స్టే విధించడాన్ని ఖండిస్తూ ఈనెల 15న జిల్లా, మండల కేంద్రాలలో రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలను నిర్వహించాలని ‘బిసి హక్కుల సాధన సమితి’ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పిలుపునిచ్చింది. హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని మఖ్దూంభవన్ లో జరిగిన సమావేశ నిర్ణయాలను బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు సోమవారం వెల్లడించారు.తరతరాలుగా అణిచివేతకు, వివక్షతకు గురవుతున్న బిసిల పట్ల పాలక పార్టీలు అవలంబిస్తున్న విధానాలను కౌన్సిల్ సమావేశం నిరసించిందని, బిసిలు చైతన్యంతో సంగటితమై చేసిన పోరాటాల ఫలితంగానే స్థానిక తరువాయి 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

# నామినేషన్ షురూ

### తొలిరోజు 10 మంది దాఖలు




ప్రజాపక్షం/హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సోమవారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలువురు నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈ ఉపఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో రెండు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు కాగా, 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణా పునర్ నిర్మాణ సమితి తరుపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్, సయ్యద్ ముస్తఫా హుస్సేన్, సల్మాన్ ఖాన్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో తొలిరోజు నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది. హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్లు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను తరువాయి 2లో

## ఐఆర్‌సిటిసి కేసులో సిబిఐ ఛార్జిషీట్

### బిహార్ ఎన్నికల వేళ లాలూ కుటుంబానికి షాక్!



**న్యూఢిల్లీ:** బిహార్ ఎన్నికలకు ముందు రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు, మాజీ కేంద్ర మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి సిబిఐ షాక్ ఇచ్చింది. ఐఆర్‌సిటిసి హోటళ్ల కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై 2017లో నమోదైన కేసుపై సిబిఐ తాజాగా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఛార్జిషీట్‌లో లాలూ ప్రసాద్‌తో పాటు ఆయన భార్య మాజీ సిఎం రబ్రీ దేవీ, వారి కుమారుడు తేజస్వీ యాదవ్ పై అవినీతి, నేరపూరితమైన కుట్ర, మోసం అభియోగాలను మోపింది. ఈ క్రమంలోనే రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని న్యాయస్థానం తరువాయి 12లో



## కరూర్ తొక్కిసలాటపై సిబిఐ విచారణ

### సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ :** టివికె అధినేత విజయ్ తమిళనాడులోని కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సిబిఐ దర్యాప్తు పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. ఈ దుర్ఘటన తీవ్రమైన పరిణామాలు, పౌరుల ప్రాథమిక హక్కులపై దాని ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ తీర్పును ఇచ్చినట్లు జస్టిస్ జె మహేశ్వరి వ్యాఖ్యానించారు. కరూర్ ఘటన దేశ మనస్సాక్షిని తరువాయి 12లో

## జువైనల్ హోమ్ బాలలపై

# లైంగిక దాడి

### హోం సంరక్షకుడే నిందితుడు : అరెస్టు



ప్రజాపక్షం /హైదరాబాద్

బాల నేరస్థులకు శిక్షలు పడ్డ తర్వాత జువైనల్ హోంకు తరలిస్తారు. మరి అలాంటి జువైనల్ హోంలో బాలలకు రక్షణ లేకుండా పోయింది. సైదాబాద్ జువైనల్ హోం సంరక్షకుడు రహమాన్ గత కొంతకాలంగా ఆరుగురు బాలురపై అసహజ లైంగిక వాంఛతీర్చుకున్నాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రహమాన్ వికృత చేష్టలకు భయపడి దసరా సెలవుల అనంతరం ఇంటి నుంచి జువైనల్ హోంకు ఓ బాలుడు తిరిగి వెళ్లడానికి భయపడుతున్నాడు. జువైనల్ హోంకు వెళ్లనని ఆ బాలుడు భీష్మించుకుని కూర్చున్నాడు. తల్లి గుచ్చి గుచ్చి ప్రశ్నిస్తే అసలు విషయం బయట పడింది. బాలుడిపై ప్రతీరోజు సంరక్షకుడే అసహజ పద్ధతిలో లైంగిక వాంఛ తీర్చుకునేవాడు. బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రహమాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు రహమాన్ ను విచారణ చేయగా మొత్తం ఆరుగురు బాలురిపై లైంగిక దాడి జరిగినట్లు వెల్లడైంది. బాధిత బాలుడికి వైద్య పరీక్షలు చేస్తే లైంగిక దాడి జరిగినట్లు రుజువైంది. మరో ఐదుగురు బాలురకి వైద్య పరీక్షలు చేస్తున్నారు.లైంగిక దాడి ఘటనపై దర్యాప్తు ఆధికారిగా తననునియమించినట్లు మహిళా సూపరింటెండెంట్ మైథిలి చెప్పారు. బాల సదన్‌లో విచారణ చేపట్టామని, పలువురు పిల్లలతో మాట్లాడామన్నారు. మైనర్ బాలుడుపై లైంగిక దాడి జరిగిన మాట వాస్తవమేనని. ఇదే విషయంపై నివేదిక తరువాయి 2లో

## ఐపిఎస్ అధికారి పూరణ్ కుమార్

# ఆత్మహత్య దారుణం

- ప్రధాని, హోంమంత్రి రాజ్యాంగ బాధ్యతను నిర్వర్తించాలి
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- చండీగఢ్‌లో బాధిత కుటుంబాలకు పరామర్శ



ప్రజాపక్షం/హైదరాబాద్

‘తెలంగాణకు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారి వై.పూరణ్ కుమార్ మరణం నన్ను తీవ్రంగా బాధించింది. ఇది నిజంగా చాలా దురదృష్టకరమైన ఘటన’ అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఇటీవల కుల వివక్ష భావన, ఉన్నతాధికారుల మానసిక వేధింపుల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన అడిషనల్ డిజి పూరణ్ కుమార్ కుటుంబాన్ని సోమవారం భట్టి విక్రమార్క మల్లు పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ భార్య ఐఎఎస్ అధికారి అమ్‌నీత్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించి సంఘీభావం తెలిపారు. పూరన్ కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్థానిక మీడియాతో మాట్లాడారు. హరియాణాలో అదనపు డిజిగా పని చేసిన ఆయన, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ’రా’ విభాగంలో కూడా సేవలందించారు అని తెలిపారు. ఉత్తమ సేవలకు గాను రాష్ట్రపతి మెడళ్ళను కూడా అందుకున్న ప్రతిభావంతులు ఆయన. అలాంటి గొప్ప అధికారి ఈ నెల 7న ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచి వేసే అంశం అని డిప్యూటీ సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు ఆయన రాసిన , మరణ వాఙ్మూలంలో డిజిపి కపూర్, ఎస్‌పి నరేంద్ర అనే ఇద్దరు అధికారులు తనను అడుగడుగునా అవమానించి, వేధించడం వల్లే చనిపోతున్నానని స్పష్టంగా పేర్కొన్నారు అని తెలిపారు. చట్టం ప్రకారం ఇలాంటి సాక్ష్యం ఉన్నప్పుడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి కదా అన్నారు. అయితే, ఏడు రోజులు గడుస్తున్నా హర్యానా ప్రభుత్వం, చండీగఢ్ పోలీసులు నిందితులపై ఎలాంటి చర్యలు తరువాయి 2లో



# ప్రపంచం WORLD NEWS

## గాజావల్ల ఇక మాకు భయం లేదు: ఐడిఎఫ్

**జెరూసలెం:** రెండేళ్ళపాటు గాజాలో చేసిన యుద్ధంలో విజయం సాధించామని ఇజ్రాయెల్ సైనిక దళాల ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ ఎయల్ జామిర్ ప్రకటించారు. ఇక గాజా నుండి తమకు ఎలాంటి ప్రమాదం పొంచిలేదన్నారు. హమాస్‌పై తాము అన్నివైపుల నుండీ తీవ్రమైన ఒత్తిడిపెట్టామని, మరోవైపు మిత్రదేశాలు కూడా దౌత్యపరమైన ప్రయత్నాలు ముమ్మడం చేయడం ద్వారా చివరకు బందీలను ఒప్పగించే విధంగా లొంగదీశామని అన్నారు. ఇరవైమంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ సోమవారం తెల్లారుజామునుండి మధ్యాహ్నం వరకూ రెండు విడతలుగా విడుదల చేసిన తర్వాత ఐడిఎఫ్ ప్రధానాధిపతి ఈ ప్రకటన చేశారు. గాజా స్ట్రిప్ నుండి ఇజ్రాయెల్ పౌరులకు ఎలాంటి భయం, బెదిరింపులు రాకుండా తమ భద్రతా చర్యలను కొనసాగిస్తామని, ఈ భద్రతా వ్యవస్థకు ఒకరూపం ఇచ్చి పూర్తి భరోసా ప్రజలకు కల్పిస్తామన్నారు. హమాస్ వద్ద రెండేళ్ళుగా ఉండిపోయిన బందీలందరూ తిరిగి రావడంతో మా యుద్ధ లక్ష్యం నెరవేరిందన్నారు. బందీలు, సైనికుల భద్రతే లక్ష్యంగా తాము వ్యూహాలు పన్ని యుద్ధాన్ని ముందుకు తీసుకువెళ్ళామన్నారు.

# ఇదంతా నోబెల్ బహుమతి కోసం చేయలేదు

### లక్షల ప్రాణాలు కాపాడేందుకే చేశా :ట్రంప్



**విమానంలో:** గాజాలో యుద్ధం ముగిసిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. విమానంలో ఇజ్రాయెల్ మీదుగా ఈజిప్టు వెళ్ళేందుకు మేరీలాండ్ నుండి ఎయిర్‌ఫోర్స్–1 లో సోమవారం ఉదయం బయల్దేరిన ట్రంప్ ప్రయాణమార్గంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. ''ఇదంతా (గాజాలో శాంతిస్థాపన కృషి, ఇతర యుద్ధాల నివారణ) నోబెల్ బహుమతి కోసం చేయలేదని, లక్షలమంది ప్రజల ప్రాణాలు కాపాడటంకోసమే చేశాననీ అన్నారు. టెల్‌అవీవ్‌లో ఆదివారం, సోమవారం ఐదు లక్షలమంది ప్రజలు తమ ప్రియతములైన బంధువులు, స్నేహితులకోసం ఎదురుచూస్తున్నారని, ఇదెంతో ఉద్వేగభరితమైన క్షణాలని అన్నారు. ముస్లిం దేశాలు, అరబ్ దేశాలన్నీ ఎంతో సంతోషంలో మునిగి ఉన్నాయన్నారు. ''నెతన్యాహూ ఇంతవరకూ ఈ యుద్ధం ముగిసిందని ప్రకటించలేదు, మరి మీ దృష్టిలో యుద్ధం ముగిసినట్టేనా?'' అని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, ''యుద్ధం ముగిసింది, యుద్ధం ముగిసింది, సరేనా? మీకు అర్థమైంది కదా!'' అని ట్రంప్ పునరుద్ఘాటించారు.

తర్వాత బెన్‌గురియన్స్ విమానాశ్రయంలో దిగినప్పుడు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ దంపతులు సహా పలువురు ప్రముఖులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇజ్రాయెలీ పార్లమెంటుకు వెళ్ళి ఆ చట్టసభలో సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఈజిప్టు తీర ప్రాంత నగరం షర్మ్–ఎల్–షేక్‌లో 20 దేశాల నాయకులు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు హాజరైన శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్ని గాజాలో శాంతి స్థాపన ఒప్పందంపై సంతకాలు చేశారు.

తనకంటే ముందు అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన జో బైడెన్ యూరప్‌లో, మధ్యప్రాచ్యంలో జరుగుతున్న రెండు యుద్ధాలను నివారించేందుకు సక్రమ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బైడెన్ పాలనాకాలంలో ఉక్రేన్, గాజాలలో జరుగుతున్న యుద్ధాలపట్ల తప్పుడు విధానాలు అనుసరించి తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని, అసమర్థంగా వ్యవహరించారని ట్రంప్ విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూతో తనకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయని, ఆయనే తనను నోబెల్ బహుమతిస్థాయికి సిఫార్సు చేశారని అన్నారు. గాజాలో శాంతి ఏర్పడేందుకు జరిగిన ఒప్పందం కుదిరే విషయంలో ఖతార్ ప్రభుత్వం నిజంగా ఎంతో గొప్ప సహాయం తమకు చేసిందని ప్రశంసించారు. ఖతార్ ఎమిర్ తమిమ్ బిన్ హమద్ అల్–థానీ ఎంతో గొప్ప వ్యక్తి అని ప్రశంసల జల్లుకురిపించారు. మధ్యప్రాచ్యంలో ఖతార్ తమకు ఎంతో విలువైన మిత్రదేశమని, ఆ దేశంతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని నెతన్యాహూకు గతంలో రెండుసార్లు ట్రంప్ హెచ్చరిక చేశారు. ట్రంప్ శాంతి ప్రణాళికపై చర్చించేందుకు హమాస్ అగ్ర నాయకత్వం దోహాలో సమావేశమైనప్పుడు ఇజ్రాయెల్ సైనికులు గతనెలలో ఆ సమావేశ భవంతిపై దాడి చేసి ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు గురైంది. ట్రంప్ కూడా ఈ చర్యపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత నెతన్యాహూతో ఖతార్‌కు ట్రంప్ క్షమాపణలు చెప్పించారు.

# అవినీతి కేసుల్లో నెతన్యాహుకు క్షమాభిక్ష ఇవ్వండి

### ఇజ్రాయెల్ పార్లమెంటులో ఆ దేశాధ్యక్షుణ్ణి కోరిన ట్రంప్

**జెరూసలెం:** అవినీతి కేసుల నుండి నెతన్యాహూకు క్షమాభిక్ష ఇవ్వాలని ఇజ్రాయెల్ దేశాధ్యక్షుడిని ట్రంప్ కోరారు. అదేవిధంగా మధ్యప్రాచ్యంలో సరికొత్త ఉషోదయానికి తెర లేచిందని ఇజ్రాయెల్ పార్లమెంటులో సుదీర్ఘ హర్షధ్వానాల మధ్య ట్రంప్ ప్రకటించారు. గాజా నుండి ఇజ్రాయెల్ బందీల విడుదల–ఇజ్రాయెల్ జైళ్ళ నుండి 2000 మంది పాలస్తీనా ఖైదీల విడుదల వంటి చరిత్రాత్మక ఘట్టాలను స్వయంగా వీక్షించేందుకు టెల్‌అవీవ్‌కు చేరుకున్న ట్రంప్ సోమవారం మధ్యాహ్నం ఇజ్రాయెల్ పార్లమెంటు 'క్నెస్సెట్' లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ చట్టసభ సభ్యులు లేచినిలబడి ఎంతో గౌరవంగా ఎక్కువసేపు కరతాళ ధ్వనులు చేస్తూ ట్రంప్ పట్ల గౌరవం ప్రకటించారు. ఈ ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలని నెతన్యాహూ ప్రసంసించారు.


ఇప్పుడు ఇజ్రాయెల్‌ను మళ్ళీ అందరూ ప్రేమించడం ప్రారంభించారని కరతాళ ధ్వనులమధ్య ట్రంప్ తన ప్రసంగంలో ప్రకటించారు. ఆయుధబలంతో గెలవగలిగినదంతా ఇజ్రాయెల్ గెలుచుకుందని, ఇక మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనాల్సి ఉందని అన్నారు. గాజా నుండి ఇజ్రాయెల్ సైనికులు వెనక్కు వెళ్ళిపోవడం ద్వారా ఆ ప్రాంతం నిస్సైనికమండలంగా మారిందని, అదేవిధంగా బందీలు విడుదలయ్యారని, ఇక హమాస్ ఆయుధాలను వదిలిపెట్టవలసి ఉంటుందని, ఐతే, ఈ విషయంపై వారు ఇంకా తమ నిర్ణయాన్ని చెప్పి అంగీకారం తెలియజేయాల్సి ఉంటుందని ట్రంప్ అన్నారు. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా నెతన్యాహూపై ప్రశంసలు కురిపించారు. ఇజ్రాయెల్–అమెరికా సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయని పదే పదే ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఇవ్వాలని పదే పదే నెతన్యాహూ తనకు ఫోన్లు చేసిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ ఆ ఆయుధ బలమే ఈనాడు శాంతికి దారితీసిందన్నారు. ఇకమీద భవిష్యత్తులో అవినీతి కేసుల్లో ఎలాంటి విచారణకు లేకుండా నెతన్యాహూకు క్షమాపణలు ప్రసాదించాలని తన ప్రసంగంలో ఇజ్రాయెల్ దేశాధ్యక్షుడికి ట్రంప్ విజ్ఞప్తి చేశారు. ''ఐ లవ్ ఇజ్రాయెల్, ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా, అన్నివేళలా అండగా ఉంటాను'' అంటూ ఆయన తన ప్రసంగం ముగించారు. ట్రంప్ ప్రకటించిన 20 అంశాల గాజా శాంతి ప్రణాళికలో కొన్ని అంశాలను హమాస్ అంగీకరించలేదు. చాలా అంశాలపై తదుపరి ఇంకా చర్చలు జరగాల్సి ఉంటుందని హమాస్ ప్రతినిధులు గతవారం షర్మ్–ఎల్–షేక్‌లో మధ్యవర్తుల ద్వారా జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కొన్ని మౌలిక అంశాలను మాత్రం వారు అంగీకరించారు.

# గాజా అంతఃకలహాల్లో 27 మంది మృతి

**గాజా:** గాజా నుండి ఇజ్రాయెల్ సైన్యాలు వైదొలగిన 72 గంటల తర్వాత హమాస్ ఫైటర్లు తిరిగి తన ఉనికిని చాటుకోవడం ప్రారంభించారు. ఇస్లాం సైన్యంగా ప్రకటించుకున్న డాగ్ముష్ (దుగ్ముష్) తెగ కుటుంబాలపై 300 మంది హమాస్ భద్రతాదళాలు సోమవారం సామూహిక కాల్పుల దాడికి పాల్పడ్డాయి. దక్షిణ గాజా టెల్ అల్ హనా సమీపంలోని భవనంలోకి హమాస్ దళాలు చొచ్చుకుపోయి కాల్పులు జరిపాయి. ఈ పరస్పర కాల్పుల్లో 19 మంది డాగ్ముష్ తెగ కుటుంబీకులు, 8 మంది హమాస్ ఫైటర్లు హతులయ్యారు. ఈ కాల్పుల ఘటన ప్రారంభం కాగానే ఈ చుట్టుపక్కల ప్రజలు భయాందోళన చెంది ఇళ్ళు వదలి పారిపోయారు. అక్కడి ప్రజలు ఇప్పటికే భయం భయంగా జీవితాలు గడుపుతున్నారు. ఇప్పటికే రెండు మూడుసార్లు ఇళ్ళు వదలి పారిపోయి మళ్ళీ మెల్లిగా ఇళ్ళకు తిరిగి వచ్చారు. ఆహారం, మానవతాసహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పరిస్థితులమధ్య ఈ అంతఃసంఘర్షణ చెలరేగింది. 2023 నవంబరులో సబ్రా,గాజాలలో ఉన్న మసీదులపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో డాగ్ముష్ తెగకు చెందిన 44 మంది హతులయ్యారు. గత ఏడాది మార్చిలో ఐడిఎఫ్ చేసిన దాడుల్లో డాగ్ముష్ తెగ నాయకుడు సలేహ్ డాగ్ముష్ హతుడయ్యాడు. ఒకప్పుడు జోర్డాన్ ఆసుపత్రిగా ఉన్న ప్రస్తుత నివాసభవనంలోకి హమాస్ ఫైటర్లు చొచ్చుకువెళ్ళి అందులో తలదాచుకున్న డాగ్ముష్ తెగ కుటుంబీలపై కాల్పులు జరిపారు. దాదాపు 100 సంవత్సరాల కంటే ముందే ఈజిప్టు నుండి డాగ్ముష్ తెగ కుటుంబాలు గాజాకు వచ్చి స్థిరపడ్డాయి. వివిధ పాలస్తీనా ఇస్లామిక్ గ్రూపులతో ఈ తెగ కుటుంబాలకు సంబంధాలు ఉన్నాయి. దశాబ్దాలకాలంగా డాగ్ముష్ తెగ–హమాస్ దళాల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. గాజాలో శాంతి నెలకున్న తర్వాత సైన్యం వెనక్కి వెళ్ళిపోయిన నాలుగు రోజులకు ఈ ఘర్షణల కొనసాగింపులో భాగంగా హమాస్ భద్రతా దళాలు సామూహిక దాడి చేయడంతో మళ్ళీ మొదటిసారి గాజాలో అంత్యత పాశవికమైన హింసాత్మక అంతర్గత సంఘర్షణకు తెరలేచింది. దాదాపు ఏడువేల మంది హమాస్ ఫైటర్లు గాజాలోని అనేక జిల్లాలో ప్రాంతాలను మోహరించాయని వచ్చిన వార్తలను హమాస్ ఖండించింది.

హమాస్‌కు చెందిన ఇద్దరు భద్రతా సిబ్బందిని డాగ్ముష్ తెగ కుటుంబీకులు హత్యచేశారని, వారిపై ప్రతీకారం తీర్చుకోవడానికే సామూహిక దాడి చేశామని హమాస్ వాదిస్తుండగా, వారే తమపై హింసాత్మక దాడి చేశారని డాగ్ముష్ తెగ కుటుంబీకులు చెబుతున్నారు. 2008లో గాజాలో అంతర్యుద్ధం తర్వాత హమాస్ పాలస్తినాపై ఆధిపత్యం సాధించింది. ఇక అప్పటినుండీ డాగ్ముష్–హమాస్ దళాలమధ్య తరచు హింసాత్మక ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. పాలస్తినాలో హమాస్ ప్రమే యం లేని ప్రభుత్వ స్థాపన జరగాలని ఐక్యరాజ్యసమితి, ఇతర అగ్రదేశాలు ఇటీవల అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. హమాస్ ఆయుధాలు వదిలిపెట్టాలన్నది కూడా ట్రంప్ ప్రకటించిన 20 అంశాల ప్రణాళికలో ప్రధానాంశంగా ఉంది. మొదటిదశ గాజా ఒప్పందంలో భాగంగా 20 మంది బందీలను హమాస్ విడుదల చేసిన రోజునే గాజాసిటీలో ఈ అంతఃకలహాలు మొదలయ్యాయి.

## తీవ్ర పరిణామాలు : రష్యా



**మాస్కో:** ఉక్రేన్‌కు తోమాహక్ క్షిపణులను సరఫరా చేస్తే ఆ దేశానికి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికాకు రష్యా తిరిగి హెచ్చరిక జారీ చేసింది. క్రెమ్లిన్ కార్యాలయంలో పుతిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ సోమవారం పాత్రికేయులకు ఈ విషయం చెప్పారు. ఉక్రేన్‌కు తోమాహక్ క్షిపణులు సరఫరా చేస్తే ఖచ్చితంగా వాటిని నిర్వహించడానికి అమెరికా నిపుణులు అవసరం అవుతారని, ఈ విధంగా అమెరికా యుద్ధ నిపుణులను, తోమాహక్ క్షిపణులను ఉక్రేన్‌లో మోహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయన్నారు. రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ ద్మిత్రీ మెద్వెదేవ్ సోషల్ మీడియాలో చేసిన పోస్టింగ్‌పై స్పందించాలని పెస్కోవ్‌ను కోరినప్పుడు, తోహాహక్ క్షిపణులను ఉక్రేన్‌కు ఇస్తే, వాటిని ఆ దేశ సైన్యం ప్రయోగించలేదని, ఖచ్చితంగా అమెరికా యుద్ధ నిపుణుల జోక్యం ఉక్రేన్‌లో అవసరం అవుతుందని, ఇది యుద్ధంలో అమెరికా ప్రత్యక్ష జోక్యంకిందకే వస్తుందని ఈ విషయాన్నే మెద్వెదేవ్ తన పోస్టింగ్ ద్వారా వివరించారని పెస్కోవ్ చెప్పారు.

## పుతిన్‌కు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్ :** ఉక్రేన్‌లో యుద్ధాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కోరారు. యుద్ధాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే, ఇక ఉక్రేన్‌కు తాము అత్యంతశక్తిమంతమైన తోమాహక్ క్షిపణులను సమకూర్చవలసి వస్తుందని పుతిన్‌కు హెచ్చరిక చేశారు. తోమాహక్ క్షిపణులు దీర్ఘశ్రేణి క్షిపణులుకాగా, ఇవి సుదూరప్రాంతాలలో ఉన్న లక్ష్యాలను ఖచ్చితత్వంతో దెబ్బతీస్తాయి. 2022 ఫిబ్రవరిలో ఉక్రేన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించింది. ఇప్పటివరకూ 40 శాతం ఉక్రేన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకుంది. ఉక్రేన్‌లో యుద్ధం నెలరోజుల్లో ఆపుతానని డోనాల్డ్ ట్రంప్ గత ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు.



# బిసిల ఉద్యమ సెగ చూపిస్తాం

### బిసి జెఎసి చైర్మన్ ఆర్.కృష్ణయ్య, అమరవీరుల స్థూపం వద్ద బంద్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** బిసిల 42శాతం రిజర్వేషన్ల సాధన ధ్యేయంగా ఈ నెల 18న నిర్వహించ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో బిసిల ఉద్యమ సెగ ఏంటో చూపిస్తామని బిసి జెఎసి చైర్మన్ ఎంపి ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బిసిల రాష్ట్ర బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జెఎసి వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, కో–చైర్మన్ రాజారామ్ యాదవ్, కో–ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ తదితరుల బిసి నేతలతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల ఆత్మగౌరవం వంచనకు గురైందన్నారు. రిజర్వేషన్లను అడ్డుకొనే అగ్రకులాల కుట్రలను పటాపంచలు చేస్తామన్నారు. 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం సరికాదన్నారు. చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా చేపట్టే ఈ బంద్‌కు విద్యావేత్తలు, వ్యాపారసంస్థలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు సహకరించాలని కోరారు. తెలంగాణ యావత్తు బిసి సమాజం బంద్‌లో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సంఘం నేతలు గుజ్జ సత్యం, నీలం వెంకటేశ్, కుందారపు గణేశాచారి, జిల్లపల్లి అంజి, కుల్కచర్ల శ్రీనివాస్, అనంతయ్య, సి.రాజేందర్, వేముల రామకృష్ణ తదితర నేతలు పాల్గొన్నారు.

## 15న రాస్తారోకోలు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ జిఒ జారీ అవుతే , అగ్రకులాలకు చెందిన బిసి ద్రోహులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం దుర్మార్గమని వారు తెలిపారు. ఇప్పటికైనా బిసిద్రోహులు తమ వైఖరిని మార్చుకుని పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని,లేదంటే బిసిల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సమావేశం హెచ్చరించింది. సమావేశ నిర్ణయాలు: బిసిలకు 42శాతం రిజర్వేషన్ పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయాలని, బిసి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈనెల 15న జిల్లా, మండల కేంద్రాలలో నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించాలని, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కలిసి వచ్చే సంఘాలన్నింటితో కలిసి ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్టు వెంకట్రాములు, ధనుంజయ నాయుడు తెలిపారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం 'బిసి హక్కుల సాధన సమితి' ఈనెల 15న తలపెట్టిన రాస్తారోకోకు తమ సంపూర్ణ మద్దతు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.

## నోటిఫికేషన్ జారీ

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల వరకు ఆంక్షలు అమలులో ఉన్నాయని చెప్పారు. 100 మీటర్ల వరకు ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 4 వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారన్నారు. నియోజవర్గ పరిధిలో 45 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని కర్ణన్ వెల్లడించారు. వెబ్‌సైట్ https://encore.eci.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నామినేషన్ పత్రాలను అప్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. అప్‌లోడ్ చేసిన తరువాత వచ్చే ప్రింటెడ్ హార్డ్ కాపీని రిటర్నింగ్ ఆఫీసర్‌కు తప్పకుండా అందించాలని సూచించారు.

### పేదరిక నిర్మూలనకు

# తెలంగాణ మోడల్‌గా టిజిఐఎల్‌పి ఉండాలి

### మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిల్డింగ్ రిసోర్సెస్ అక్రాస్ కమ్యూనిటీ (బ్రాక్) తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న 'తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి' కార్యక్రమాన్ని (టిజిఐఎల్‌పి) పేదరికంపై తుది పోరాటంగా మారాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆకాంక్షించారు. ఆ పోరాటంలో తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు. పేదరికంపైన జరిగే తుది పోరులో విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్కను బ్రాక్ ప్రతినిధుల బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసింది. సెర్ప్ సిఇఒ దివ్యా దేవరాజన్ తెలంగాణలో టిజిఐఎల్‌పి సాధించిన పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదరిక నిర్మూలన దిశలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి బ్రాక్ సంస్థ తమ వంతు సహకారం అందించాలన్నారు. అత్యంత పేద కుటుంబాలను గుర్తించి, వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే టిజిఐఎల్‌పి లక్ష్యమన్నారు. స్థానిక వనరులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా జీవనోపాధి కార్యక్రమాలను రూపకల్పన చేయాలన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో విరివిగా లభించే ఇప్ప పుప్పు ఆధారంగా నూనె, ఆహార పదార్థాలు తయారీకి సంబంధించిన కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛమైన ఇప్పపువ్వు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో మేలు చేస్తుందని, దీని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి ఆదాయ వనరుగా మలచవచ్చని మంత్రి వివరించారు. ప్రస్తుతం ఐదు జిల్లాల పరిధిలోని ఎనిమిది మండలాల్లో టిజిఐఎల్‌పి అమలవుతోందని, ఇప్పటి వరకు 3,554 అత్యంత పేద కుటుంబాలను గుర్తించామని బ్రాక్ ప్రతినిధులు మంత్రి సీతక్కకు నివేదించారు. ఈ సమావేశంలో గ్రెగరీ చెన్ (మేనేజింగ్ డైరెక్టర్, అల్ట్రా పూర్ గ్రాడ్యుయేషన్ ఇనిషేటీవ్), శ్వేతా బెనర్జీ (ఇండియా లీడ్), ఉషా రాణి (ప్రోగ్రాం లీడ్), వి. రమేష్ (సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్), తదితరులు పాల్గొన్నారు.

## రూ.60 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచుగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సిఎం ఆదేశించారు.

**బకాయిల చెల్లింపునకు కార్యాచరణ ప్రణాళిక**

బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు, సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, నిర్మాణ ఖర్చులు, ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌లను ఆదేశించారు.

హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని సిఎం ఆదేశించారు. విద్యార్థులకు 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్‌లో ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎడ్‌టెక్‌ను ఉపయోగించుకోవాలని సిఎం సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని సిఎం సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్ లను రూపొందించాలని సిఎం ఆదేశించారు.

సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, సిఎం ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ, వికలాంగుల శాఖల అధికారులు జ్యోతి బుద్ధప్రకాష్ జ్యోతి, బి.షఫియుల్లా, అనితా రామచంద్రన్, క్షితిజ, నిర్మల క్రాంతి వెస్లీ, కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, జాతీయ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం నాయకులు డి.జి.సాయిలు గౌడ్, బొమ్మగాని నాగభూషణం, మారగోని ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పేద వర్గాల కోసం పనిచేయడం, పోరాటం చేయడమే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం అన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం గీత పనివారల సంఘాన్ని మొట్టమొదట ఏర్పాటు చేసిన తర్వాత, ఆ పరంపరలోనే వృత్తి సంఘం, డిహెచ్‌పిఎస్ తదితర ప్రజా సంఘాలు ఏర్పాటయ్యాయని కూనంనేని గుర్తుచేశారు. వర్గ ప్రయోజనాలను కాపాడుతూనే, కులంలో ఉన్న సామాజిక, సంస్కృతిక వెనుకబాటుతనాన్ని తొలగించేలా పనిచేయాలని, ఆ దిశగా పోరాటం చేయాలని సూచించారు. 10 శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టగానే 50 శాతం ఉన్న రిజర్వేషన్ల పరిమితి తొలగిపోయిందన్నారు. బలహీనవర్గాల హక్కులను కాదనే ధైర్యం ఏ రాజకీయ పార్టీలకూ లేదన్నారు. ప్రభుత్వ శాఖలలో కూడా ఉద్యోగాలు తగ్గిపోతున్నాయని, ప్రైవేటు సంస్థలు కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిపి మండల్ కమిషన్‌కు మద్దతు పలకడంతో పాటు ఆ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన కమండల్ యాత్రకు వ్యతిరేకంగా పోరాటం చేశామని కూనంనేని గుర్తు చేశారు. బిసి హక్కుల సాధన సమితి ఈ నెల15న చేపట్టనున్న రాస్తారోకోకు కూడా మద్దతు ఇవ్వాలని ఆయన బిసి జెఎసిని కోరారు. నెల్లి కంటిసత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తరహాలోనే బిసి రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఒక సామజిక ఉద్యమంగా చేపట్టాలన్నారు. న్యాయబద్ధమైన రిజర్వేషన్లను గవర్నర్ వ్యవస్థ ద్వారా బిల్లులను ఆపారన్నారు. ఎస్‌సి వర్గీకరణకు కూడా మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ల విషయంలో సిపిఐ మద్దతును మొట్ట మొదటిసారిగా నాడు సురవరం సుధాకర్ రెడ్డి ప్రకటించారని, నిరుద్యోగ, ఉద్యగ, రిజర్వేషన్లు, ఇలా ఎప్పుడు ఏ ఉద్యమాలు చేపట్టినా సిపిఐ మద్దతుగా నిలబడిందని, ప్రత్యక్షంగా పాల్గొన్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం బిసి ఉద్యమంలో కూడా కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హైకోర్టు, సుప్రీంకోర్టు వేదికగా కొందరు బిసి రిజర్వేషన్లకు గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లను అడ్డుకుంటామని సవాల్ విసురుతున్నారన్నారు. పేదలు, రిజర్వేషన్లు ఇలా అనేక అంశాలలో సిపిఐ మద్దతు ప్రకటించడంతో పాటు ప్రత్యక్ష ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం 'బిసి హక్కుల సాధన సమితి' ఈనెల 15న తలపెట్టిన రాస్తారోకోకు తమ సంపూర్ణ మద్దతు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. కార్యక్రమంలో బిసి జెఎసి మీడియా కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, నాయకులు కుందారం గణేష్ చారి, వేముల రామకృష్ణ, కులకచర్ల శ్రీనివాస్, నందగోపాల్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ బ్రిగేడ్‌ను సందర్శించిన ఫైర్ డిజి

**ప్రజాపక్షం/హైదరాబాద్:**తెలంగాణ అగ్నిమాపక శాఖ సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ సోమవారం ముంబై ఫైర్ బ్రిగేడ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో అక్కడి ఆపరేషనల్ విధానం, సాంకేతిక సదుపాయాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌ఒపిలు) వంటి అంశాలను సమీక్షించారు. ముంబై ఫైర్ బ్రిగేడ్‌లో అమలులో ఉన్న ఆధునిక విధానాలను పరిశీలించి, తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక వ్యవస్థలో వాటిని అన్వయించుకునే అవకాశాలను ఈ సందర్శనలో గుర్తించారు. కంట్రోల్ రూమ్ మౌలిక సదుపాయాల బలోపేతం, ఆధునిక ఫైర్ రెస్పాన్స్ వాహనాల స్వీకరణ, సమన్వయం, సామర్థ్యాన్ని పెంచేందుకు ఎస్‌ఒపిలను మెరుగుపరచడంలాంటి ప్రధాన అంశాలపై అక్కడి అధికారులతో చర్చించారు. తెలంగాణ అగ్నిమాపక శాఖ ప్రజా భద్రత రంగంలో నిరంతర అభివృద్ధి, అంతర్‌శాఖ సహకారానికి కట్టుబడి ఉన్నదని ఆయన తెలిపారు.



## ఆత్మహత్య దారుణం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని డిప్యూటీ సిఎం తెలిపారు. అంతేకాదు, ఆయన శవపరీక్ష కూడా జరగలేదు. ఆయన మృతదేహానికి ఇప్పటికీ పోస్ట్‌మార్టం కూడా చేయకపోవడం, వృద్ధురాలైన ఆయన తల్లికి, భార్యకు, కూతుళ్లకు కనీశం శవాన్ని చూడటానికి కూడా అనుమతించకపోవడం అత్యంత అమానుషం, దారుణం అన్నారు. ఇది మౌలిక మానవ హక్కుల ఉల్లంఘన. నిందితులలో ఒకరైన మిస్టర్ కపూర్‌పై అప్పటికే కులవివక్ష ఆరోపణలు ఉన్నా, ఆయనను ప్రభుత్వం డిజిపిగా కొనసాగించడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఆయన భార్య, తల్లి, ఇద్దరు కూతుళ్లకు, పూర్తి రక్షణ, న్యాయం కల్పించాలన్నారు. డిప్యూటీ సిఎం వెంట ఎఐసిసి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కొప్పుల రాజు, చండీగఢ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్కీ, సంవిధాన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వినయ్ తదితరులు ఉన్నారు.

## లైంగిక దాడి

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేసినట్లు ఆమే పేర్కొన్నారు. నివేదికను సిడబ్ల్యుసి అధికారులకు అందజేశామని అనంతరం చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.'ఈ నెల 11 న బాల సదన్ కు సైదాబాద్ పోలీసులు వచ్చారు. బాధిత బాలుడి ఫోటో చూపించి వివరాలు అడిగారు. ఇంట్లో తల్లిదండ్రులతో పండగ చేసుకుంటానంటే షార్ట్ లీవ్ ఇంటికి పంపాము అని చెప్పాము.11వ తేదీన తల్లితో కలిసి బాబు తనపై లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదు చేశారని పోలీసుల ద్వారా తెలిసింది. బాల సదన్ స్టాఫ్ గార్డ్ రెహమాన్ లైంగికంగా వేధించాడని ఫిర్యాదు చేశారు. బాధిత బాలుడు ఫిర్యాదు మేరకు పోలీసులు బాల సదన్ లో విచారణ చేపట్టారు.తనపై లైంగిక దాడికి సంబంధించిన విషయాన్ని బాధిత బాలుడు మరో ముగ్గురికి షేర్ చేసుకున్నాడు.ఆ ముగ్గురు పిల్లలనుండి కూడా పోలీసులు వాంగ్మూలాలు తీసుకున్నారు. స్టాఫ్ గాడ్ రెహమాన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టాఫ్ గార్డ్ రెహమాన్ అరెస్టు తర్వాత ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాము. ఒక బాబుపై మాత్రమే లైంగిక దాడి జరిగినట్లు ప్రస్తుతం పోలీసులు చెబుతున్నారు. మిగతా వివరాలు పోలీసులు విచారణలో బయటపడతాయి. మార్చిలో ఈ ఘటన జరిగింది అని పోలీసులు చెప్పారు. అప్పటినుండి ఇప్పటివరకు విషయం బయటికి రాలేదు. బాల సదన్ కు జ్యుడీషియల్ ఆఫీసర్లు, సి డబ్ల్యూ సి, కౌన్సిలర్లు వచ్చి కౌన్సిలింగ్ చేస్తూ ఉంటారు. వారి ద్వారా కూడా విషయం బయటికి రాలేదు. బాధిత బాలుడు సెప్టెంబర్ 2024 లో బాల సదన్ లో చేరాడు. లైంగిక దాడికి పాల్పడ్డ రెహమాన్ 2022 నుండి పని చేస్తునాడు. పిల్లలకు గ్రీవెన్స్ బాక్స్ ఏర్పాటు చేస్తాం.. దాని ద్వారా సమస్యలు తెలుసుకుని క్లియర్ చేస్తాం. ఘటనపై పై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. ఇలాంటి పరిస్థితులను ఉపేక్షించము' బాల సదన్ సూపరింటెండెంట్ సయ్యద్ అఫ్జల్ తెలిపారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## సమస్యలను పరిష్కరిస్తా :ఆర్‌టిసి ఎండి



ప్రజాపక్షం/హైదరాబాద్: ఆర్‌టిసి కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని ఆర్‌టిసి ఎండి నాగిరెడ్డి అన్నారు. ఇటీవల ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.నాగిరెడ్డిని భస్‌భవన్‌లోని తన కార్యాలయంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్‌టిసిలో పనిచేస్తున్న కార్మికులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు యూనియన్ నేతలు నాగిరెడ్డికి వినతిపత్రం అందించారు. సమస్యలపై సానుకూలంగా స్పదిస్తానని నాగిరెడ్డి వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి. కమాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి. మౌలానా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నరేందర్, వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శులుడి.సాయిలు సయ్యద్ రహీముద్దీన్ కె.స్వామి. ఎంహెచ్ అలీ, జోనల్ కార్యదర్శి వి.బాబు రాష్ట్ర కార్యదర్శులు శీను అనిల్ కుమార్ హరికిషన్ పాల్గొన్నారు.



ఇటీవల సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన పల్లా వెంకట్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలుగౌడ్, నాయకులు బొమ్మగాని నాగభూషణం, కె.వి.ఎల్, మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ఉన్నారు.

## క్రమశిక్షణతోనే క్రీడాకారుల రాణింపు

### అత్యున్నత క్రీడా శిక్షణకు కృషి
### క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




ప్రజాపక్షం/హైదరాబాద్: క్రమశిక్షణ సాధించాలన్న పట్టుదల కలిగిన క్రీడాకారులు మాత్రమే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో సోమవారం జరిగిన 'తెలంగాణ క్రీడా శాఖ ఇటలీకి చెందిన జువెంటేస్ ఫుట్‌బాల్ సంయుక్త నిర్వహణలో 'తెలంగాణ జువెంటస్ స్పోర్ట్స్ డిప్లమసి ఇనిషియేటివ్' కార్యక్రమానికి ఆయన రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ యువజన అభివృద్ధి పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ క్రీడాకారుడైన ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణ అతి ముఖ్యమైనదని, ప్రభుత్వాలు సంస్థలు కోచులు చేస్తున్న ప్రయత్నాలకు క్రీడాకారుడు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తేనే అంతిమ విజయం సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎంతో చారిత్రాత్మకమైన ఫుట్‌బాల్ క్రీడా వారసత్వం కలిగిన హైదరాబాద్ నగరంలో ఫుట్‌బాల్ క్రీడా పునర్ వైభవం కోసం ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ క్రీడాకారులకు ప్రతి క్రీడాంశంలో అత్యున్నతశ్రేణి మెరుగైన శిక్షణ ఇప్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. జువెంటస్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఫుట్‌బాల్ సంస్థల్లో ఒకటి, ఆటగాళ్ల ,కోచ్‌ల అభివృద్ధిలో తమ దశాబ్దాల అనుభవాన్ని ఈ ప్రత్యేక భాగస్వామ్యంలో తీసుకువస్తోందని వివరించారు. ఇటలీ నుండి వచ్చిన జువెంటస్ నిపుణ కోచ్‌ల బృందం 2025 అక్టోబర్ 11 నుండి 17 వరకు హైదరాబాద్‌లో యువ ఫుట్‌బాల్ క్రీడాకారులు మరియు స్థానిక కోచ్‌లకు గట్టి శిక్షణా శిబిరాలను నిర్వహించనుంది. ఈ శిబిరాలు టెక్నికల్ ఎక్సలెన్స్, టీమ్‌వర్క్, డిసిప్లిన్ మరియు గ్లోబల్ స్పోర్ట్స్ మన్‌షిప్ వంటి జువెంటస్ తత్వం యొక్క ముఖ్య విలువలపై దృష్టి సారిస్తాయనితెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ క్రీడా శాఖ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ గత ఏడాదిన్నర నుండి క్రీడల అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ అండ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఇటలీ కన్సులేట్ జనరల్ (బెంగుళూరు) గిండోమెనికో మీలానోశ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ కే టి మహి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం


సత్యనారాయణ రెడ్డి గౌరవాధ్యక్షుడు


ఎం.ఎస్.మూర్తి ప్రెసిడెంట్



వి.వేణుకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్


పి.ఇందిరా శ్రీలక్ష్మి ప్రధాన కార్యదర్శి

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) గౌరవాధ్యక్షులుగా సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షులుగా ఎం.ఎస్.మూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి.వేణుకుమార్, ప్రధాన కార్యదర్శిగా పి.ఇందిరా శ్రీలక్ష్మి తో పాటు 124 మందితో కార్యవర్గాన్ని రాష్ట్ర 5వ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. వైద్య రంగంలోని వివిధ సమస్యల పరిష్కారానికి 'నవంబర్ 7'న "డిమాండ్స్ డే" గా పాటిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్య సంస్థల ఎదుట "నిరసన ప్రదర్శనలు" నిర్వహించాలని మహాసభ నిర్ణయించింది. హైదరాబాద్, హిమాయత్‌నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్‌లో సోమవారం 'తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్' ప్రతినిధుల సభ జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

ఎంప్లాయిస్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాసాచారి, ఎస్.శివానంద్, ఉపాధ్యక్షులుగా పి.నర్సయ్య, పి.స్వాతి, అమృతరావు, కవిత, వెంకటరావు, కార్యదర్శులుగా ఎం. మధుసూదన్ రెడ్డి, పి.సరస్వతి, ఆర్.జగన్ మోహన్ రావు, పి.రామారావు, పి.కిషన్, కోశాధికారిగా కె.సుశీలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రతినిధుల సభలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జులై 2023 నుండి అమలుకావాల్సిన వేతన సవరణను 44శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, ఐదు విడతల కరువు భత్యం విడుదల చేయాలని, పూర్వపు పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని, 317 జి.ఓ ద్వారా ఇప్పటికీ న్యా యం జరుగని ఉద్యోగులందరినీ తక్షణం ఆదుకోవాలని తీర్మానం చేసింది. వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి, ఆ స్థానంలో సెకండరీ హెల్త్ సర్వీసెస్ డైరెక్టరేట్‌ను ఏర్పా టు చేయాలని, తద్వారా ఉద్యోగుల ట్రెజరీ ద్వారా వేతనాలు పొందేందుకు వీలవుతుందని, అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతు లు కల్పించాలని, వైద్య ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందజేయాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులందరికీ రావాల్సిన బెనిఫిట్స్‌ను తక్షణమే చెల్లించాలని, ఇఎస్‌ఐ రంగంలో ఉద్యోగులకు 126 జి.ఒను. సవరించి అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉద్యోగులకు ల్యాబ్, ఎక్స్‌రే, ఇ.సి.జి, శిక్షణను పునః ప్రారంభించాలని, టివివిపిలో క్యాడర్ స్ట్రెంథ్‌ను సవరించేందుకు ఏర్పాడిన అడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్ కాలేజీ నివేదికను సవరించాలని చేసిన తీర్మానాలను ప్రతినిధుల సభ ఆమోదించింది.

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి మృతి





ప్రజాపక్షం/హైదరాబాద్: చేవెళ్ల మాజీ శాసనసభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ఎస్ వార్తా సంస్థ మేనేజింగ్ ఎడిటర్ కొండా లక్ష్మారెడ్డి సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన వయస్సు 84 సంవత్సరాలు. లక్ష్మారెడ్డి రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్ పార్టీతోనే ముడిపడి ఉంది. లక్ష్మారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి మనుమడు. కాంగ్రెస్ పార్టీలో లక్ష్మారెడ్డి పలు హోదాల్లో పని చేశారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గ్రీవెన్స్ సెల్ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1983లో ఆయన చేవెళ్ల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999, 2014లో రెండు పర్యాయాలు లక్ష్మారెడ్డి హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ కూడా చేశారు. జర్నలిజం పట్ల గల ఆసక్తి, నిబద్ధతతో 1980లో ఆయన 'న్యూస్ అండ్ సర్వీసెస్ సిండికేట్ (ఎన్ఎస్ఎస్) వార్తా సంస్థను ప్రారంభించారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా, జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గ సభ్యులుగా లక్ష్మారెడ్డి సేవలందించారు. కొండ లక్ష్మారెడ్డి అంత్యక్రియలు సోమవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో జరిగాయి. పలువురు బంధుమిత్రులతో పాటు పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, తెలంగాణ మీడియా అకాడమి అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కె.వి.పి.రామచంద్రరావు, పలువురు సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని లక్ష్మారెడ్డికి నివాళులు అర్పించారు.

**సిఎం, ఐజెయు, టిపిసిసి సంతాపం**

చేవెళ్ల మాజీ ఎంఎల్‌ఎ కొండా లక్ష్మా రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వార్తా సంస్థ వ్యవస్థాపకులుగా, శాసనసభ్యులుగా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులుగా లక్ష్మారెడ్డి విశేషమైన సేవలను అందించారని సిఎం కొనియాడారు. కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్(టియుడబ్ల్యుజె) అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జర్నలిస్టులకు సంబంధించిన వివిధ సంఘాలలో కొండా లక్ష్మా రెడ్డితో కలిసి పనిచేసిన సందర్భాలను, ఆయన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల టిపిసిసి అధ్యక్షులు డి.మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా, ఎంఎల్ఏగా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీకి సేవలు చేశారని ఆయన కొనియాడారు. రాజకీయాలలో ఉంటూనే జర్నలిజం పట్ల మక్కువతో ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ ప్రారంభించారని ఆయన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**లక్ష్మారెడ్డి మృతికి మంత్రి శ్రీధర్‌బాబు సంతాపం**

కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. చేవెళ్ల మాజీ శాసన సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నేత కొండా లక్ష్మారెడ్డి మృతి పట్ల ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో పలు హోదాల్లో పనిచేశారని, రెండు పర్యాయాలు హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో పోటీ చేసారని వెల్లడించారు. ఎన్ఎస్ఎస్ (ఎన్ఎస్ఎస్) వార్తా సంస్థను స్థాపించి మీడియా రంగానికి విశేష సేవలు అందించారని శ్రీధర్ బాబు గుర్తు చేసారు. నిబద్ధతతో పనిచేసిన లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను కోరారు.

## ప్రజా ఉద్యమంలా ఓట్ చోరీ సంతకాల సేకరణ

### వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజాపక్షం/ఖమ్మం : రాహుల్‌గాంధీ పిలుపుతోనే దేశంలో ప్రజా ఉద్యమంలా ఓట్‌చోరీ సంతకాల సేకరణ జరుగుతున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలో ఓట్ చోరీ గద్దె చోడ్ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కాంగ్రెస్ పారీ కార్యాలయం వరకు సాగింది. ప్రతీ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓట్ చోరీ ఉద్యమం జరుగుతుందని చెప్పారు. మోడి మూడో సారి ఓట్ చోరీతోనే అధికారంలోనికి వచ్చారని చెప్పారు. మోడి సర్కార్ రాజ్యాంగ విధాలను అవలంబిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పిస్తోందని, ఈ ఈ ఓట్ చోరీ ఉద్యమంతో దేశ ప్రజలు మరింత చైతన్య వంతులుగా మారుతారని చెప్పారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ర్యాలీలో మేయర్ నీరజ, డిప్యూటీ మేటర్ జోహార్ ఫాతిమా, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కార్పోరేటర్ కమర్త మురళీ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్‌ను ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సోమవారం బంజారా-హిల్స్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు.

## గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ రూరల్ మండలం రామిరెడ్డి గూడలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న యు.ప్రియాంక సోమవారం ఉదయం 7.10 నిమిషాల ప్రాంతంలో గురుకుల కళాశాల హాస్టల్ బాత్‌రూం కిటికీకి ఉరి వేసుకుని చనిపోయిన ఘటనపై అధికారులతో విచారణ జరుపనున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విద్యార్థిని మృతదేహాన్ని ఉంచిన ఐసియు వార్డుకు వెళ్లి విద్యార్థిని తండ్రి యు.నాగయ్యను పరామర్శించారు. సంఘటన గురించి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరాతో మాట్లాడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**రెవెన్యూ శాఖ (భూసేకరణ)**

**ఫారం-7**

చట్టం నెం.30/2013 లోని సబ్ -రూల్ (1) ఆఫ్ రూల్ -25 మరియు సెక్షన్ 19(1) చూడుము

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013)

**డిక్లరేషన్**

G1/2679/2025 తేది: 27.09.2025
నెం.జి/3091/1/2024 తేది: 28.08.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, అడవిదేవులపల్లి మండలం, అడవిదేవులపల్లి గ్రామంలో భూమి విస్తీర్ణం ఎక **2.3275 గుంటలు** ప్రజాప్రయోజనార్థం అప్రోచ్ చానల్, ఫోర్ బే, పంప్ హౌస్, ట్రాన్స్ ఫార్మర్ యార్డ్, స్టాఫ్ క్వార్టర్స్, అప్రోచ్ రోడ్, డెలివరీ సిస్టెర్న్ మరియులేయింగ్ ఆఫ్ ప్రెజర్ మెయిన్ ఆఫ్ దున్నపోతుల గండి - బాల్నేపల్లి - చంప్లతండ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ఈ దిగువ చూపిన భూమి అవసరం ఉన్నదని భావించినందున, భూసేకరణకై ఇట్టి డిక్లరేషన్ జారిచేయనైనది.

కావున, ఈ ప్రాజెక్టు నల్లగొండ జిల్లా, అడవిదేవులపల్లి మండలం, అడవిదేవులపల్లి గ్రామంలో భూమి విస్తీర్ణం ఎక **2.3275 గుంటలు** గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం డిక్లరేషన్ జారిచేయనైనది.

షెడ్యూల్

గ్రామము: అడవిదేవులపల్లి మండలము: అడవిదేవులపల్లి జిల్లా: నల్గొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. | సబ్-డివిజన్ నెం. | భూమి స్వభావం | విస్తీర్ణం ఎక గుంటలు | భూమిని కోల్పోయే రైతు పేరు మరియు తండ్రి / భర్త పేరు | ప్రదేశములోనున్న చెట్లు/ బావులు/ నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 489 | 2 | పట్టా | 0.0050 | పల్లపోతుల ఆంజనేయులు తండ్రి ముత్యాలు | |
| 2 | | | పట్టా | 0.0250 | పల్లపోతుల చిన్నాయన తండ్రి హన్మంత్ | |
| 3 | | | పట్టా | 0.01 | పల్లపోతుల కిష్టయ్య తండ్రి హన్మంత్ | |
| | మొత్తం | | | 0.04 | | |
| 4 | 490 | 2 | పట్టా | 0.03 | రమావత్ సేవ తండ్రి హనుమ | |
| 5 | | | పట్టా | 0.0150 | పల్లపోతుల ఆంజనేయులు తండ్రి ముత్యాలు | |
| | మొత్తం | | | 0.0450 | | |
| 6 | 491 | 2 | పట్టా | 0.02 | పోలిశెట్టి ముత్తరావు | |
| 7 | | | పట్టా | 0.0250 | పల్లపోతుల కిష్టయ్య | |
| 8 | | | పట్టా | 0.0250 | పోలిశెట్టి ముత్తరావు | |
| 9 | | | పట్టా | 0.07 | రమావత్ హరియ తండ్రి చిన్న సామ్య | |
| 10 | | | పట్టా | | రమావత్ చంద తండ్రి చిన్న సామ్య | |
| 11 | | | పట్టా | | బత్తుల పున్నయ్య తండ్రి దిబ్బయ్య | |
| 12 | | | పట్టా | 0.04 | బత్తుల కాశయ్య తండ్రి దిబ్బయ్య | |
| 13 | | | పట్టా | | బత్తుల ఇద్దయ్య తండ్రి దిబ్బయ్య | |
| 14 | | | పట్టా | | బత్తుల పాపయ్య తండ్రి దిబ్బయ్య | |
| 15 | | | పట్టా | 0.01 | రమావత్ సేవ తండ్రి హనుమ | |
| | మొత్తం | | | 0.19 | | |
| 16 | 500 | 2 | పట్టా | 0.01 | క్రొర భీమ | |
| 17 | | | పట్టా | 0.02 | క్రొర సెల్య తండ్రి రెడ్య | |
| 18 | | | పట్టా | 0.05 | పోలిశెట్టి ముత్తరావు | |
| 19 | | | పట్టా | 0.0250 | పోలిశెట్టి ముత్తరావు sister | |
| 20 | | | పట్టా | 0.02 | పోలిశెట్టి ముత్తరావు | |
| | మొత్తం | | | 0.1250 | | |
| 21 | 501 | 2 | పట్టా | 0.01 | రమావత్ బిచ్య తండ్రి తుచ్య | |
| 22 | | | పట్టా | 0.0750 | క్రొర భీమ | |
| | మొత్తం | | | 0.0850 | | |
| 23 | 502 | 2 | పట్టా | 0.0350 | రమావత్ నాను తండ్రి తవుర్య | |
| 24 | | | పట్టా | 0.0150 | రమావత్ అంజి తండ్రి రథ్య | |
| 25 | | | పట్టా | 0.0270 | రమావత్ దెన్య తండ్రి రథ్య | |
| 26 | | | పట్టా | 0.0250 | రమావత్ సేవ్యా | |
| 27 | | | పట్టా | 0.0275 | రమావత్ కోట్య తండ్రి గోప్య | |
| 28 | | | పట్టా | 0.02 | రమావత్ బిచ్య తండ్రి తుచ్య | |
| | మొత్తం | | | 0.15 | | |
| 29 | 503 | 2 | పట్టా | 0.0150 | కనిగిరి శ్రీను తండ్రి హరినారాయణ | |
| 30 | | | పట్టా | 0.06 | రమావత్ హనుమ తండ్రి తవుర్య | |
| | మొత్తం | | | 0.0750 | | |
| 31 | 504 | 2 | పట్టా | 0.03 | రమావత్ హేమ తండ్రి హనుమ | |
| 32 | | | పట్టా | 0.015 | కనిగిరి శ్రీను తండ్రి హరినారాయణ | |
| | మొత్తం | | | 0.0450 | | |
| 33 | 526 | 2 | పట్టా | 0.03 | పూజల రామయ్య తండ్రి వెంకయ్య | |
| 34 | | | పట్టా | 0.0050 | రోడ్ | |
| 35 | | | పట్టా | 0.02 | రమావత్ రాము తండ్రి వాల్య | |
| 36 | | | పట్టా | 0.0250 | రమావత్ అంజి తండ్రి వాల్య | |
| | మొత్తం | | | 0.08 | | |
| 37 | 527 | 2 | పట్టా | 0.08 | పల్లపోతుల బాలసైదులు తండ్రి బిచ్చాలు | |
| 38 | | | పట్టా | 0.01 | పల్లపోతుల హనుమంతు తండ్రి చిన్న హనుమంతు | |
| | మొత్తం | | | 0.09 | | |
| 39 | 528 | 2 | పట్టా | 0.09 | జంపాల మంగమ్మ | |
| 40 | 658 | 2 | పట్టా | 0.08 | జడ కోటయ్య తండ్రి హనుమంతు | |
| 41 | | | పట్టా | 0.0025 | కుర్ర తవుర్య | |
| 42 | | | పట్టా | 0.03 | రమావత్ శ్రీను తండ్రి హరి చందు | |
| | మొత్తం | | | 0.1125 | | |
| | పూర్తి మొత్తం | | | 2.3275 | | |

ప్రతిపాదిత భూమి,భూసేకరణ చట్టము, 2013లోని సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013 ) ప్రకారం సంబంధిత యజమానుల నుండి ముసాయిద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో వచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప సెక్షన్ 19/1 ప్రకారము డిక్లరేషన్ జారీ చేయనైనది. భూసేకరణకు సంబంధించిన ప్రదేశములో ప్రజల నివాసల స్థాన భ్రంశం ఉండదు మరియు సమీపంలోని మౌలిక సదుపాయాలకు ఎటువంటి భంగం ఉండదు, భూసేకరణ వలన ప్రభావవంతమైన వ్యక్తి యొక్క జీవనోపాధి పై కనీస ప్రతికూల ప్రభావం ఉండుటలేదు,అందువల్ల, RFCT LA RR చట్టం,2013 (2013 చట్టం 30 ) యొక్క సెక్షన్ 31 మరియు రెండవ షెడ్యూల్ పరంగా ప్రత్యేక R&R అవార్డును పాస్ చేయవలసిన అవసరం లేదు. తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల శాఖ జి.ఓ.నెం.09, తేదీ : 11.03.2025 జారీ చేసినారు అట్టి G.O నందు భూసేకరణ చట్టం 2013 (చట్టం నెం. 30 ఆఫ్ 2013) లోని 2013 చట్టం కింద అధ్యయం II మరియు అధ్యయం III ఈ ప్రాజెక్టు నుండి మినహాయించబడింది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లబ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్టు నిర్మాణముకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయ భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళ లలో భూసేకరణాధికారి మరియు సబ్ కలెక్టర్, మిర్యాలగూడ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి మరియు సబ్-కలెక్టర్, మిర్యాలగూడ.
సం/- అదనపు కలెక్టర్, నల్గొండ జిల్లా.
సం/- జిల్లా కలెక్టర్, నల్గొండ.

DIPR RO NO. 701/LA/PP/Advt/Pub/2025-26



**కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం**
Email: knrcmnr@rediffmail.com

నెం. E1/DB/MCK/8201/236/MCK/2025-25 ('ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్) తేది: .10.2025

మున్సిపల్ జనరల్ ఫండ్స్ కింద నగర పరిధిలో **దీపావళి పండుగ 2025** మరియు **ఆల్ సోల్స్ డే వేడుకలు 2025** సందర్భంగా **12** నిర్వహణ పనులు - **రూ.18.47** లక్షల అంచనా వ్యయం.

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 13.10.2025 - 04.00 PM
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ఆఖరి తేది : 16.10.2025 - 04.00 PM

మరిన్ని వివరాలకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

సం/- కమిషనర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్.

DIPR R.O. No.: 9059-PP/CL/ADVT/1/2025-26, Date: 13-10-2025



**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
ఇఇ, డివిజన్-29, సికింద్రాబాద్, జిహెచ్ఎంసి.

NIT No. 28/EE-Div.29/SBZ/GHMC/2025-26, ('ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన) తేది: 13.10.2025

**పని పేరు:** జిహెచ్ఎంసి, సికింద్రాబాద్, సర్కిల్-29లోని 142, 143, 144 & 145 వార్డులలో దీపావళి పండుగ పనులు-2025 కోసం జంగిల్ కటింగ్ చేయడం. **అంచనా విలువ / ఇసివి :** రూ.5.55లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం :** 14.10.2025న ఉ.11.00గం.ల నుండి 17.10.2025న ఉ.11.00గం.ల వరకు. **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, జిహెచ్ఎంసి, సికింద్రాబాద్. సెల్ నెం. 9704405076. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.29, సికింద్రాబాద్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 9076-PP/CL/ADVT/1/2025-26, Date: 13-10-2025



**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
డివిజన్-14 జిహెచ్ఎంసి.

NIT No. 47/E.E.-14/GHMC/2025-26, తేది: 13.10.2025

**పని పేరు:** జిహెచ్ఎంసి, కెజెడ్, డివిజన్-14 కింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు. **అంచనా విలువ :** రూ.13.60లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం :** బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 14.10.2025న ఉ.11.00గం.ల నుండి మరియు బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 17.10.2025న ఉ.11.00గం.ల వరకు. **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-14, జిహెచ్ఎంసి, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in లో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.14, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 9102-PP/CL/ADVT/1/2025-26, Date: 13-10-2025



**5వ వర్ధంతి**

మంచికి మానవత్వానికి మారుపేరైన మీరు మా అందరి నుండి దూరమై నేటికి 4 సంవత్సరాలు గడిచిననూ మీ మధుర జ్ఞాపకాలు మా అందరి హృదయాల్లో పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...



**కీ॥శే॥ పుస్తకాల నారాయణ గారు**
మరణం : 14-10-2021

భార్య : కీ॥శే॥ పుస్తకాల రుక్కమ్మ

మనుమలు: పి. మధన్ చక్రవర్తి - శైలజ
పి. వంశీ,

మనుమరాండ్లు: పి. సుమిత - రఘువీర్, పి. శ్రీనిత్య,
టి. కార్తీక్, పి. రుతిక, లౌక్యశ్రీ, పి. అనుషిత్

కుమారులు - కోడళ్లు
**పుస్తకాల నర్సింగ్‌రావు - వనిత**
సిపిఐ సీనియర్ రాష్ట్ర నాయకులు,
సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి.
**పుస్తకాల సుదర్శన్ - అనిత**

కుమార్తెలు - అల్లుళ్లు
**పి. అంజమ్మ - వెంకటేష్**
**ఎ. కృష్ణవేణి - అశోక్**
**కె. సత్యకళ - చెన్నయ్య**
**డి. శ్యామల - సదానంద్**

పుస్తకాల వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

అడ్రస్: పుస్తకాల సుక్కమ్మ నారాయణ రెసిడెన్సీ, ఉప్పర్‌పల్లి (ఉప్పర్‌పల్లి కోర్టు దగ్గర) రాజేంద్రనగర్, హైదరాబాద్. ఫోన్: 9246873646 / 9394778982

## ఫిర్యాదులకు వేగంగా పరిష్కారం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నా వాటిపై దృష్టి సారించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, హౌసింగ్ పిడి సిద్ధార్థ, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిసిఓ పద్మ, డిఇఓ అశోక్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చి న ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## హుజూర్‌నగర్‌లో 'మహా జాబ్ మేళా'


### యువతకు 100 కంపెనీల నుండి అవకాశం

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్,కోదాడ నియోజకవర్గాల పరిధిలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి కల్పించేందుకు గానూ ఈనెల 25న హుజూర్‌నగర్‌లో నిర్వహించనున్న మహా జాబ్ మేళాను సద్వినియోగపర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర భారీనీటిపారుదల,ఆహార,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గం కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జాబ్‌మేళాకు సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళా లో 100 కంపెనీలు పాల్గొననున్నట్లు తెలియజేశారు. 10వ తరగతి నుండి ఇంజనీరింగ్ వరకు చదువుకున్న యువతీ,యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునన్నారు. ఐటి, ఫార్మా,ఇకామర్స్,ట్రేడ్,మ్యానిఫ్యాక్చరింగ్,ఐటిఇ ఎస్,బి,పిఓ బయోటెక్నాలజీ తదితర రంగాలకు చెందిన కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొననున్నాయని వివరించారు. పరిశ్రమల శాఖ సింగరేణి కాలరీస్ సౌజన్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొని తమ ప్రతిభకు తగిన ఉద్యోగం పొందాలన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** రైతు సహకార సంఘాల, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి పండించిన పంటను అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే తమ పంటను అమ్ముకోవాలని కోరారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం అన్నదాతలకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకన్న, సిఓ యాదగిరి పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. ప్రిన్సిపల్ ఇచ్చిన సమాచారం ప్రకారం జనగాం గ్రామానికి చెందిన కొండూరు సాత్విక(15) మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో 9వ తరగతి చదువుతూ అనుబంధంగా ఉన్న హాస్టల్‌లో ఉంటుంది. దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన సాత్విక పాఠశాల పున ప్రారంభం అయ్యాక సోమవారం పాఠశాలకు మధ్యాహ్నం తల్లిదండ్రులతో కలిసి వచ్చింది. మధ్యాహ్నం తర్వాత 9వ తరగతి విద్యార్థులందరికీ డిజిటల్ క్లాస్ రూమ్‌లో బోధించేందుకు మొదటి అంతస్తులో ఉన్న తరగతి గది నుండి విద్యార్థులను పిలిపించారు. తన తోటి విద్యార్థుల వెంట వెళ్లకుండా సాత్విక ఒక్కతే తరగతి గదిలో ఉండి మొదటి అంతస్తు నుండి కిందకు దూకింది. దీంతో పాఠశాల సిబ్బంది గమనించి సాత్విక ను హుటా హుటిన చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆమె కాలు ఎముక విరగడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హాస్టల్లో ఉండడం ఇష్టం లేక విద్యార్థిని ఈ చర్యకు పూనుకొని ఉంటుందని అనుమానిస్తున్నారు.

## పార్టీశ్రేణుల అభిప్రాయం మేరకే నూతన డిసిసి అధ్యక్ష ఎంపిక




**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్టీశ్రేణుల అభిప్రాయం సేకరించి నూతన డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని ఏఐసిసి పరిశీలకులు సారత్ రౌత్ తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం మొదట గుజరాత్‌లో విజయవంతంగా నిర్వహించిన తరువాత మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మంచి ఫలితం వచ్చిందని చెప్పారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పార్టీని పటిష్టం చేయడం కోసం, దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం, దేశం యొక్క సమైక్యత సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు, మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వర్‌రావు, ఓబిసి నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ చైర్మన్లు అరుణ్ కుమార్, నరేష్ సుమతి పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యం లో గ్రీస్లో హాస్పిటాలిటీ, నిర్వహణ,సేవా రంగాలలో వివిధ ప్రాంతాలో ఉద్యోగ అవకాశాలు ఉనాయని వీటికి ఆంగ్ల భాషలో నైపుణ్యం, హోటల్ మేనేజ్మెంట్లో డిప్లొమా,డిగ్రీ కలిగినవారు లేదా ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులు, వీటికి 92000 నుండి 1,22,000 జీతం ఉంటుందని ఉచిత వసతి భోజనం,బీమా అందిస్తారని. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ అప్ డేట్ చేసిన రెజ్యూమ్‌ని మెయిల్ కి పంపగలరని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎన్.పద్మ తెలిపారు.

# తుంగతుర్తికి దేవాదుల ద్వారా సాగునీరు

### దేవాదుల ప్రాజెక్టు కోసం రూ.1000కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి




**ప్రజాపక్షం/సూర్యాపేట :** తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల నీరు అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ సంకల్పమని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు గాను సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవాదుల ప్రాజెక్టు కోసం రూ.1000కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధమౌతున్నాయని వెల్లడించారు. సూర్యాపేట జిల్లా అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తున్నామని అన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కట్టిన రోజున దాని సామర్థ్యం 112 టిఎంసిలు ఉండగా మట్టి ఇసుక పేరుకపోవడంతో దాని సామర్థ్యం 80 టిఎంసిలకు పడిపోవడంతో చివరి వరకు నీరు అందడం లేదన్నారు. దానికి తోడు కాలువలు, లైనింగ్ దెబ్బ తినడం కూడా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని అవాంతరాలను అధిగమించి సూర్యాపేటకు ఎస్‌ఆర్‌ఎస్‌పి నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ఎస్‌ఆర్‌ఎస్‌పి ప్రాజెక్ట్‌లో పూడికతీత పనులకు ఉపక్రమించామని తద్వారా నీటి సామర్థ్యం పెంచాలన్నదే ప్రభుత్వ నిర్ణయమన్నారు. వాస్తవానికి సూర్యాపేట జిల్లాకు ఎస్‌ఆర్‌ఎస్‌పి నీటిని రప్పించిన ఘతన దివంగతనేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిదేనని ఆయన కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పిసిసి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్వహించిన రక్తతర్పణం కార్యక్రమంలో తామందరం పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. నీటి కోసం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు జరిగాయన్నారు. అటువంటి మహానేత పేరు ఎస్‌ఆర్‌ఎస్‌పి ఫేస్ 2కు పెట్టాలంటూ నీటిపారుదల శాఖామంత్రి హోదాలో తాను చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారన్నారు. దామోదర్ రెడ్డి పేరు చరిత్రలోనే పదిలంగా నిలిచిపోయేలా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆ మహానేత లేనిలోటు పూడ్చలేనిదని ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. నీటిపారుదల రంగాన్ని బలోపేతం చేసే సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకుడు సారత్ రౌత్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఎవరూ అధైర్య పడొద్దు

### తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/వలిగొండ :** అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వలిగొండ మండలంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి వలిగొండ మార్కెట్ యార్డు, నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారులతో కలిసి ధాన్యాన్ని పరిశీలించి రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి రైతులను మేలు చేస్తున్నమని, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టరేట్లో అధికారులతో కలిసి సమీక్షా సమావేశంలో కూడా రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారని గుర్తు చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వడ్లను ఎత్తైన ప్రదేశంలో పోసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన తార్పాలిన్లను అందించి ధాన్యం తడవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 12 సెంటీమీటర్ల వర్షం కొరవడంతో రైతుల ధాన్యం తడిసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని ఇప్పుడు కూడా రైతులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో దశరథ, వలిగొండ ఎస్ఐ యుగంధర్ గౌడ్,వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గంజాయి బారిన పడకుండా జాగ్రత్తలు

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




**ప్రజాపక్షం/యాదాద్రి :** విద్యార్థి దశ చాలా కీలకమైనదని, విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లాలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ డిసిపి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి దృష్టి పెట్టాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, డ్రగ్స్ఇన్స్పెక్టర్, వైద్య, విద్యా, అటవీ, ఆర్టీసీ, సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి మీద దృష్టి పెట్టి, యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని, ఎక్కువగా కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ సెప్టెంబర్ నెల మాసంలో రెండు గంజాయి కేసులను గుర్తించడం జరిగిందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లా లోని కళాశాలల్లో, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెండు గేట్ల ద్వారా నీటి విడుదల..



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది శ్రీశైలం నుంచి వస్తున్న ఇన్ ఫ్లో బాగా తగ్గిపోవడంతో ప్రాజెక్టు అధికారులు రెండు గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగిస్తున్నారు. 2 గేట్లను 5 అడుగుల మేర పైకి లేపి 16138 యూసెక్కుల నీటిని స్పిల్ వే ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి వస్తున్న మొత్తం ఇన్ ఫ్లో 68397 క్యూసెక్కులు గా ఉండటంతో కుడి కాలువ ద్వారా 10040 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 7768 క్యూసెక్కులు, ఎస్‌ఎల్ బిసి,ఏఎంఆర్‌పి ద్వారా 1200 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33251 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు సోమవారం సాయంత్రానికి 589.70 అడుగులు ఉండగా నీటి ని ల్వ 312.0450 టీఎంసీలకు 311.1486 టీఎంసీలుగా ఉన్నది.

### ఆరోగ్యకరమైన జాతి నిర్మాణంలో

# వైద్యులదే కీలకపాత్ర

### హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** దేశంలో ఆరోగ్యకరమైన జాతి నిర్మాణానికి యువ వైద్యులు అంకితం కావాల్సివుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హితవుపలికారు. భారత ప్రధాని నరేంద్రమోదీ దార్శనికతకు అనుగుణంగా భారత జాతి నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎంతో కీలమైనదని అన్నారు. కరుణ, నైతికతతో కూడా వైద్యసేవలు అందించడంలో యువ వైద్యులు ముందునిలవాలని ఆయన సూచించారు. బీబీనగర్‌లోని అఖిల భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) సముదాయాన్ని ఆయన మాజీ గవర్నర్ దత్తాత్రేయ సోమవారం సందర్శించారు. ఎయిమ్స్ బీబీనగర్ అధ్యాపకులు, పరిపాలనా అధికారులతో పాటు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) అహంతెం శాంతా సింగ్ ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలికారు. తరువాత, ప్రొఫెసర్ (డాక్టర్) అహంతెం శాంతా సింగ్ ఇన్స్టిట్యూట్లో కొనసాగుతున్న నిర్మాణ కార్యకలాపాలు, అందించే వివిధ విద్యా కోర్సులు, రోగులకు అందిస్తున్న సేవలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. మాజీ గవర్నర్ దత్తాత్రేయ ఆస్పత్రిలోని అన్ని బ్లాకులలో ఏర్పాటు చేసివున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డాక్టర్) అహంతెం శాంతా సింగ్, డీన్ (విద్యాశాస్త్రం) డాక్టర్ నితిన్ అశోక్ జాన్, డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ బిపిన్ పి. వర్గీస్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విశాక జైన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ డి.గోవర్ధన్ పాల్గొన్నారు.



# ప్రతి నెలా 100కు పైగా ఫోన్స్ రికవరీ

### రూ.7కోట్ల 15లక్షల విలువ గల ఫోన్స్ బాధితులకు అందజేత

### సెల్‌ఫోన్ రికవరీ మేళాలో జిల్లా ఎస్‌పి నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రతి నెలా 100కు పైగా ఫోన్స్ రికవరీ చేసి ఈ సంవత్సరం రూ.7కోట్ల 15లక్షల విలువైన 842 ఫోన్స్ బాధితులకు అందించామని జిల్లా ఎస్‌పి కె నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సెల్‌ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 102 ఫోన్లను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్‌పి నరసింహ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఫోన్ రికవరీ చేయడంలో జిల్లా పోలీసులు చాలా కృషి చేశారన్నారు. పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న సైబర్ వారియర్స్ నిరంతర శ్రమ ఫలితంగానే ఈ సెల్‌ఫోన్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి తెప్పించామన్నారు. ప్రతి ఒక్కరికి నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్‌లైన్ విద్యతో పాటు విలువైన వ్యక్తిగత సమాచారాన్ని నిక్షిప్తం చేసుకుంటున్నామని అన్నారు. మొబైల్ పోగొట్టుకోవడం ద్వారా వ్యక్తిగత సమాచారంతో పాటు డబ్బులను కూడా కోల్పోతున్నారని అన్నారు. సెల్‌ఫోన్ దొంగల బారి నుండి విముక్తి కల్పించడానికి డిపార్టుమెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ సిఈఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని వివరించారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పనిచేస్తుంది, మన కోసం పోలీసు ఉన్నారనే భావన కలిగి పోలీసుల కృషిని గుర్తించాలని కోరారు. అత్యాశకు పోయి, అధిక వడ్డీలు వస్తాయని చెప్పి ప్రజలను మోసం చేసేవారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. గుడ్డిగా వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. మీ ప్రాంతాల్లో జరుగుతున్న అసాంఘీక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసులకు సమాచారం ఇవ్వడంతోపాటు వాటిపై ప్రశ్నించి ప్రతి ఒక్కరూ యూనిఫాం లేని పోలీసుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా బాధితులు సెల్‌ఫోన్స్ తిరిగి వారికి అందడంతో పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐటి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఐటి కోర్ ఆర్‌ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బుద్ధవనంలో ధమ్మ విజయ వేడుకలు

### బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య

**ప్రజాపక్షం/నందికొండ:** ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించి న బుద్ధవనంలో నేడు ధమ్మ విజయ వేడుకలను ఉదయం 11 గంటలకు బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాట్ అశోక చక్రవర్తి క్రీ.పూ 2300 సం అక్టోబర్ 14 న బౌద్ధాన్ని స్వీకరించిన సందర్భాన్ని అశోక విజయ దశమిగా,1956,అక్టోబర్ 14 ఇదే రోజున భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేత్కర్ , నాగపూర్ లో ధమ్మ దీక్షను తీసుకున్న రోజును ధమ్మ విజయ దినంగా జరుపుకుంటారని, ఉదయం 11.00 గం లకు ప్రారంభమయ్యేఈ కార్యక్రమంలో మొదట పూణె యూనివర్సిటీ ప్రొఫసర్ మహేష్ దియోకర్, దమ్మవిజయ విశిష్టత గూర్చి ప్రసంగిస్తారని ఆ తరువా మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫసర్ ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్, హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల సెక్రటరీ కె. ముత్యంరెడ్డి,మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత ప్రసంగించనున్నారని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు.

## ఫిర్యాదుదారులకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఫిర్యాదుదారులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్‌పి ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057కు ఫోన్ చేసి పోలీస్ సేవలను పొందాలన్నారు.



## చీఫ్ జస్టిస్‌పై దాడి దేశ ప్రజాస్వామ్యంపై దాడి

### కారకులకు కఠిన శిక్షలు విధించాలి: మందకృష్ణ మాదిగ



**ప్రజాపక్షం/నల్లగొండ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి మీద దాడి దేశ ప్రజాస్వామ్య విలువలపై దాడి అని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తమ నిరసన తెలిపిజిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అక్టోబర్ 7న సుప్రీం కోర్టు బెంచ్‌లో జస్టిస్ బీఆర్ గవాయి వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసరడం అనాగరిక చర్య అని ఆయన పేర్కొన్నారు. దళితుడైన చీఫ్ జస్టిస్‌పై జరిగిన ఈ దాడి ప్రజా స్వామిక వ్యవస్థను, రాజ్యాంగాన్ని అవమానపరచే ప్రయత్నం అన్నారు.ఈ దాడి వెనుక ఉన్న ఆధిపత్య శక్తులను గుర్తించి కఠిన శిక్షలు విధించాలని, ఈ ఘటనపై సుప్రీం కోర్టు ప్రజాస్వామిక దృక్పథం కలిగిన సీనియర్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తులతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు జానకి రామయ్య చౌదరి, మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.

# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## బిహార్‌లో రెండవ విడత పోలింగ్‌కు నోటిఫికేషన్

**పాట్నా :** బిహార్‌లో రెండవ దశలో ఎన్నికలు జరిగే 122 అసెంబ్లీ స్థానాలకు నామినేషన్ పత్రాల దాఖలు సోమవారం ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్ నవంబర్ 11న ఈ స్థానాలో పోలింగ్ నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేయడంతో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని వారు తెలిపారు.అక్టోబర్ 20వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 23 అని తెలిపారు. ఈ దశలో ఎన్నికలుజరగనున్నముఖ్యమైన స్థానాల్లో ఇమామ్‌గంజ్ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ కోడలు దీపా మాంఝీ, మాజీ ఆర్‌జెడి మాజీ మంత్రి కుమార్ సర్వజీత్ బోధ్ గయ, భోజ్‌పురి గాయకుడు వినయ్ బిహారీ లౌరియా, మాజీ బిజెపి మంత్రి నారాయణ్ ప్రసాద్ నౌతాన్ ఉన్నారు. మొదటిదశలోని 121స్థానాలకు నామినేషన్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. నవంబర్ 6న పోలింగ్ జరుగుతుంది.

### కొత్త క్రిమినల్ చట్టాలతో..
## శిక్ష కంటే న్యాయం ద్వారానే న్యాయవ్యవస్థ నడుస్తోంది

**జైపూర్‌లో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా**

**జైపూర్ :** మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలును 'ఒక చరిత్రాత్మక సంస్కరణ'గా, 21వ శతాబ్దంలో భారతదేశ నేర న్యాయంలో అతి పెద్ద మార్పు అని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అభివర్ణించారు. పాత వ్యవస్థలో కేసులలో శిక్షలు లేకుండా 25 నుండి 30 ఏళ్లపాటు లాగబడతాయి. ప్రజలకు సకాలంలో న్యాయం అందలేదు. కొత్త వ్యవస్థ ఆ పద్ధతిని మార్చింది. అమిత్‌షా సోమవారం జైపూర్‌లో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఈ కొత్త మార్పు నేరపరిశోధన, చట్టాలకు విరుద్ధంగా విచారణ చేయడానికి సంబంధించిన డెమోను తాను ఇవ్వడం జరిగిందన్నారు. జైపూర్ ఎగ్జిబిషన్ మరియు కన్వెన్షన్ సెంటర్ (జెఇసిసి)లో జరిగిన ఈ ప్రదర్శన భారతదేశ నేర న్యాయవ్యవస్థలో శిక్షా విధానం నుండి న్యాయం, పారదర్శకతపై దృష్టి సారించిన విధానంలోకి మారడాన్ని ప్రదర్శిస్తుంది. 'ఈ మూడు కొత్త చట్టాలు అందరికీ సులభమైనరీతిలో, సకాలంలో న్యాయం అందిస్తాయి. కొత్త క్రిమినల్ చట్టాల ద్వారా మన నేర న్యాయం శిక్ష ద్వారా కాకుండా న్యాయం ద్వారా నడపబడుతుంది' అని అమిత్‌షా చెప్పారు.



న్యాయ వ్యవస్థ యొక్క ప్రతిష్ఠ ప్రజలను నిరుత్సాహపరిచే విధంగా ఉన్నదని, ఈ కొత్త చట్టాలు న్యాయాన్ని సులభతరం, వేగవంతం చేస్తాయని, న్యాయాన్ని అందుబాటులో కూడా ఉంచుతాయని అమిత్‌షా అన్నారు. ఈ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసిన తర్వాత భారతదేశ న్యాయవ్యవస్థ 'ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైనది'గా మారుతుందని అమిత్‌షా తెలిపారు. కొత్త చట్టాలు భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షసంహిత, భారతీయ సాక్ష్య అధినీయం వలస పాలన కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో ఈ కొత్త చట్టాలు 2024 జులై 1నుంచి అమలులోకి వచ్చాయి. కొత్త చట్టం కింద ప్రవేశపెట్టిన కాలపరిమితి విధానాలపై గడువులను చేరుకుంటాయా ? లేదా అనే సందేహాలు ప్రారంభంలో ఉన్నాయని, చార్జిషీట్లు దాఖలు చేసే సమయంలో రెగ్యులర్ నేరాలకు 60రోజులు, సీరియస్ నేరాల విషయంలో 90 రోజుల విషయంలో సందిగ్ధత నెలకొనేదని అమిత్‌షా వివరించారు. 'ఒక ఏడాదిలోపు అమలు అయ్యాక, దేశంలో 50శాతానికి పైగా చార్జిషీట్లు సకాలంలో దాఖలు అవుతున్నాయి. మరొక సంవత్సరం కాలంలో ఈ శాతం 90శాతానికి పెరుగుతుందని నేను నమ్మకంతో ఉన్నాను' అని హోం మంత్రి అమిత్‌షా తెలియజేశారు.ఈ కొత్త వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు జైళ్లు మొదలు ఫోరెన్సిక్ ల్యాబ్‌ల నుండి సిబ్బంది, వేలాదిమంది జ్యుడీషియల్ ఆఫీసర్లు, లక్షలాది పోలీస్ అధికారులకు ప్రభుత్వం శిక్షణ ఇస్తోంది అని వివరించారు. ఈ సంస్కరణలు కోర్టులో ఫిజికల్ హాజరు అవసరాన్ని కూడా తగ్గిస్తాయని అమిత్‌షా చెప్పారు. నిందితులను జైలులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరుస్తారని, పోలీస్ అధికారులు, బ్యాంక్ ఉద్యోగులు, వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకాగలుగుతారని, దీని వల్ల డబ్బు ఆదా అవుతుందని అమిత్‌షా చెప్పారు. దీని వల్ల విచారణ ఖైదీలు పోలీస్ కస్టడీ నుండి తప్పించుకునే అవకాశాలు కూడా చాల తగ్గుతాయని ఆయన వెల్లడించారు.అక్టోబరు 18నాటికి ఈ ఎగ్జిబిషన్ ముగియనుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం దీనిని పొడిగించాలని సూచించడం జరిగిందని, దీనివల్ల ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించే అవకాశం ఉందని హోం మంత్రి అమిత్‌షా తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం తన హయాంలో చేసిన మొత్తం రూ.35లక్షల కోట్లలో రూ. 4లక్షల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు భూమి పూజ జరిగిందని, బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అమిత్‌షా చెప్పారు.

## బిహార్‌లో ఎన్‌డిఎలో విభేదాలు

**మాంఝీ, కుష్వాకు చెరో ఆరు సీట్లు కేటాయించడంపై తీవ్ర అసంతృప్తి**




**పాట్నా :** అసెంబ్లీ ఎన్నికలకు సీట్ల పంపకాలు పూర్తయి, వాటిని ప్రకటించిన తర్వాత బిహార్‌లోని అధికార ఎన్‌డిఎ కూటమి పోటీ చేసే నియోజకవర్గాల మధ్య విభేదాలు మరోసారి తెరపైకి వచ్చా యి. చిన్న మిత్రపక్షాలైన కేంద్ర మంత్రి జితన్ రామ్‌మాంఝీ నేతృత్వంలోని హిందూస్థానీ అవామ్ మోర్చా, రాజ్యసభ ఎంపి ఉపేంద్ర కుష్వాకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చాకు చెరో ఆరు సీట్లు కేటాయించగా, సీట్ల పంపకాల ఫార్ములాపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశాయి. 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతుండగా, సీట్ల పంపకాన్ని పాలక ఎన్‌డిఎ ఆదివారం ప్రకటించింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడియు, బిజెపిలు చెరో 101 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నిర్ణయించాయి. మిగిలిన వాటిని చిన్న మిత్రపక్షాలకు వదిలివేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జన శక్తి పార్టీ (రామ్ విలాస్) 29 స్థానాల్లో పోటీ చేయనుంది. అయితే సీట్ల పంపకాలంపై మాంఝీ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 'హైకమాండ్ నిర్ణయించిన దానిని తాము అంగీకరించామని, కానీ మాకు కేవలం ఆరు సీట్లు ఇవ్వడం ద్వారా, వారు మమ్మల్ని తక్కువ అంచనా వేశారని, ఇది ఎన్నికల్లో ఎన్‌డిఎకు నష్టం కలిగించవచ్చన్నారు. అదేవిధంగా, కుష్వాహా కాడా సీట్ల పంపకం ప్రకటించిన తర్వాత తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎక్స్‌లో 'ప్రియమైన మిత్రులారా/సహోద్యోగులారా, నేను మీ క్షమాపణ కోరుతున్నాను. మాకు లభించిన సీట్ల సంఖ్య మీ అంచనాల ప్రకారం లేదు. ఈ నిర్ణయం మా పార్టీకి అభ్యర్థులుగా ఉండాలని ఆశించిన వారిని బాధపెడుతుందని నేను అర్థం చేసుకున్నాను. ఈ రోజు, చాలా ఇళ్లలో, ఆహారం వండకపోవచ్చు. అయితే, నా, పార్టీ రెండింటి పరిమితులను మీరందరూ అర్థం చేసుకున్నారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. కోపం చల్లారనివ్వమని నేను మిమ్మల్ని వినయంగా అభ్యర్థిస్తున్నాను, ఆపై నిర్ణయం ఎంత సముచితమో లేదా అనుచితమో మీరే గ్రహిస్తారు. మిగిలినది కాలమే చెబుతుంది' అని ఆయన అన్నారు. తన పార్టీ గుర్తింపు పొందాలంటే ఎనిమిది గెలవాలి అనే కారణంతో కనీసం 15 సీట్లు గెలుచుకోవాలని పట్టుబడుతున్న మాంఝీ దేశ రాజధానిలో ఫార్ములా ప్రకటించబడటానికి ముందు పాట్నాకు బయలుదేరారు, కానీ తిరుగుబాటుకు చేయలేకపోయారు. రాష్ట్రంలోని ఎన్‌డిఎలోని రెండు అగ్ర పార్టీలు సమాన సంఖ్యలో సీట్లలో పోటీ చేయడం ఇదే మొదటి సారి. పాట్నాలో, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి రాజేష్ రాథోడ్ ఎన్‌డిఎపై విమర్శలు గుప్పిస్తూ, సీట్ల పంపకాల ఒప్పందం బిజెపి నితీష్ కుమార్‌ను తగ్గించిందని స్పష్టం చేస్తోందన్నారు. రెండు పార్టీలు మిత్రపక్షాలుగా ఉన్నప్పటి నుండి జెడియు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేయకపోవడం ఇదే మొదటిసారని, రానున్న రోజుల్లో బిజెపి జెడియును కబళిస్తుందనడానికి ఇది స్పష్టమైన సంకేతమన్నారు.

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను విస్మరిస్తున్న కేంద్రం

**విపత్తు ప్రభావిత హిమాచల్ ప్రదేశ్‌కు తగిన సహాయం అందించలేదు: కాంగ్రెస్ విమర్శ**

**సిమ్లా :** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని కాంగ్రెస్ మండిపడింది. విపత్తు ప్రభావిత హిమాచల్ ప్రదేశ్‌కు తగిన సహాయం అందించడం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. సిమ్లాలో చారిత్రక రిడ్జ్ గ్రౌండ్‌లోని దౌలత్ సింగ్‌పార్క్‌లోకాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఆరుసార్లు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వీరభద్ర సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ర్యాలీలో ప్రియాంకా గాంధీ మాట్లాడారు. 'సుఖ్వీందర్ సుఖు ముఖ్యమంత్రి అయిన తర్వాత హిమాచల్‌లో భారీ వర్షాలు కురిశాయన్నారు. ఈ నేపథ్యంలో సాయం కోసం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కాంగ్రెస్ పాలిత రాష్ట్రానికి కేంద్రం తగిన సహాయం అందించలేదని ఆమె మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవాలనే ఆసక్తి ఉన్న బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్ పట్ల వివక్ష చూపిందని ఆరోపించారు. రుతుపవనాల కాలంలో జూన్ నుండి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో 47 మేఘా విస్ఫోటనాలు, 98 ఆకస్మిక వరదలు, 148 పెద్ద కొండచరియలు విరిగిపడన ఘటనలు చోటు చేసుకోగా, వర్ష సంబంధిత ఘటనలలో 270మందిమరణించారు.మొత్తం నష్టం రూ. 5,426 కోట్లుగా అంచనా వేశారు. గత రెండు సంవత్సరాలలో హిమాచల్ ప్రదేశ్‌లో వేల కోట్ల విలువైన నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. కాగా, వీరభద్ర సింగ్ విగ్రహం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రియాంక తన తల్లి సోనియాతో కలిసి నివాళులర్పించారు. ఆరు అడుగుల ఎత్తయిన కాంస్య విగ్రహాన్ని హిమాచల్‌ప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి వైఎస్ పర్మార్, మహాత్మా గాంధీ, మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాల పక్కన ఏర్పాటు చేశారు. ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ మనకు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వీరభద్ర సింగ్ వంటి నాయకులు అవసరమని చెప్పారు. వారు ఎల్లప్పుడూ నిజాయితీ, సత్య మార్గాన్ని అనుసరించి ప్రజల అభివృద్ధికి అంకితభావంతో ఉన్నారన్నారు. దురదృష్టవశాత్తు దేశంలో ఈ మార్గాన్ని అనుసరించే నాయకులు చాలా తక్కువ, కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నిర్భయంగా లేవనెత్తుతున్నారన్నారు. మన పూర్వీకుల కల నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని, సరైన మనస్తత్వం, నిజాయితీ గల రాజకీయాలు దేశాభివృద్ధికి ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. వీరభద్ర సింగ్ గౌరవార్థం నిర్వహించిన ర్యాలీకి హాజరైనందుకు సోనియా, ప్రియాంక గాంధీలకు డిప్యూటీ సిఎం ముఖేష్ అగ్నిహోత్రి కృతజ్ఞతలు తెలిపారు. వీరభద్ర సింగ్ రాష్ట్ర ప్రజలతో భావోద్వేగ సంబంధాన్ని కలిగి ఉన్నారని ఆయన అన్నారు. దాదాపు 400 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. ట్రాఫిక్, పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికతో నగరాన్ని ఐదు భద్రతా విభాగాలుగా విభజించారు. నగరంలో రవాణా, యుటిలిటీ వాహనాలు, భారీ వాహనాల కదలికను మధ్యాహ్నం 3 గంటల వరకు నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సచిన్ పైలట్, దీపేందర్ హుడా, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ రజనీ పాటిల్, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా కూడా పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో మరో ఇద్దరు అరెస్టు

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో 23 ఏళ్ల వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో సోమవారం మరో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్టుల సంఖ్య ఐదుకు చేరుకుందని పోలీసులు తెలిపారు. అసన్‌సోల్‌–దుర్గాపూర్ పోలీస్ కమిషనరేట్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ (డిసిపి) అభిషేక్ గుప్తా పిటిఐతో మాట్లాడుతూ అత్యాచారం ఘటనలో మరో ఇద్దరిని అరెస్టు చేశామని, బాధితురాలు దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఒడిశా బాలాసోర్ జిల్లాలోని జలేశ్వర్‌కు చెందిన వైద్య విద్యార్థిని దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్నది. అయితే శుక్రవారం రాత్రి కళాశాల క్యాంపస్ వెలుపల తన స్నేహితుడితో కలిసి భోజనం చేయడానికి వెళ్ళినప్పుడు సామూహిక అత్యాచారానికి గురైన విషయం తెలిసిందే. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, ఆ విద్యార్థిని మొదట కళాశాల అధికారులకు మూడు నుండి నాలుగు లైన్ల సంక్షిప్త లిఖిత ప్రకటనను సమర్పించింది. ఆమె, ఆమె స్నేహితుడు క్యాంపస్ వెలుపల నడుచుకుంటూ వెళుతుండగా అకస్మాత్తుగా కొంతమంది వ్యక్తులు వారిని చుట్టుముట్టారని, ఆపై ఆమెపై దాడి చేశారని పేర్కొంది. ఆ స్టేట్‌మెంట్‌ను తరువాత పోలీసులకు పంపారు. ఆ తర్వాత ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆమెతో పాటు ఉన్న స్నేహితుడు ప్రస్తుతం విచారణ కోసం పోలీసుల అదుపులో ఉన్నాడు. ఘటన జరిగిన రాత్రి అతని కదలికలు, ప్రవర్తన అనుమానాన్ని రేకెత్తించిందని దర్యాప్తు అధికారులు తెలిపారు. బాధితురాలి తండ్రి కూడా వేరే ఫిర్యాదు దాఖలు చేయగా, నిందితుడు మహిళను చుట్టుముట్టినప్పుడు ఆమె స్నేహితుడు అక్కడి నుండి పారిపోయాడన్నారు. అతను తప్పించుకున్న తర్వాత ఇతర విద్యార్థులను ఎందుకు అప్రమత్తం చేయలేదో లేదా కళాశాల నుండి సహాయం ఎందుకు కోరలేదో దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారని పోలీసు వర్గాలు తెలిపాయి. గతంలో అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను ఆదివారం దుర్గాపూర్ సబ్‌డివిజనల్ కోర్టు ముందు హాజరుపరిచి 10 రోజుల పోలీసు కస్టడీకి తరలించారు. నేరంలో పాల్గొన్న లేదా నేరం గురించి తెలిసిన ఇతరుల కోసం గాలింపులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## వచ్చేవారం వాణిజ్య చర్చలు


**అమెరికా వెళుతున్న భారత్ బృందం**

**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా మధ్య వచ్చేవారంలో వాణిజ్య చర్చలు జరుగుతాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంభాషణలు, సంప్రదింపులు చేసేందుకు భారత్ సీనియర్ అధికారులు అమెరికాలో పర్యటిస్తారని ఉన్నతాధికారులు సోమవారం న్యూఢిల్లీలో చెప్పారు. ప్రతిపాదిత ద్వైపాక్షిక ఒప్పందం (బిటిఎ)పై సంప్రదింపులకు వీలుగా ఈ ఏడాది ఫిబ్రవరినెలలో ఈ రెండు దేశాల నాయకులు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చేనెలాఖరునాటికి మొదటి దశ చర్చలు పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఇప్పటివరకూ ఐదు విడతలుగా సంప్రదింపులు పూర్తయ్యాయి. గతనెలలో భారత వాణిజ్య,పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నాయకత్వాన అధికారుల బృందం న్యూయార్క్‌లో వాణిజ్య చర్చల్లో పాల్గొంది. ఈ సమావేశం తర్వాత రెండు దేశాలకూ పరస్పరం ఎంతో ప్రయోజనం చేకూర్చే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని సత్వరం పూర్తిచేసేందుకు సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించాయి. వాణిజ్య ఒప్పందంపై నిర్మాణాత్మకమైన సమావేశాలు జరిగాయి. వచ్చేవారంలో అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జమైసన్ గ్రీర్, అమెరికా దౌత్యవేత్తగా భారత్‌లో నియమితుడైన సెర్గియో గోర్‌లతో భారత్ బృందం చర్చలు జరుపుతుంది. భారత్‌పై 25 శాతం సుంకాలను అమెరికా విధించింది. మరో 25 శాతం సుంకాలను కూడా పెనాల్టీగా (రష్యా నుండి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు) విధించింది. ఈ పరిస్థితుల్లో టారిఫ్‌ల తగ్గింపునకు బేరసారాల నిమిత్తం ఈ చర్చలు భారత్‌కు ఎంతో ముఖ్యమైనవి.

### భూటాన్ నుంచి వరదలు రావడం వల్లే
## ముంపులో ఉత్తర బెంగాల్

**హిమాలయ దేశం పరిహారం ఇవ్వాల్సిందే : మమతా బెనర్జీ**

**కోల్‌కతా :** పొరుగున ఉన్న భూటాన్ నుంచి వరదలు రావడం వల్లే ఉత్తర బెంగాల్ ముంపునకు గురైందని, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. హిమాలయ దేశం పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సోమవారం ఆమె ప్రకృతి వైపరీత్య ప్రభావిత ప్రాంతంలో సహాయక, పునరావాస పనులను పర్యవేక్షించారు. జల్‌పైగురి జిల్లాలోని నాగ్రకాటా వద్ద ఆమె మాట్లాడుతూ భూటాన్ నుండి వివిధ నదుల వరదలు ఉప్పొంగడం వల్ల ఈ నష్టాలు సంభవించాయన్నారు. అందువల్ల తమకు పరిహారం ఇవ్వాల్సిందేనన్నారు. ఇండో–భూటాన్ జాయింట్ రివర్ కమిషన్ ఏర్పాటు చేయాలని కొంతకాలంగా పట్టుబడుతున్నానని, పశ్చిమ బెంగాల్‌ను అందులో భాగం చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. తమ ఒత్తిడి మేరకు ఈ నెల 16న ఒక సమావేశం జరగనుందని, తమ అధికారులు దానికి హాజరవుతారని ఆమె చెప్పారు. విపత్తులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ద్రవ్య సహాయం అందకుండా చేసిందని ఆరోపించారు. ఈనెల 4న కురిసిన భారీ వర్షాల కారణంగా అత్యంత ప్రభావితమైన ప్రాంతాలలో ఒకటైన జల్‌పైగురి జిల్లా నాగరకట నాగ్రకాటాలోని బామండంగా ప్రాంతంలో ఏర్పాటు చేసిన అనేక సహాయ శిబిరాలను బెనర్జీ సందర్శించారు. 4న కురిసిన భారీ వర్షానికి డార్జిలింగ్, దాని పర్వత ప్రాంతాలలో



ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువగా జరిగింది. వరదలు పూర్తిగా తగ్గిన తర్వాత కొట్టుకుపోయిన ఇళ్ల సర్వే నిర్వహిస్తామని, వాటిని పునర్నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని శిబిరాల్లో ఉన్న బాధితులకు మమతా బెనర్జీ హామీ ఇచ్చారు. వరదల్లో గతంలో వంతెన కూలిపోయిన తర్వాత పక్కనే ఉన్న గాథియా, దయానా నదులపై తాత్కాలిక వంతెన నిర్మించామని ముఖ్యమంత్రి చెప్పారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, భూమి హక్కులు వంటి ముఖ్యమైన పత్రాలను వరదలు కొట్టుకుపోవడం వల్ల బాధితులు మరింత బాధపడకుండా చూసుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా నకలు కాపీలను తిరిగి జారీ చేయడానికి వీలుగా శిబిరాల్లో ఉన్న వారి నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, పశ్చిమ బెంగాల్ ఉత్తర జిల్లాల్లో కొండచరియలు విరిగి పడటం, వరదల్లో దాదాపు 32 మంది మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

## ఎంవిఎలో ఎంఎన్‌ఎస్ భాగం కావచ్చు

**శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ ఆశాభావం**

**ముంబయి :** మహారాష్ట్రంలోని మహావికాస్ అఘాడి (ఎంవిఎ)లో రాజ్ థాక్రే నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీ భాగం కావచ్చని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను తమతో పాటు తీసుకెళ్లాలని మహారాష్ట్ర నవ నిర్మాణసేన (ఎంఎన్‌ఎస్) కోరుకుంటోందన్నారు. అయితే రౌత్ వ్యాఖ్యల తరువాత ఎంఎన్‌ఎస్ వైఖరిని పార్టీ చీఫ్ నిర్ణయిస్తారని ఆ పార్టీ పేర్కొంది. తమ పార్టీ వైఖరిని మరెవరో కాకుండా తాము మాత్రమే ప్రకటిస్తామని ఎంఎన్‌ఎస్ నాయకుడు సందీప్ దేశ్‌పాండే అన్నారు. సేన (యుబిటి) నాయకుడి వ్యాఖ్యను తోసిపుచ్చారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధిపతి పెద్ద ప్రతిపక్ష కూటమిలో భాగం అవుతారా లేదా అనేది అస్పష్టంగా ఉన్నప్పటికీ, రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఒకప్పుడు దాయాదులైన రాజ్ థాక్రే, సేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే చేతులు కలుపుతున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో రౌత్ పై విధంగా వ్యాఖ్యానించారు. రాజ్ థాక్రే ఎంవిఎలో భాగం కావడానికి సిద్ధంగా ఉన్నారా అని విలేకరులు ప్రశ్నించగా, ఎంవిఎలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్‌ను కూడా తీసుకెళ్లాలని రాజ్ థాక్రే కోరుకుంటున్నారన్నారు. 'కానీ దీని అర్థం దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని కాదు' అని ఆయన నొక్కి చెప్పారు.



తాను కొన్ని సమస్యల గురించి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో మాట్లాడానని, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో కూడా మాట్లాడుతానని రౌత్ చెప్పారు. ఉద్ధవ్ థాక్రే కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో మాట్లాడుతారని ఆయన అన్నారు. అయితే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులలో ఒక వర్గం హార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎంఎన్‌ఎస్‌తో చేతులు కలిపే ఏ చర్యను వ్యతిరేకించారు. రాష్ట్ర రాజకీయాల్లో అందరికి స్థానం ఉందని, శివసేన (యుబిటి) ఉన్నట్లే, ఎంఎన్‌ఎస్‌కు కూడా స్థానం ఉందన్నారు. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి (ఎస్‌పి), వామపక్ష పార్టీలకు కూడా స్థానం ఉందని రౌత్ చెప్పారు. మంగళవారం మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలవనున్న రాజ్, ఉద్ధవ్, పవార్‌లతో కూడిన ప్రతిపక్ష పార్టీల ప్రతినిధి బృందాన్ని రౌత్ ప్రస్తావించారు. అయితే, ఇసిని కలిసిన ప్రతిపక్ష ప్రతినిధి బృందానికి ఎంవిఎతో ఎలాంటి సంబంధం లేదని ఎంఎన్‌ఎస్ నాయకుడు దేశ్‌పాండే అన్నారు.

### కర్ణాటక ఓటర్ల జాబితాలో అవకతవకల ఆరోపణలపై...
## 'సిట్ ' దర్యాప్తు కోరిన పిటిషన్‌ను 'సుప్రీం' తిరస్కృతి

**'ఇసిఐ'ని అభ్యర్థించాలని పిటిషనర్‌కు సూచించిన ధర్మాసనం**

**న్యూఢిల్లీ :** బెంగళూరు సెంట్రల్ సహా ఇతర నియోజకవర్గాలలో ఓటర్ల జాబితాలలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై మాజీ జడ్జి నేతృత్వంలో స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (సిట్)తో విచారణ జరిపించాలని కోరుతూ దాఖలు చేసినపిటిషన్‌ను స్వీకరించేందుకు సోమవారం సుప్రీంకోర్టుతిరస్కరించింది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనంభారత ఎన్నికల సంఘం(ఇసిఐ)లో తన అభ్యర్థనను కొనసాగించాలని పిటిషనర్‌ను కోరింది. 'మేం పిటిషనర్ న్యాయవాది చెప్పింది విన్నాం.ఇది ప్రజా ప్రయోజనంగా పూరించే పిటిషన్‌గా స్వీకరించడానికి మేం మొగ్గు చూపడం లేదు. పిటిషనర్ ఎన్నికల సంఘం ముందు తన అభ్యర్థనను కొనసాగించవచ్చు' అని ధర్మాసనం సూచించింది.ప్రాక్టీస్ అడ్వకేట్‌గా ఉన్నటువంటి పిటిషనర్ తరపు న్యాయవాది రోహిత్ పాండే మాట్లాడుతూ తాము ఇప్పటికే ఎన్నికల సంఘంలో రిప్రజెంటేషన్‌ను దాఖలు చేశామన్నారు.అయితే ఇసిఐ దానిని ఆమోదించలేదని చెప్పారు. పిటిషన్‌ను నిర్ణయించడానికి కొంత కాలపరిమితినినిర్ణయించాలనిపిటిషనర్ కోరారు. కాగా ధర్మాసనం ఆ అభ్యర్థనను తిరస్కరించింది. తగిన చట్టపరమైన పరిష్కారాన్ని పొందేను కోరింది. కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలలోబిజెపి,ఎన్నికల సంఘం కుమ్మక్కు మధ్య 'భారీ నేరపూరిత మోసం' జరిగిందనే ఒక పేలుడు వాదనలు చేసి దానిని ఓటు దొంగతనంగా అభివర్ణించడాన్ని అభ్యర్థన ప్రస్తావించింది. ఆరోపణ చేసే క్రమంలో కర్ణాటక రాష్ట్రంలోని ఒక నియోజకవర్గంలో ఓటరు జాబితాలో జరిగినఅవకతవకలపై రాహుల్‌గాంధీ విశ్లేషణ చేశారు.కోర్టుఆదేశాలను పాటించి, ఓటర్ల జాబితాల స్వతంత్ర ఆడిట్ పూర్తి అయ్యేంత వరకూ ఓటర్ల జాబితాలను తదుపరి సవరణ లేదా ఖరారుచేయకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలను కూడాపిటిషన్ కోరింది.ఓటు చోరీ అనేది 'మన ప్రజాస్వామ్యంపై అణుబాంబు' అని రాహుల్ గాంధీ చెప్పిన వెంటనే కర్ణాటక, మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు స్పందిస్తూ ఓటర్ల జాబితాలో 'తప్పు'అని పేర్కొన్న ఓటర్ల పేర్లను, ఎన్నికల కోసం సంతకం చేసిన డిక్లరేషన్‌తో పాటుపంచుకోవాలనికోరారు. ఈ విషయంలో అవసరమైన చర్యలను ప్రారంభించాలని అధికారులనుకోరారు. ఆగస్టు 17న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో అవకతకవలకు సంబంధించిన పేర్లు సహా ఆరోపణలపై ప్రమాణం కింద ఇచ్చిన డిక్లరేషన్‌ను ఏడు రోజుల గడువులోపు సమర్పించాలని,లేనిపక్షంలోఆయన వాదనలు 'నిరాధారమైనవి', 'చెల్లనివి'గా మారుతాయని అన్నారు. నకిలీ లేదా కల్పిత ఎంట్రీలను గుర్తించడం, నిరోధించడం వంటి విధానాలు సహా ఓటర్ల జాబితాల తయారీ, నిర్వహణ, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, సమగ్రతనునిర్ధారించడానికిఎన్నికలసంఘానికి మార్గదర్శకాలను అమలు చేయాలని సుప్రీంకోర్టులో దాఖలుచేసినపిటిషన్‌లో కోరారు. అర్థవంతమైనధృవీకరణ,ఆడిట్,ప్రజాపరిశీలనను ప్రారంభించడానికి ఎన్నికల ప్రాప్యత, మెషీన్ చదవగలిగే, ఓసిఆర్ ఫిర్యాదు ఫార్మాట్‌లనుప్రచురించడానికి ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని పిటిషన్ కోరింది. బెంగళూరు సెం ట్రల్ పార్లమెంటరీ నియోజకవర్గం (మహాదేవ అసెంబ్లీ నియోజకవర్గం)జాబితాలో అవకతవకలు జరిగాయనిపిటిషనర్‌గమనించారు. కోర్టు అత్యవసరంగాపరిశీలించాల్సిఉందన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగం పవిత్రతను కాపాడుతుందన్నారు.కోర్టు సమర్థవంతంగానిర్ధారించగలదని పిటిషన్ పేర్కొంది. 2024లోక్‌సభఎన్నికల తర్వాత, అసెంబ్లీ ఎన్నికలకుముందు4నెలల వ్యవధిలో సుమారు 39 లక్షల మంది కొత్త ఓటర్లుచేరారని,గత 5 ఏళ్లల్లో కేవలం 50 లక్షల మంది ఓటర్లు చేరారని ఆరోపించారు.

## ఇవిఎంలు, పేపర్ టెల్ యూనిట్ల యాదృచ్ఛిక పంపిణీ షురూ

**న్యూఢిల్లీ:**ఎలక్ట్రానిక్‌ఓటింగ్‌యంత్రాలసామర్థ్యంపై అభ్యర్థుల విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నంలో నవంబర్ 6న జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశకు ముందు ఎన్నికల కమిషన్ ఇవిఎంలు, పేపర్ ట్రైల్ యూనిట్ల యాదృచ్ఛిక పంపిణీని ప్రారంభించింది. జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు ఇవిఎం నిర్వహణ వ్యవస్థ ద్వారా మొదటి యాదృచ్ఛికీకరణ చేశారని సోమవారం ఇసి ప్రకటనలో తెలిపింది. మంగళవారం నాటికి రెండవ యాదృచ్ఛికీకరణ జరుగుతుందని అధికారులు తెలిపారు. మొదటియాదృచ్ఛికీకరణతర్వాతమొత్తం54,311 బ్యాలెట్ యూనిట్లు (బియులు), 54,311 కంట్రోల్ యూనిట్లు (సియులు), 58,123 వివిప్యాట్‌లు (ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్) యూనిట్లను 45,336 పోలింగ్ కేంద్రాలు కలిగిన 121అసెంబ్లీ నియోజకవర్గాలకు యాదృచ్ఛికంగా కేటాయించినట్లు పోల్ అథారిటీ తెలిపింది.

ST.JOHN'S INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(Affiliated to O.U & Approved AICTE, New Delhi)
Manneguda, Turkayamjal, Near RTA Office, Sagar Highway, R.R.Dist (10 KMS From L.B.Nagar 'X' Road
Contact: 9866749525, 8686005085 / Email: stjohnsmbamca@gmail.com
Admission Notification For 'B' Category Seats - 2025 - 2026
Course : MBA & MCA
* No of Vaccancies MBA Cource - 36
* No of Vaccancies MCA Cource - 18
ICET CODE: SJOT

ప్రజాపక్షం
మంగళవారం, 14 అక్టోబరు

## తీయని మాట.. చేదు నిజం..

దేశంలోని లక్షలాదిమంది గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, పెన్షన్ పథకం ఓ అద్భుతంగా కనిపిస్తున్నప్పటికీ, వాస్తవాలు మాత్రం చేదు గుళికలే. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక శక్తిగా ఎదుగుతున్నప్పటికీ, వారివి కనీస హక్కులకు, ఉద్యోగ భద్రతకు నోచుకోని బతుకులు. ఈ రంగంలో అత్యధిక శాతం మంది యువతీయువకులే. నిరంతరం శ్రమించి, మధ్య వయసు చేరుకునే సమయానికి శారీరకంగా, మానసిక నిస్సత్తువ కమ్ముకునే బాధిత బతుకులే. గిగ్ వర్కర్లకు పెన్షన్ పేరుతో మొదలైన జొమాటో–హెచ్‌డిఎఫ్‌సి పెన్షన్ ఇన్షియేటివ్ వాస్తవానికి కార్మికుల జీవితాలకు భద్రత కల్పించడం కంటే.. పైగా, అస్థిరంగా ఉన్న శ్రమశక్తిని మరో మార్గంవైపు వెళ్లకుండా నిరోధిస్తున్నది. ప్రజా వనరులను తగ్గించడం, కార్మిక హక్కులను కుదించడం అనేవి ప్రైవేటు వర్గాలకు... ధనిక కుటుంబాలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు. పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) కార్మికులకు విస్తృతమైన హామీని ఇచ్చేది. కానీ, అదే స్థానంలో వచ్చిన నూతన పెన్షన్ విధానం (ఎన్‌పిఎస్) కార్మికుల సేవలనుగాక, మార్కెట్ భవిష్యత్తును ప్రామాణికంగా తీసుకొని, పెన్షన్ విలువను నిర్ణయిస్తున్నది. ఇది వృద్ధాప్యంలో పనికిరాదు. స్టాక్ మార్కెట్ సూచీలు గిగ్ కార్మికుల కడుపు నింపవు. ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు వంటి వర్గాలపై బలవంతంగా రుద్దిన ఎన్‌పిఎస్ తర్వాత ప్రైవేట్ రంగానికి విస్తరించారు. ఇప్పుడు గిగ్ వర్కర్లను సైతం ఆ వలయంలోకి లాక్కొస్తున్నారు. వారి శ్రమను దోచుకునే కుట్రలు చేస్తున్నారు. నిజానికి, అసంఘటిత రంగంలోని గిగ్ వర్కర్లకు పెన్షన్ ప్రతిపాదన ఒక సుందర దృశ్యాన్ని ఆవిష్కరిస్తుంది. కానీ, మరో కోణంలో చూస్తే ఎన్నో లోపాలు. గిగ్ కార్మికులను మభ్యపెట్టి, మరో రంగానికి వెళ్లకుండా అడ్డుకట్టేస్తూ, తక్కువ చెల్లింపులతో, ఎక్కువ శ్రమను రాబట్టే ప్రయత్నాలు. కేవలం 72 గంటల్లో 30 వేల మందికిపైగా గిగ్ వర్కర్లు పెన్షన్ పథకానికి నమోదు చేసుకున్నారంటే, మిగతా వారిని కట్టుబాట్లకుండా నిలువరించే ప్రయత్నమే. ఈ పథకంలో యజమాని చెల్లించేది ఏమీ ఉండదు. ప్రభుత్వ చేయూత అసలే లేదు. గిగ్ కార్మికులు తమ సొమ్మును తామే ఒక ప్రైవేటు బీమా కంపెనీలో దాచుకోవాలి. సవాలక్ష షరతులను అధిగమించి, నామమాత్రపు పెన్షన్ తీసుకోవాలి. గిగ్ వర్కర్లే తమ ఆదాయం నుంచి కొంత భాగాన్ని చెల్లించాలనడం దారుణం. యాజమాన్యాలు, ప్రభుత్వానికి బాధ్యత లేదనడం బాధ్యతారాహిత్యం. తమ బాధ్యతను కూడా గిగ్ కార్మికులపైనే మోపడం 'దోపిడీ'కి పరాకాష్ట. జొమాటో, ఓలా, స్విగ్గీ వంటి పెద్ద ప్లాట్‌ఫామ్‌లో కనిపించే డిజిటల్ వర్గం మాత్రం ఈ పథకంలోకి వస్తారనడం మరో దారుణం. దేశంలో లక్షలాది మంది గృహ నిర్మాణ పనుల్లో కార్మికులూ, సహాయకులూ ఎంతోమంది ప్లాస్టిక్ వంటి వ్యర్థపదార్థాలను సేకరించేవారిగా, వీధి వ్యాపారులుగా రోజులు దొర్లిస్తున్నారు. కేంద్రం గొప్పగా ప్రకటించిన పెన్షన్ పథకంలో వీరికి చోటు లేదు. పెద్ద కంపెనీలు నామమాత్రపు వేతనాలకు అధిక శ్రమ శక్తిని పొందడానికి వేసిన పాచిక తప్ప ఈ పథకం వల్ల గిగ్ వర్కర్లకు ఒరిగే ప్రయోజనం శూన్యం. ఇది ప్రైవేటు సంస్థల ఆర్థిక దౌర్జన్యం. గిగ్ వర్కర్లకు గుర్తింపునిస్తే, మరుక్షణం నుంచే, వారికి కార్మిక చట్టం అమలవుతుంది. కాబట్టి, గిగ్ వర్కర్లను గుర్తించడానికి కూడా.. వారిని స్థిరమైన ఉద్యోగులుగా ప్రకటించడానికి కూడా ప్రభుత్వం భయపడుతోంది. అందుకే 'ప్లాట్‌ఫామ్ భాగస్వామి' అనే వంచనాత్మక పదాన్ని తెరపైకి తెచ్చింది. దీనివల్ల గిగ్ వర్కర్ కార్మికుడిగానే చెలామణి అవుతాడు.. కానీ చట్టం ముందు కాదు. ఇదే విచిత్రం!

సామాజిక భద్రత అంటే ప్రతి పౌరుడికి కనీస హామీతో కూడిన భద్రతా వ్యవస్థ కావాలి. ధనికులపై ప్రత్యక్ష పన్నులు వేయాలి. యాజమాన్యాల నుంచి పెన్షన్ వాటాను తప్పనిసరి చేయాలి. నిజానికి రిటైర్మెంట్ గురించి కలలు కనడం గిగ్ వర్కర్లకు ఓ విలాసం. రోజూ కనీస ఆదాయం కోసం పరిగెడుతున్న వాళ్ల ముందు పొదుపు గురించి మాట్లాడటం వ్యంగ్యమే అవుతుంది. ఈ పరిస్థితి భారత సామాజిక నిర్మాణంలో పెరుగుతున్న అసమానతకు ప్రతిబింబం. పెన్షన్, ఆరోగ్య బీమా, కార్మిక హక్కులు వంటివన్నీ ఇప్పుడు 'ప్రైవేట్ ఎంపికలు'గా మారాయి. ఇక గిగ్ వర్కర్ల పెన్షన్ ప్రణాళిక ఒక మెట్టు. వారి శ్రమను మార్కెట్‌లో పెట్టుబడిగా మార్చే ప్రయత్నం. వారి వృద్ధాప్యాన్ని ఒక యాప్‌తో అనుసంధానిస్తూ భారాన్ని మార్చే కుతంత్రం. మన సమాజం ఏ దిశగా వెళుతున్నదో చెప్పడానికి ఇదో ఉదాహరణ. గిగ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించి, యాజమాన్యాలు, ప్రభుత్వ వాటాలను తప్పనిసరి చేయకపోతే, ఇలాంటి పథకాల వల్ల ప్రయోజనం శూన్యం. గిగ్ వర్కర్ల ఆదాయ స్థితిని సొమ్ము చేసుకునే పథకాలు ఎందుకోసం? ఎవరి కోసం? ప్రభుత్వమే సమాధానం చెప్పాలి.

## ఆర్ఎస్ఎస్ గతం, వర్తమానాలను ఎందుకు కప్పిపుచ్చలేరు?



డి.రాజా
సిపిఐ ప్రధాన కార్యదర్శి

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లు 1925లో స్థాపించబడ్డాయి. ఒకటి కాన్పూర్‌లో, మరొకటి నాగ్‌పూర్‌లో ఆవిర్భవించాయి. కానీ, ఉద్దేశ్యం, సిద్ధాంతం, చారిత్రక పాత్ర విషయంలో రెండూ భిన్నమైనవి. సిపిఐ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నుంచి ఉద్భవించి, భారతీయ కార్మిక వర్గం, రైతాంగం, కుల, మతాలకు అతీతంగా సామ్రాజ్యవాదానికి, అణిచివేతకు వ్యతిరేకంగా చైతన్యపరిచింది. ఇది స్వాతంత్రోద్యమంలో సహజ భాగస్వామిగా ఉంటూ కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే కాకుండా సామాజిక, ఆర్థిక పరివర్తనను డిమాండ్ చేసింది. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కె.బి.హెగ్డేవార్, తరువాత దాని సిద్ధాంతకర్త ఎం.ఎస్.గోల్వాల్కర్ స్వాతంత్ర్యోద్యమాన్ని 'రాజకీయ'పరమైనదని కొట్టిపారేశారు. దానికి బదులుగా మతపరమైన ప్రత్యేకత, కఠినమైన సామాజిక నిచ్చెనమెట్లతో కూడిన జాతిని నిర్మించడంపై దృష్టి సారించారు. అదే సమయంలో కమ్యూనిస్టులు స్వాతంత్ర్యం కోసం ప్రజలను సమీకరించడంతో పాటు, అనేక మంది జైలు పాలవడం, అమరులవడం జరిగింది. ఆర్ఎస్ఎస్ మాత్రం రహస్యంగా డ్రిల్స్ నిర్వహిస్తూ, కుల వ్యత్యాసాలను బలోపేతం చేయడం, వలసవాద పరిపాలన యంత్రాంగానికి విధేయతను చాటడంలో నిమగ్నమైంది.

1930లలో కార్మిక సమ్మెలు మొదలు తెలంగాణ, తెబాగ పోరాటాలు వరకు, పున్నప్ర–వయలార్ తిరుగుబాటు నుంచి 1940లలో విద్యార్థి ఉద్యమాల వరకు సిపిఐ శ్రేణులు ప్రధాన జాతీయ ఉద్యమాలలో భాగస్వాములు అయ్యాయి. కేవలం అధికార బదలాయింపుకే పరిమితం కాకుండా, దోపిడీ, అసమానతల నిర్మూలన కోసం పోరాడాయి. మరోవైపు ఆర్ఎస్ఎస్ దేశ విమోచనకు సంబంధించిన ప్రతి కీలక సమయంలో కనిపించకపోవడమే కాకుండా, బహుళత్వ, ప్రజాస్వామిక భారతదేశం అనే భావన పట్ల తిరస్కారభావంతో ఉండేది. అదే కాకుండా, భారతదేశ వైవిధ్యాన్ని బలంగా కాకుండా బలహీనతగా సంఘ్ చూసేది. మతపరమైన అస్తిత్వం పట్ల దాని వ్యామోహం. విభజించి, పాలించు అనే వలసవాద వ్యూహానికి అనుకూలించింది. అంతే కాకుండా ఆధునికత, సమానత్వం, సామాజిక న్యాయం భావనలు తమకు ప్రమాదమనే ఉన్నత కులాల ఆందోళనలను, సామాజిక మార్పు పట్ల దాని భయాన్ని ప్రతిబింబించింది.

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం, దాని చారిత్రక పునరావిష్కరణపై జరిగిన కసరత్తును సూచిస్తుంది. ఆయన ఆర్ఎస్ఎస్‌కు 'దేశభక్తి, సేవ' ఘనతను కట్టబెడుతూ, స్వయం సేవకులు విభజన సమయంలో కాందిశీకులకు నిర్విరామంగా సేవ చేశారని చెప్పారు. వాస్తవమేమిటంటే, 1940 ప్రాంతంలో ప్రత్యేకించి పంజాబ్, జమ్మూలలో విభజన మంటలను రాజేసిన కారణాలలో ఆర్ఎస్ఎస్ ప్రచారం, విద్వేష సిద్ధాంతాలు కూడా ఉన్నాయి. ఆ సంస్థ సాహిత్యం, ఉపన్యాసాలు ముస్లింలను దేశద్రోహులుగా వర్ణించాయి. అవి అనుమానస్పద, ప్రతీకార వాతావరణాన్ని సృష్టించాయి. ఉపఖండంలో అతి పెద్ద విషాదాలలో ఒకటైన మతపరమైన సమీకరణలో దాని పాత్రను కప్పిపుచ్చడంలో భాగంగానే మానవ సేవ అనే కొత్తముఖం తొడిగారు. చైనా యుద్ధంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1963లో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఆర్ఎస్ఎస్‌ను జవహర్‌లాల్ నెహ్రూ ఆహ్వానించారనే మరో దీర్ఘకాలిక అబద్ధపు ప్రచారాన్ని మోదీ పునశ్చరణ చేశారు. నిజానికి 1963 పరేడ్‌లో ఎంపిలు, పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక సంఘాలను కూడా భాగస్వామ్యం చేశారు. అందులో భాగంగా ఆర్ఎస్ఎస్ అనుబంధ భారతీయ మజ్దూర్ సంఘ్ పరేడ్‌లో పాల్గొన్న సందర్భంలో వారితో ఆర్ఎస్ఎస్ శ్రేణులు అందులో పాల్గొనే అవకాశం ఉంది. అంతే తప్ప ఆర్ఎస్ఎస్‌ను 'ఆహ్వానించబడలేదు'. శతవత్సర ప్రసంగంలో ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భాగవత్ సైతం ఇదే పద్ధతిని అనుసరించి అర్ధసత్యాలను చెప్పారు. ఆయన 'స్వదేశీ', 'స్వీయ ప్రకాశం', 'ఐక్యత' గురించి మాట్లాడారు. కానీ, ఐక్యత పట్ల ఆయన దృష్టికోణం వెలివేయడంపై నిర్మితమైంది. ఇదే భాగవత్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన వర్గాల రిజర్వేషన్‌లపై సమీక్ష జరగాలని అన్నారు. జాతీయ ఐకత్య గురించి మాట్లాడే ఆర్ఎస్ఎస్ కులాలు, స్త్రీ, పురుషుల మధ్య, ఆధిపత్య, అధికారం లేని వారి మధ్య నిచ్చెన మెట్ల వ్యవస్థకు బలమైన మద్దతుదారు. దాని మహిళా విభాగం రాష్ట్రీయ సేవికా సమితి సైతం పురుషాధిక్య సంస్థ పితృత్వ నేతృత్వంలో కొనసాగుతుంది. ఆర్ఎస్ఎస్ ఉద్దేశ్యంలో 'ఐక్యత' అంటే ప్రతి ఒక్కరూ అగ్రకులాల హిందూ పురుష ఆధికత్యను అంగీకరించడమే.





సామరస్యం, సేవకోసం ఆర్ఎస్ఎస్ పని చేసిందనే భాగవత్ ఉద్ఘాటన, దాని స్వంత పత్రాల ముందే నిలవలేకపోంది. సంఘ్ మూల గ్రంథాలలో ఒకటైన గోల్వాల్కర్ రచించిన 'బంచ్ ఆఫ్ థాట్స్' లో ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులను దేశంలో మూడు అంతర్గత శతృవులుగా గుర్తించారు. ఈ వైఖరి నుంచి ఆర్ఎస్ఎస్ ఎన్నడూ వైదొలగలేదు. తన పునాదులను బలోపేతం చేసుకునేందుకు 'అంతర్గత శతృవుల'ను గుర్తించడాన్ని అది కొనసాగిస్తూనే ఉంది. స్వదేశీ, జాతీయవాదం అనే భాగవత్ పిలుపు డొల్లతనాన్ని వినిపిస్తున్నది. అది మార్గదర్శనం చేస్తున్న ప్రభుత్వ ఆర్థిక విధానాలు జాతీయ సంపదను కార్పొరేట్ గుత్తాధిపతులకు అప్పగించడం ద్వారా చిన్న పరిశ్రమలు, వ్యవసాయాన్ని డొల్లగా మార్చేసింది. సంఘ్ చెబుతున్న 'స్వీయ ప్రకాశం' అనే భావన ఆశ్రిత పెట్టుబడిదారి విధానానికి మోకరిల్లడంగా మార్చేసింది. దాని 'సాంస్కృతిక జాతీయవాదాన్ని' మతతత్వ ధృవీకరణగా ఆవిష్కరించింది.

వందేళ్ళుగా ఆర్ఎస్ఎస్ ధైర్యంతో కాకుండా రాజీపడి మనుగడ సాగిస్తున్నది. స్వాతంత్ర్యోద్యమ సమంలో బ్రిటీష్‌తో ఘర్షణ పడకుండా తప్పించుకుంది. గాంధీ హత్యానంతరం దానిపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయించుకునేందుకు కాంగ్రెస్‌లోని కొన్ని వర్గాలతో కుమ్ముక్కైంది. ఎమర్జెన్సీ సమయంలో ఇదే పద్ధతిని మరోసారి అనుకరించింది. తమ సంస్థపై నిషేదాన్ని తొలగిస్తే సహకరిస్తామని కోరుతూ ప్రభుత్వానికి ఆర్ఎస్ఎస్ ఛీఫ్ బాఅసాహెడ్ దేవరస్ ఉత్తరం రాశారు.

కమ్యూనిస్టులు అందుకు భిన్నంగా కార్మికుల హక్కుల కోసం, భూ సంస్కరణల కోసం, విద్య, ఆరోగ్యభద్రత కోసం, ఆధునిక భారతదేశంగా తీర్చిదిద్దడంలో బ్యాంకులు, బొగ్గు జాతీయకరణ వంటి ప్రగతిశీల చట్టం కోసం, కౌలు సంస్కరణలు, కార్మిక రక్షణలు, ప్రజా ఆరోగ్య చర్యల కోసం పోరాటాలు చేశారు. సిపిఐ, ఇతర వామపక్ష శక్తులు గణతంత్రం అనే వివేచనతో లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయంపై అన్ని రకాల దాడులకు వ్యతిరేకంగా నిలబడుతూ పరిరక్షిస్తున్నాయి. అన్ని యుద్ధాలలో, ముఖ్యంగా 1971లో బంగ్లాదేశ్ విమోచనకు భారతదేశం సహకరించిన సమయంలో అవి దేశం పక్షాన నిలబడ్డాయి. రాజభరణాల రద్దు, సమాఖ్యవాదం వేళ్ళూనుకోవటం, ప్రజాస్వామిక హక్కుల విస్తరణ కోసం కమ్యూనిస్టులు అండగా నిలిచారు. పంజాబ్, ఈశాన్యంలో వేర్పాటువాద శక్తులపై పోరాడడమే కాకుండా, ఖలిస్తాన్ ఉగ్రవాదం చేతుల్లో 300 మంది కామ్రేడ్‌లను కోల్పోయారు. దేశంలో మతసామరస్యాన్ని కాపాడేందుకు స్థిరమైన కృషి చేస్తున్నారు.

మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేద్కర్‌లు సమర్థించిన సమానత్వ ఆదర్శాలకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేక వైఖరి కలిగి ఉంది. ఆర్ఎస్ఎస్ శతవార్షికోత్సవం సందర్భంగా మోదీ, భాగవత్‌ల ఉపన్యాసాలు వందేళ్ళ సేవలను ప్రతిబింబించకపోగా, చరిత్రను పునర్లిఖించటం, విభజన, మోసంపై కొనసాగుతున్న సిద్ధాంతానికి చట్టబద్ధత కల్పించే ప్రయత్నాలు కనిపించాయి.

వందేళ్ళ కాలంలో ఎవరు జాతి అంతరాత్మ కోసం నిజంగా సేవ చేశారు, ఎవరు దానిని విభజించారు అనే కాకుండా న్యాయం పేరుతో ఎవరు దానిని ఐక్యంగా ఉంచారనేది స్పష్టమైంది.

*(ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో..)*

## కులాల కుంపట్లలో.. బడుగులే సమిధలు..!



బండి సుధాకర్ గౌడ్
టిపిసిసి అధికార ప్రతినిధి
99123 71755

కుల ఆధారిత వివక్ష, బహిరంగ అవమానాలు భరించలేక ఒక ఐపిఎస్ అధికారి తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోవడం అంటే... ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల వారు బతకలేని దుస్థితికి అద్దం పడుతున్నది. బిజెపి పాలనలో దేశంలోని అత్యున్నత సర్వీసులో ఉన్న అధికారులకు కూడా సామాజిక న్యాయం అందడం లేదంటే.. ఇక సామాన్య బడుగు బలహీనుల పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు.

దేశాన్ని విస్మయానికి గురిచేసిన హర్యానా ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య ఈ దేశ పరిపాలనా వ్యవస్థలోని లోతైన అసమానతలను వెలికి తీసింది. ఇది ఒక్క వ్యక్తి ప్రాణనష్టం కాదు — ఇది దేశ పరిపాలనా వ్యవస్థకు ఒక అద్దంగా భావించాల్సి ఉంటుంది.

విభిన్న వర్గాల నుండి వచ్చిన అధికారులకు గౌరవం, భద్రత, సమానత ఇవ్వని వ్యవస్థలో సంస్కరణలు తప్పనిసరి అవసరం అవుతాయనడంలో సందేహం లేదు.



అదేవిధంగా పూరన్ ఆత్మహత్యపై సిబిఐ దర్యాప్తు తప్పనిసరి అవసరంగా భావించాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి అధికారుల హక్కుల రక్షణకు కూడా కొత్త విధానం అవసరమని కూడా మన దేశ ప్రభుత్వాలు గుర్తెరగాలి.

**ఆత్మహత్య వెనక మానవ విలువల పతనం**

హైదరాబాద్ బర్కత్‌పురాకు చెందిన పూరన్ కుమార్ — క్రమశిక్షణ, నిబద్ధత, సామాజిక విలువల పట్ల అచంచల నమ్మకం కలిగిన అధికారి. కానీ, ఆ స్థాయిలో ఉన్న అధికారిని కూడా వ్యవస్థలోని అంతర్గత వేధింపు లు, జాతి ఆధారిత వివక్ష, మానసిక ఒత్తిడులు చివరకు ప్రాణాలు తీసుకున్నాయి.

తన సూసైడ్ నోటులో పూరన్ కుమార్ తనను అవమానపరిచిన, జాతి కారణంగా తక్కువగా చూసిన, పదోన్నతులు, పోస్టింగులు నిలిపివేసిన అధికారుల పేర్లు స్పష్టంగా రాశారని కూడా కుటుంబ సభ్యులు వెల్లడించారు. పూరన్ కుమార్ మరణానికి కారణమైన ఉన్నతాధికారులను కూడా సస్పెండ్ చేయాలని, సాక్ష్యాలను రక్షించాలని, సిబిఐ దర్యాప్తు ద్వారా పూర్తినిజం వెలికి తేవాలని ఆయన కుటుంబీకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని కోరుతున్నా రు. కానీ, వేధింపులకు కారణమైన అధికారులపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అంటే.. మన పాలకులు ఏ వర్గాలకు కొమ్ముకాస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా ఒక SIT (Special Investigation Team) ఏర్పాటు చేసినా సరిపోదు. ఎందుకంటే, స్థానిక అధికారుల ప్రభావం, రాజకీయ ఒత్తిడి, పోలీసు శాఖలో ఉన్న అంతర్గత వర్గపోరు వలన దర్యాప్తు నిజాయితీగా జరగకపోవచ్చనే భయం కూడా అందరిలోనూ ఉంది. అందుకే, ఈ కేసును సిబిఐకి బదలాయించి, పారదర్శకంగా, న్యాయపరమైన పద్ధతిలో దర్యాప్తు జరగాలని దేశవ్యాప్తంగా విస్తృతంగా డిమాండ్ పెరుగుతోంది.

**ఎస్‌సి/ఎస్‌టి/బిసి అధికారులపై వ్యవస్థాత్మక వివక్ష**

దేశ రాజ్యాంగం సమానత్వం హామీ ఇచ్చినప్పటికీ, పరిపాలనా వ్యవస్థలో జాతి ఆధారిత వివక్ష ఇంకా కొనసాగుతోంది. ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులపైనా సామాజిక పీడన, అవమానాలు, అధికార దుర్వినియోగం కనిపిస్తోంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి అధికారుల ప్రతిపాదనలను పాలకులు సరిగా పట్టించుకోకపోవడం, వారి పదోన్నతులలో పక్షపాతం, వారిపై అవమానకర వ్యాఖ్యలు, ఒత్తిళ్లు, వారి పట్ల మానసిక వేధింపులతో పూరన్ కుమార్ ఆత్మహత్య లాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగడం మన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతున్నాయి.

**ప్రభుత్వం తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు :**

1. సిబిఐ దర్యాప్తు

పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో రాష్ట్ర రాజకీయ ప్రభావాల నుండి స్వతంత్రంగా పనిచేయగల కేంద్ర సంస్థ ద్వారా దర్యాప్తు జరగాలి. సిబిఐ లేదా జ్యుడీషియల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ ద్వారా కేసును పూర్తి పారదర్శకంగా విచారించాలి.

2. ఎస్‌సి/ఎస్‌టి/బిసి అధికారుల రక్షణ చట్టం

ప్రస్తుతం ఉన్న ఎస్‌సి, ఎస్‌టిలపై అరాచకాల నిరోధక చట్టాన్ని అమలును మరింత కఠినతరం చేయాలి. అధికార స్థాయిలో వేధింపులు జరిగితే వెంటనే సస్పెన్షన్ మరియు శిక్ష విధానం ఉండాలి.

3. సమాన అవకాశాల కమిషన్ ఏర్పాటు

ప్రతి రాష్ట్రంలో ఒక ప్రత్యేక సమాన అవకాశాల కమిషన్ ఏర్పాటుచేయాలి.

ఇది అన్ని జాతుల అధికారుల మధ్య ఉన్న వివక్ష, అన్యాయం, వేధింపులను గుర్తించి నివేదిక ఇవ్వాలి.

4. మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్ సెంటర్లు

ప్రతీ జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులకు మానసిక ఆరోగ్య సాయం కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

ఉద్యోగ ఒత్తిడి, దౌర్జన్యం, హైరార్కీ దౌర్భాగ్యాలు తగ్గించే విధానం ఉండాలి.

5. పారదర్శక ప్రమోషన్ విధానం

అధికారుల ప్రమోషన్, పోస్టింగ్, శిక్ష విధానాలు కచ్చితమైన ప్రమాణాల ప్రకారం ఉండాలి.

జాతి ఆధారంగా లేదా గ్రూప్ లాబీయింగ్ ఆధారంగా జరిగే నియామకాలకు పూర్తి నిషేధం ఉండాలి.

కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పూరన్ కుమార్‌ను వేధించిన అధికారులను సస్పెండ్ చేసి, సిబిఐ దర్యాప్తు ద్వారా నిజం వెలికి తేవాలి. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి అధికారులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలి, వారి హక్కులు రక్షించబడే నూతన విధానం కూడా కేంద్రం అవలంబించాల్సి ఉంటుంది.

## నోబెల్ అ'శాంతి'



బుడ్డిగ జమీందార్
98494 91969

''మరియా కొరినా మచాడో 2025 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి పొందిందనే వార్తా శీర్షిక చూసినప్పుడు అసందర్భమైన ఆ గౌరవ పురస్కార ప్రకటన నా నవ్వును ఆపలేదు. ఆమె రాజకీయంగా దేనికోసమై నిలబడుతోందో తెలిసిన ఎవరికైనా ఆమె అశాంతికి ఏమీ చేయలేదని ఇట్టే తెలుస్తుంది. 2025 వ సంవత్సరంలో శాంతిగా పరిగణించేది ఇదేనయితే నోబెల్ బహుమతి ప్రతి అణువూ తన విశ్వసనీయతను కోల్పోతుంది'' అని వెనుజులా అమెరికన్‌గా నాకు స్పష్టంగా అర్థమవుతుందని మిచెల్లే ఎల్నర్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. వాషింగ్టన్ పాలనను వెనుజులాలో తీసుకురావటానికి దేశ సార్వభౌమాధికారాన్ని సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టే మనిషి మచాడో. వెనుజులాపై ఆంక్షలను విధించమని వాటిని వెనుజులా ప్రజలపై రుద్దించింది. 2020 నాటికి దాదాపు లక్షకు పైగా మరణాలకు కారణమైన అమెరికా ఆంక్షలను ఆమె నిస్సిగ్గుగా సమర్థించింది. సామ్రాజ్యవాద అండతో స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నిక పోరాట యోధురాలిగా తనకు తానే ప్రచారం చేసుకొంటూ, ఏప్రిల్ 2002లో వెనుజులాలో ప్రజాదరణ పొందిన అధ్యక్షుడు హ్యూగోఛావేజ్‌ను తాత్కాలిక పదవీచ్యుతుణ్ణి చేయటానికి విఫల యత్నం చేసింది. తిరుగుబాటుకు మద్దతుగా కార్మోనా డిక్రీపై సంతకం చేసి అపఖ్యాతి పాలైంది.

అటుపిమ్మట సిఐఎ ఆర్థిక సహకారంతో ఎన్‌జిఒ సుమాటేను ప్రారంభించి, గతంలో సిఐఎ చేసిన రాజకీయ కార్యకలాపాలను నిర్వహించటానికి 'నేషనల్ ఎండోమెంట్ ఫర్ డెమోక్రసీ' ద్వారా హింసాత్మక అస్థిరత ప్రయత్నాలను నిర్వహించింది. గత వారం న్యూయార్క్ టైమ్స్ పత్రికలో 'బల ప్రయోగాన్ని సమర్థించే సమూహం మరియా కొరినా నేతృత్వంలో ఉంది' అని రాస్తూ, ఈమె సలహాదారుల్లో ఒకరైన పెడ్రో తాను ట్రంప్ పాలనతో సమన్వయం చేసుకొంటానని, అందుకుగానూ అధికారం వచ్చిన తర్వాత 100 గంటల ప్రణాళిక సిద్ధంగా ఉందని చెప్పాడు. అంతర్జాతీయ మిత్ర దేశాల భాగస్వామ్య మద్దతు ఈ ప్రణాళికకు ఉందని చెప్పాడు. అంటే ఆ 100 గంటలు 1973లో చిలీలో, 1976లో అర్జెంటీనాలో తిరుగుబాట్ల తర్వాత జరిగిన వాటిలాగే రక్తపాతంగా ఉంటాయని సోషలిస్టు వెబ్‌సైట్ రాసింది.

ఇటీవల ఫ్రాక్స్ న్యూస్‌లో కరేబియన్‌లో కొనసాగుతున్న అమెరికా సైనిక విస్తరణను మాచాడో సమర్థిస్తూ, వెనుజులా అధ్యక్షుడు మదురో మాదకద్రవ్యాల కార్టెల్స్ కోసం పని చేస్తున్నట్లు ఆధారాలు చూపకుండా, నిందితులుగా ఉన్న మత్స్యకారులపై జరిపిన హత్యాకాండను మరియాకొరినా సమర్థించింది. దక్షిణ కరేబియన్‌లో 5 చిన్న నౌకలను పెంటగాన్ ముంచివేసింది. అదే సమయంలో వెనుజులా ఆక్రమణకు 4,500 సైనికుల్ని, నావికాదళాన్ని, యుద్ధ విమానాల్ని అమెరికా పంపింది. 1989 లో పనామాపై జరిపిన దాడి తర్వాత ప్రస్తుతం అతిపెద్ద సైనిక సేకరణ మదురో ప్రభుత్వాన్ని కూల్చటానికి సిద్ధంగా ఉంది. దీనికి అనుకూలంగా మదురోను నియంతగా, మాదక ద్రవ్యాల సప్లైదారునిగా చిత్రీకరించి, ప్రతిపక్ష నేత మచాడోకు నోబెల్ శాంతి బహుమతి ఇప్పించటం ద్వారా అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వ స్థాపనకు రంగం సిద్ధం అవుతోందని అర్థమవుతోంది. నోబెల్ బహుమతికి స్పందనగా 'మనం విజయం అంచున ఉన్నాము. ఇకపై అధ్యక్షుడు ట్రంప్‌పై ఆధారపడదాము' అని చేసిన ప్రకటనతో తిరుగుబాటు స్పష్టంగా కనబడుతోంది.



అమెరికా వలస విధానాల వల్ల అదృశ్యమైన తమ పిల్లల కోసం వెనుజులా తల్లులు వెతుకుతుండగా, వలస వచ్చిన పిల్లలను బోనులో బంధించి ఐసీఈ పర్యవేక్షణలో కుటుంబాలను ముక్కలు చేసే ట్రంప్ నిర్ణయాలను 'నిర్ణయాత్మక చర్యలు'గా మరియా కరోనా ప్రశంసించింది. మచాడో శాంతికి లేదా పురోగతికి ఎంతమాత్రం చిహ్నం కాదు. ఆమెను ప్రపంచంలోని ఫాసిజం, జియోనిజం, నయా ఉదారవాదాల మధ్య భాగస్వామిగా చూడాలి. ఇది ప్రజాస్వామ్య, శాంతి భాషలో ఆధిపత్యాన్ని సమర్థించే అక్షంగా చూడాలి. వెనుజులాలో ఈమె కూటమి లక్ష్యం తిరుగుబాటు, ఆంక్షలు, ప్రైవేటీకరణ.

స్వదేశంలో పిల్లలు ఆకలితో అలమటిస్తుండగా, విదేశాలలో వెనిజులా వనరులను దోచుకొంటున్న అమెరికా మద్దతుతో నడిచే 'తాత్కాలిక ప్రభుత్వం' అని పిలిచే కీలుబొమ్మ ప్రభుత్వ ప్రదర్శనను ఆమె చేస్తుంది. ఇప్పుడు ఆమె వెనుజులాలోని చమురు నిక్షేపాలను, నీరు, మౌలిక సదుపాయాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని కోరుకొంటుంది. 1990వ దశకంలో లాటిన్ అమెరికాను దుఃఖ ప్రయోగశాలగా మార్చిన విధానం ఇదే. ఈమె కోరుకొనే ఆర్థిక ఆంక్షలతో మూల్యం చెల్లించేది కార్మికులు, కర్షకులు, పేదలు, రోగులు మాత్రమే.


మచాడో హింస రాజకీయాలకు నిదర్శనంగా, ఆమె విదేశీ జోక్యానికి పిలుపునిచ్చి ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు సాయా న్ని అర్థించింది. ''స్వేచ్ఛ'' అనే పేరుతో వెనుజులాపై గాజా తరహా గా బాంబుల వర్షం కురిపించమని విజ్ఞప్తి చేసింది. గాజాలో దీని అర్థం జాతి నిర్మూలన, ఒక వర్గ ప్రజలను అంతం చేయటం.

'ఈ మధ్య సంవత్సరాల్లో నోబెల్ శాంతి బహుమతి లెబనాన్‌లో సబ్రా, పాటీల ఊచకోతలకు కారణమైన ఉగ్రవాది మాజీ ఇజ్రాయెల్ ప్రధాని మెనాబెమ్ బిగిన్‌కు, మయన్మార్‌లో రోహింగ్యా మైనారిటీలపై జాతి నిర్మూలనా హింసకు కారణమైన ఆంగ్‌సాన్ సూకీ వంటి సామూహిక హంతకులకు, నేరస్థులకు వెళ్లింది,' అని సోషలిస్టు వెబ్‌సైట్ పేర్కొంది. 2009లో ఆఫ్ఘనిస్థాన్‌లో సైనిక దాడి ప్రారంభ దశలో డ్రోన్ల దాడులు జరుగుతున్న సందర్భంగా బరక్ ఒబామా ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. అప్పుడు, ఇప్పుడు కూడా ఈ బహుమతి శాంతి నెకొల్పే వారికి ప్రోత్సాహంగా కా కుండా, సామ్రాజ్యవాదాన్ని ఇష్టపడుతూ, వారికి అభిషేకం చేస్తూ, యుద్ధాన్ని చట్టబద్ధం చేసేవారికి ఒక సాధనంగా ఈ పురస్కారం ఉపయోగపడుతుందని అభ్యుదయ ఆన్‌లైన్ పత్రికలు రాస్తున్నాయి. శిధిలాల నుంచి మృతదేహాలను తవ్వుతున్న పాలస్తీనియన్ వైద్యులు, సత్యాన్ని ప్రపంచానికి అందించే ప్రయత్నంలో భాగం గా ప్రాణాల్ని పణంగా పెట్టిన జర్నలిస్టులు, గాజా ముట్టడి బద్దలు కొట్టి, ఆకలితో ఉన్న పిల్లలకు సహాయం అందించటానికి పోటెల్లా పడవల సముదాయంలోని మానవతావాదులే అసలైన శాంతి కాముకులు. నోబెల్ నిజంగా నోబెల్‌గా వ్యవహరించాలంటే ఈ యోధులకు శాంతి బహుమతి ఇవ్వాలి. నోబెల్ ఫౌండేషన్ శాంతి బహుమతి ఇవ్వకపోయినా ప్రజల గుండెల్లో ఎల్లవేళ లా వీరందరూ శాంతిదూతలుగా చిరకాలం నిలుస్తారు.

## ఏకరూప ప్రమాణాలు..నాణ్యత కొలమానాలు

ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి సామాజిక అసమతుల్యతకు పరిష్కారం, సుస్థిరమైన ఆర్థిక ప్రగతి సాధనకు, వాతావరణ మార్పుల రేటును తగ్గించడానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సహకారంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలు ఉపయోగపడుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ప్రధాన అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాల ప్రమాణాలను నిర్ణయించుకుంటూ, అంతర్జాతీయంగా ప్రమాణాలను ఒకే రీతిలో అమలు చేయడానికి, ప్రమాణాల ప్రాధాన్యతను అవగాహన పరచుకోవడానికి ప్రతి ఏట 14 అక్టోబర్ రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవం (వరల్డ్ స్టాండర్డ్స్‌డే) నిర్వహించడం ఆనవాయితీగా మారిం ది. 14 అక్టోబర్ 1946 రోజున లండన్ నగరంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రామాణిక సంస్థ (ఇంటర్నేషనల్ స్టాండరడ్స్ ఆర్గనైజేషన్) ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భానికి గుర్తుగా 14 అక్టోబర్ రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని 1970 నుంచి జరుపుకుంటున్నాం.




**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ స్థాపన :**

ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్య దేశాలు ఉన్నాయి. 1947లో భారత్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చట్టాన్ని ఆమోదించి దానిని శాసనపరమైన సంస్థగా మార్చి ఐఎస్ఐ ముద్రను ప్రకటించారు. ఈ సంస్థ మొదటి సారి మన జాతీయ పతాకం పొడవు, వెడల్పులను నిర్ణయించారు. అదే క్రమంలో మొదటిసారి వస్త్రాలు, ఇంజనీరింగ్‌లకు రెండు వేర్వేరు విభాగాలను ఏర్పాటు చేశారు.

ప్రపంచ ప్రమాణాల దినోత్సవం వేదికగా ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వారిని స్మరించుకోవడం జరుగుతుంది. అంతర్జాతీయ వాణిజ్యం, భద్రత, జీవన నాణ్యతను పెంచడంలో ప్రామాణికరణ విశేష పాత్రను పోషిస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ప్రమాణాలు కీలక పాత్రను పోషిస్తున్నాయి. ఆరోగ్య సంరక్షణ నుంచి సాంకేతికత వరకు అన్నిరంగాల్లో ఉత్పత్తులు, సేవలలో భద్రత, విశ్వసనీయత, నాణ్యత సమస్యలను ప్రభావవంతమైన ప్రమాణాలతో పరిష్కరించడం జరుగుతుంది. కొన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని వేరు వేరు తేదీల్లో నిర్వహిస్తున్నాయి.

కొలతలు, సాంకేతికతలో ఏకరూపతను సులభతరం చేయడంలో ప్రమాణాలు ఉపయోగపడతున్నాయి.

**(14 అక్టోబర్ ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా)**

## ఓటు చోరీపై సంతకాలు సేకరణ

ప్రజాపక్షం/కల్లూరు : కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాల మేరకు ఇంటింటికి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మోదీ సర్కార్ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పిస్తోందని, ఈ ఓట్ చోరీ ఉద్యమంతో దేశ ప్రజలు మరింత చైతన్య వంతులుగా మారుతారని చెప్పారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరవడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దొంగ మార్గంలో కేంద్రంలో బిజెపి పార్టీ ఏర్పాటు చేస్తుందని జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియపరుస్తూ వారి అభిప్రాయాలను సంతకాలతో సేకరించటం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు తెలుపుతున్నారు. మండల పరిధిలోని కల్లూరు మున్సిపాలిటీ తో పాటు చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, లింగాల, చెన్నూరు ,ఎర్రబోయినపల్లి బత్తులపల్లి, ముచ్చవరం, పాయపూరు, లక్ష్మీపురం తదితర గ్రామాలలో ఓటు చోరీపై ఇంటింటి సంతకాలు సేకరణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతుంది.

## కిన్నెరసానికి వరద
## రెండు గేట్లు ఎత్తిన అధికారులు



ప్రజాపక్షం/పాల్వంచ : ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు కిన్నెరసాని ప్రాజెక్టులోకి భారీగా వరద వస్తున్నది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 407 అడుగులకు గాను ప్రస్తుతం 406.60 అడుగులకు చేరుకొన్నది. ఇన్‌ఫ్లో 19000 క్యూసెక్కులు. దీనితో ప్రాజెక్టు అధికారులు 5, 6 గేట్లను సుమారు ఐదు ఫీట్లు మేరకు ఎత్తి 19000 వేయిల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కిన్నెర పరీవాహక ప్రాంత రైతాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన




ప్రజాపక్షం/కరకగూడెం : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం సహకారంతో సికింద్రాబాద్ వారిచే పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో డాక్టర్ జి.సంజీవరావు పాల్గొని 250 మందిని కంటి పరీక్షలు చేయగా అందులో 60 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డా.సంజీవరావు మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప నిర్ణయమని, ప్రజల నుండి మంచి విశేష స్పందన ఉందన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులను, సంయుక్త సంస్థ వారిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు డా. ఎస్ఎల్ కాంతారావు, రాజిరెడ్డి, ఆదినారాయణ, సూర్యనారాయణ, గ్రామస్తులు గొగ్గల నారాయణ, ఈసం సమ్మయ్య, ఈసం సత్యం, కొమరం లక్ష్మీనర్సు, జోగ దూలయ్య, రామకృష్ణ, మారుతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధితులకు పరామర్శ



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురంమున్సిపాలిటీ పరిధి వరంగల్ క్రాస్‌రోడ్డులోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన యాకయ్య, లక్ష్మి పతి ఇండ్లపై ఆదివారం అర్ధరాత్రి పిడుగులు పడ్డాయి. ఓ ఇంటి పిల్లర్‌తో పాటు నూతనంగా నిర్మాణంలోని మరో ఇంటిపై పడ్డాయి. ప్రమాదవశాత్తూ ఎటువంటి ప్రాణం నష్టమైతే జరగలేదు. కానీ పిడుగు పడిన ప్రాంతాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సోమవారం స్థానికి సిపిఐ ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నివాసితులతో మాట్లాడారు...అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అలాగే విద్యుత్ శాఖ ఏఈ జిల్లా ప్రభాకర్‌రావుకు సమస్యను విన్నవించారు. ఇతర ప్రాంతాల్లో పిడుగుపాటుతో ట్రాన్స్‌ఫార్మర్లు ట్రిప్ అయ్యి ఇండ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. వాటిని మరమ్మత్తులు చేసి ప్రజలకు సరఫరాను పునఃరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, 28వ డివిజన్ కార్యదర్శి లగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐపై దాడి నిందితుడిని శిక్షించాలి



ప్రజాపక్షం/పాల్వంచ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ డిమాండ్ చేశారు. సంఘం వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ముట్టడి చేశారు. నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దళితుడైన సిజెఐ బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడి భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా అభివర్ణించారు. యావత్తు దళిత సమాజంపై జరిగిన పాశవిక దాడి అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మచ్చ ఏడుకొండలు, సీనియర్ నాయకులు కొత్తపల్లి సోమయ్య, చెంపంగి రమణయ్య, నల్లగట్ల వెంకన్న, కొము హుస్సేన్, వేల్పుల సూర్యవాణి,తెల్లం సమ్మక్క, దాసరి సారథి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుడికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/వైరా : వైరా మండల నారపనేనిపల్లి గ్రామానికి చెందిన దాచాపురం ఆటో యూనియన్ అడ్డా ఎఐటియుసి యూనియన్ సభ్యులు మొగునూరి రాజు వారం రోజులు క్రితం తన పొలం వద్దకు వెళ్లి పరిశీలిస్తున్న సమయంలో కళ్లు తిరిగి పడిపోవడంతో గాయపడ్డాడు. వెంటనే ఖమ్మం ప్రైవేటు హాస్పిటల్‌కి తీసుకొని వెళ్లి తలకు సర్జరీ చేయించి, ఇంటికి వచ్చిన సందర్భంగా యూనియన్ నాయకులు సోమవారం నారపనేనిపల్లి గ్రామం వెళ్లి మొగునూరు రాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం యూనియన్ తరపున కొంత ఆర్థిక సహాయం అందించి పరామర్శించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు యామాల గోపాలరావుతో పాటు యూనియన్ అధ్యక్షులు అక్కిశెట్టి రామకృష్ణ, సభ్యులు రాంబాబు, ముత్తయ్య, ఆంధ్రం సత్యంరెడ్డి, కృష్ణ, ఏలియా, తిరుపతయ్య, సైదులు, మునేను, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఆదర్శ నగరంగా ఖమ్మం : కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరాన్ని మెరుగైన పారిశుధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం మున్సిపాల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ఆయన నగరంలో పర్యటించారు. ప్రధానరహదారులు, పార్కులు, మయూరి సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, ఇల్లెందు క్రాస్ రోడ్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. చెత్తసేకరించే మున్సిపాల్ కార్మికులు, జవాన్‌లతో వారు ముచ్చటించారు. సైడ్‌డ్రైన్లను శుభ్రంచేయాలని, రోడ్ల వెంట చెత్త కుప్పలను తొలగించడంతో పాటు రోడ్లపై పేరుకుపోయిన మట్టికుప్పలను తొలగించాలన్నారు. డివైడర్లపై మొక్కలకు నీరుపోస్తూ సంరక్షించాలన్నారు. నగరంలో ప్రణాళికతో పదిరోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు, జవాన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# టెక్నాలజీకి అనుగుణంగా సిద్ధంకావాలి

మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఎటిసి) ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎటిసిను ఆయన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీసు కమిషనర్ సునిల్‌దత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పొందాలంటే ఉన్న కోర్సులకు ప్రత్యామ్నాయంగా నైపుణ్య కోర్సులను రూపొందించి ఈ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. రాబోయో కాలంలో ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఎటిసిలో కోర్సులు రూపొందించి పొందపరచడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సిద్ధం కావాలన్నారు. ఈఆధునిక సాంకేంతిక కేంద్రంలో అందించే కోర్సులను విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. నిర్వీర్యం అయిపోతున్న ఐటిఐలు యువతకు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తీర్చిదిదిందన్నారు. స్కిల్ డవలప్ మెంట్‌కు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. యువత ఉపాధికోసం చూడకుండా నైపుణ్యం పెంచుకుంటే పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు అత్యధిక వేతనాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తాయని చెప్పారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయని దీనికి వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోలేకపోవడమే కారణమని తెలిపారు. ఫలితంగా బిటెక్ పూర్తి చేసిన ఉపాధి లేక మిగిలిపోతున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతకు నైపుణ్యం అందించాలనే లక్ష్యంతో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో నాలుగు ఏటిసి సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తుమ్మల అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కంటే మెరుగైన కోర్సులు ఈ ఎటిసి సెంటర్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని యువత భవిష్యతు తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్‌ఇయర్ పాండ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని ఇక్కడి ఎటిసిలో రోబోటిక్ పూర్తి చేసిన విద్యార్థులకు సదరు పరిశ్రమలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రానిక్ వాహనాలను ఎక్కువగా ప్రోత్సహిస్తోందని వాటి నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి ప్రత్యేక కోర్సు ఇక్కడి ఎటిసిలో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపాల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ ఎస్ఇ శ్రీనివాసచారి, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబు, ఆర్‌డిఓ నర్సింహారావు, కార్మికశాఖ సహాయ కమిషనర్ కృష్ణవేణి, కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

వివరాలు వెల్లడించిన ఎస్‌పి రోహిత్ రాజ్



ప్రజాపక్షం/సుజాతనగర్ : నిషేధిత గంజాయిని అమ్మిన కొన్నా, రవాణా జరిగినా, పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజ్ హెచ్చరించారు. సోమవారం సుజాతనగర్ మండలంలోని పోలీస్‌స్టేషన్లో విలేకరుల సమావేశంలో నిషేధిత గంజాయి పట్టుబడిన వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర, కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్‌లో గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ఖమ్మం మీదుగా రాజస్థాన్‌లోని జైపూర్‌కి రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులు సుజాతనగర్ ఎస్ఐ ఎం.రమాదేవి తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామంలో ఉన్న అన్నపూర్ణ బేకరీ వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టగా కెఏ 38 ఏ 6754 నెంబర్ గల ఒక అశోక్ లేలాండ్ కంటైనర్ కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా తనిఖీ చేశారు. అందులో సుమారుగా 96 ప్రభుత్వ నిషేధిత గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. సుమారు రూ.రెండున్నర కోట్ల రూపాయలు విలువ గల 499 కేజీల గంజాయి, రెండు కీ ప్యాడ్ మొబైల్ ఫోన్స్ కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన సిసిఎస్ సిఐ రమాకాంత్. ఎస్ఐలు ప్రవీణ్ రామారావు, వారి సిబ్బందిని, సుజాతనగర్ ఎస్ఐ ఎం.రమాదేవి వారి సిబ్బందిని, ఈ కేసు విచారణ అధికారి సిఐ రాయల వెంకటేశ్వర్లు, కేసు పర్యవేక్షణ అధికారి డిఎస్‌పి అబ్దుల్ రెహమాన్ ను ఎస్‌పి పత్యేకంగా అభినందించారు.

## నిబద్ధతగల కమ్యూనిస్టు మనోహర్‌రావు



ప్రజాపక్షం/చింతకాని : సిపిఐ సీనియర్ నాయకులు మందా మనోహర్ రావు చనిపోయేవరకు నిబద్ధత గల కమ్యూనిస్టుగా బతికాడని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పేర్కొన్నారు. నాగిలిగొండ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మందా మనోహర్‌రావు(70) ఆదివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోమవారం నాగిలిగొండ చేరుకొని మనోహర్‌రావు మృతదేహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లికార్జున్‌రావు, మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు వేముల జానకిరాములు, పదిమల వెంకటనర్సయ్య, శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, కోమట్లగూడెం శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి, పంది శేఖర్, షేక్ జానీ, చాట్ల మొరాజీ, బాబు, కొమ్ము ఫిలిఫ్, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, అరికొట్ల భాస్కర్, పుల్లయ్య, శ్రీను, చాట్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## నాసిరకంగా సైడ్ డ్రైన్ పనులు


చోద్యం చూస్తున్న అధికారులు, పర్యవేక్షణ కరువు..

సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్



ప్రజాపక్షం/మణుగూరు : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు నాసిరకంగా, అధికారుల పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా చేస్తున్నారని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ఆరోపించారు. సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, స్థానిక సిపిఐ నాయకులు ఎస్వీ నాయుడు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్ సోమవారం గ్రామంలో పర్యటించి సైడ్ డ్రైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా శివలింగాపురంలో సైడ్ డ్రైన్ నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. ప్రారంభం చేసి, నెల గడవక ముందే, పనులు కొనసాగుతుండగానే, ఆదివారం వర్షానికి సైడ్ ట్రైన్ కొంత కుప్పకూలిపోయిందన్నారు. లక్షల రూపాయల ప్రజా ధనాన్ని, దుర్వినియోగం చేస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా కాంట్రాక్టర్‌లు ఇష్టమొచ్చినట్లు పనులు చేస్తున్నారన్నారు. అధికారులు పర్యవేక్షణలో పనులు కొనసాగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్ కార్యవర్గ సభ్యులు ఎస్.వి నాయుడు, ఆధర్ల రాములు, ప్రవీణ్, రంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై
## కూనంనేని ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో భాగంగా మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధి పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోనికి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం వేపలగడ్డ గ్రామ సెంటర్‌లో బస్ షెల్టర్ నిర్మాణానికి రూ.1లక్ష మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తెస్తామని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గం లో ప్రజలకు కావాల్సిన అవసరాలను గుర్తించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తెస్తామని తెలిపారు.

## ఇసుక లారీలతో ధ్వంసమవుతున్న రోడ్లు

మరమ్మతులు చేపట్టాలని

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి డిమాండ్




ప్రజాపక్షం/చర్ల : భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా సాగుతున్న అక్రమ ఇసుక దందాను అరకట్టాలని, ఇసుక లారీల వల్ల ధ్వంసమైన ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి నూపా పోతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్లు అత్యాశతో మితిమీరిన ఇసుకను తోడుతూ చట్ట విరుద్ధంగా పది టన్నుల వరకు ఓవర్ లోడింగ్‌తో లారీలలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, ఓవర్ లోడింగ్ కారణంగా ప్రధాన రహదారులన్నీ పూర్తిగా ధ్వంసమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్ల ద్వారా పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కోర్టు స్టే నిలిచిపోయాయని, అయినప్పటికీ ప్రాజెక్టు పేరుతో పూడిక తీత పేరుతో మైనింగ్ అధికారులు చర్ల మండలంలో ఇసుక తవ్వకాలకు వారి ఇష్టాను సారంగా అనుమతులు ఇచ్చారని, మండలంలోని కుదునూరు నుండి సుబ్బంపేట వరకు ఆరు ర్యాంపు నడుపుతున్నారని, వీటిలో ప్రతీ ర్యాంపు నుండి సుమారు 10 లక్షల క్యూబిక్ మీటర్ల తోడుకునేందుకు ఇరు రాష్ట్రాలకు చెందిన కాంట్రాక్టర్లు అడ్డగోలు తోలకాలు తోలుతూ రహదార్లను ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై సాధారణ పౌరులు, ద్విచక్రవాహనాలు తిరిగే పరిస్థితి లేదన్నారు. బడి పిల్లలు స్కూల్‌కు వెళ్లాలన్నా కూడా దుమ్ము ధూళీ కారణంగా తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. చట్ట విరుద్ధంగా సహజ వనరులు దోచుకుంటున్న కాంట్రాక్టర్లు అధిక సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రశ్నించే వారిపై కాంట్రాక్టర్లు దాడి చేస్తున్నారని, ఇప్పటికయిన అధికారులు జోక్యం చేసుకొని ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అధికారులు చర్యలు చేపట్ట ధ్వంసమయిన రహదారులకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని, లేదంటే ఆందోళనలు తప్పవని కల్లూరి హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల సహాయ కార్యదర్శి కోటి ముత్యాల రావు, చల్లా లక్ష్మినారాయణ, తిరుపతి రావు, పాలంచ రామారావు, నానిపెల్లి భద్రం, ఆదిలక్ష్మి , పాలెం సత్యనారాయణ, మల్లం నాగేశ్వరరావు, కోడిరెక్కల రాజారావు, ఆంధ్రు వామనరావు, ఉప్పులూరి నాగరాజు, కట్టం చిట్టెమ్మ, రాము, శంకర్, రామారావు, రాజు, వెంకటేశ్వర్లు, రవి, నానాజీ, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతు పరేషాన్

దిగుబడి లేదు.. పెట్టుబడి మాయం

సాధారణం కంటే అధిక వర్షపాతం



**రైతన్నలపై ప్రకృతి కన్నెర్రజేసింది. కలిసిరాని కాలంతో రైతులు దీగాలు పడుతున్నారు. ప్రధానంగా పత్తి రైతు పరిస్థితి సంక్షోబంలో కూరుకుపోయింది. అధిక వర్షాలతో పత్తి దిగుబడి పూర్తిగా పడిపోయింది. ఎకరాకు మహా అంటే 4,6 క్వింటాళ్లు చేతికందడం కూడా గగనమే. ఎకరాకు రూ.50 వేల నుండి రూ.60 వేల పెట్టుబడి పెట్టినప్పటికీ సగం పైసలు కూడా చేదికందే పరిస్థితి లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.**

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పత్తిపంట వేసిన రైతుల పరిస్థితి ఈఏడాది అగమ్య గోచరంగా మారింది. తీవ్ర వర్షాలతో వేసిన పత్తి చేలు దిగుబడి ఇవ్వకపోవడంతో పెట్టుబడి కూడా చేతికొచ్చేలా లేదు. జిల్లా వ్యాప్తంగా వాస్తవానికి పత్తికి అనుకూలమైన భూమి 2.50 లక్షల ఎకరాలు ఉండగా, పంటల ప్రణాళిక ప్రకారం 2.10 లక్షల పత్తి సాగు చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. తొలిరోజుల నుండి అధిక వర్షాల కారణంగా వాతావరణం సాగుకు అనుకూలించలేదు. అయినప్పటికీ అదును దాటుతుందని భావించిన రైతన్నలు 1.60 లక్షల ఎకరాల్లో పత్తిపంట సాగు చేసారు. విత్తు విత్తినది మొదలు అకాల వర్షాలు ముంచెత్తాయి. పత్తిచేలలో నేలలు తరబడి నీళ్లు నిల్వ ఉన్నాయి. కొన్నిచోట్ల పత్తి మొక్కలు ఏపుగా పెరిగినప్పటికీ పూత, పిందె కాన రావడం లేదు. మరో పక్క చీడపీడలు. ఆకు తెగుళ్లు పట్టి పీడిస్తున్నాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. వాస్తవానికి ఇప్పటి వరకు 54.01మిల్లీమీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా, 104.06 మిల్లీ మీటర్ల వానలు కురిసాయి. దీంతో సాధరణంగా కంటే 28.01 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రతీ ఎటా ఎకరాకు సుమారు 10 నుండి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చేది. కానీ ఈ సారి 4 నుండి 6 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. దుక్కులు దున్ని విత్తన నాటి నుండి ఎరువులు, పురుగు మందులు, కలుపు, పత్తి తీతల వరకు ఎకరాకు రూ.50 నుండి 60వేల వరకు పెట్టుబడి అవుతుంది. ఈ సారి పెట్టిన పెట్టుబడిలో సగం కూడా చేతికందడం కష్టమే. ఆరుగాలం కష్టించి పనిచేసినా పంటలు చేతికందే అవకాశం లేదని రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం కల్పించుకుని తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## చెరువులు భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలోని పెద్ద చెరువు తూమును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. పర్వతగిరి మండలంలోని అన్నారం పెద్ద చెరువు ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము పూర్తిగా మూసుక పోయి, వెనుక ఉన్న పంట పొలాలకు నీరు మునుగుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నీటి పారుదల శాఖాధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికీ 80 ఫిర్యాదులు



**ప్రజాపక్షం /వరంగల్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హౌ సింగ్ పిడి గణపతి, ఆ ర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూఓ, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి పోరాటాల వల్లే టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తింపు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఏఐటియుసి పోరాటాల వల్లే టైం స్కేల్ ఉద్యోగులుగా పదోన్నతి సాధించడం జరిగిందని జెవిఆర్ హెచ్ఆర్ఎస్ ఉద్యానవన కేంద్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరాములు, ఇమామ్ అన్నారు. మల్యాల ఉద్యానవన కేంద్రంలో నూతన కమిటి ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా బి.అజయ్‌సారథిరెడ్డి, గౌరవ సలహాదారుగా రేషపల్లి నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బానోత్ లింగ్యనాయక్, ఉపాధ్యక్షులుగా వెలుగు శ్రావణ్, నిదానపల్లి ఎల్లయ్య, ఎస్‌కె హుస్సేన్,సహాయ కార్యదర్శులుగా చింతకాయల వెంకన్న, లచ్చమ్మ, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌కె మహబూబి, దాసరి యాకమ్మ, బల్లెం సూర్య, కోశాధికారిగా కన్నెబోయిన ఐలమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు శ్రీరాములు, ఇమామ్ మాట్లాడుతూ నాడు ఎఐటియుసి నేత అజయ్‌సారథిరెడ్డి ఆధ్వర్యంలో దశల వారీ పోరాటలాలు చేసి టైం స్కేల్ ఉద్యోగులుగా పదోన్నతి సాధించామని, సుమారు 72రోజులు దీక్షలు, చలో హైద్రాబాద్ మూడు రోజుల పాటు యూనివర్సిటీలో ఉండి పోరాటాలు నిర్వహించిగత ముఖ్యమంత్రుల దృష్టికి, ఇతర మంత్రుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి టైం స్కేల్ ఉద్యోగులుగా సాధించినట్లు వారు తెలిపారు. రానున్న రోజుల్లో టైం స్కేల్ ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి ఈనెల 16,17న ఆందోళనలు, అక్టోబర్ 24న ఛలో సిద్దిపేట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తమ ఎన్నికకు కృషి చేసిన అజయ్‌సారథిరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సుధాకర్‌కు సిపిఐ, ఎస్‌టియు నాయకుల పరామర్శ





**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టియుడబ్ల్యుజె హన్మకొండ జిల్లా జనరల్ సెక్రటరీ, ప్రజాపక్షం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ తోట సుధాకర్ తల్లి తోట వెంకటమ్మ ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందగా పలువురు సిపిఐ, ఎస్‌టియు, అయిప్సో నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట వెంకటమ్మ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరారు. సుధాకర్ సోదరులను, కుటుంబాన్ని పరామర్శించి వారి మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపిరెడ్డి సుధాకర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు దానం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, అయిప్సో జిల్లా నాయకులు డాక్టర్ రాజ్ సిద్దార్థ, నేదునూరి శ్రీహరి,పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## అంగన్‌వాడీ టీచర్ మాధవి మృతిపట్ల విచారణ జరిపించాలి

### ఎఐటియుసి, అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్ల నిరసన



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ 36వ వార్డు కృష్ణా కాలనీ కట్టెలమండి అంగన్‌వాడీ టీచర్ బానోత్ మాధవి అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని మృతిచెందిన సంఘటనపై సమగ్రన విచారణ జరిపించాలని సోమవారం ఎఐటియుసి, సిఐటియు అంగన్‌వాడీల ఆధ్వర్యంలో స్థానిక పోస్టుమార్టం దగ్గర నిరసన ఆందోళన నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బిమురళి నాయక్ పోస్ట్‌మార్టం వద్ద మాధవి మృతదేహాన్ని సందర్శించి టౌన్ సిఐ మహేందర్ రెడ్డికి మాధవి మృతిపై సమగ్ర విచారణ జరపాలని చెప్పారు. అలాగే మాధవి మృతదేహాన్ని మాజీ ఎంపి మాలోత్ కవిత సందర్శించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన ఉద్దేశించి ఆయా, అంగన్‌వాడీల సంఘ నేతలు బిందు సులోచన, ఎల్లారీశ్వరి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ అనుమాన పదాస్థితిలో మరణించిన అంగన్వాడీ టీచర్ మాధవి మృతి పై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు అండగా ఉండాలని రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెలుగు శ్రావణ్, అంగన్‌వాడీ టీచర్లు సౌమ్యశ్రీ, పద్మ, మెహముద రజియా, వరలక్ష్మి, సరిత, ఆండాలు, అనురాధ, ఉపేంద్ర, సుజాత, కనక లక్ష్మి, మెతుకు కుమార్, బాలు, మాధవిసోదరుడు బానోత్ ప్రవీణ్, సోదరి కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళనలో పాల్గొన్నారు.

## అధికారులు అనుమతి లేకుండా సెలవు పెట్టరాదు : కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. లెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు రూ.251 కోట్లు

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** అశేష భక్తుల కోంగు బంగారం శ్రీసమ్మక్క సారలమ్మ అలయాభివృద్ధికి ప్రభుత్వం రూ.251 కోట్ల ఖర్చు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంకు హెలికాప్టర్ లో 12గంటల 54నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులకీ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ఎస్‌సి శబరిష్ ఐటిడిఎ పి ఓ చిత్రా మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా మంత్రి పొంగులెటి శ్రీనివాస్ రెడ్డి మేడారంలో శ్రీసమ్మక్క సారలమ్మ అలయ అభివృద్ధి పనులను పరిశిలించి పలు సూచనలు చేశారు అనంతరం మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ను దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24గంటుల మూడు షిష్టుల్లో పనిచేసి నిర్ణిత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ప్రకిత ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ అలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులెటి శ్రీనివాస్‌రెడ్డికీ అందించడం జరిగిందిని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్‌చార్జి మంత్రి అమ్మవార్లపై ఉన్న భక్తీతో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మవార్ల దర్శనం జరగలాని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలు మూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశ్యంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్‌చార్జి మంత్రికీ ప్రత్యేకంగా దన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతు వస్తుందని అభివృద్ధి పనులు అత్యంత వేగాంగా నాణ్యతతో పాటించాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం అదే విధంగా జాతర పనుల నిర్వహణ చేయ్యవలిసి ఉంటుందని సూచించారు. గద్దెల విస్తరణలో భాగంగా గ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లెదని పెర్కొన్నారు. గతంలో అధికారుల దూరదృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలో నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురువుతున్న ద్రుష్ట్యి అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావ్రతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతన నిర్మాణ కేవలం 45 రోజులలో పూర్తి చేయాడం జరిగిందిని అదేవిదంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగాంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం విలేకరుల సమవేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో అసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు మహ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్దరణ అభివ్రద్ధి పనులు 90 రోజులలో పూర్తి చేయాలని ప్రత్యేక ప్రణాళిక ను సిద్ధం చేశామని మేడారం అభివ్రద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్‌చార్జి స్థానిక మంత్రి జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. ఈ సమ్మక్క సారలమ్మ మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఓక సారి జరిపే జాతర కాకుండా నిరంతర భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయెజానాల అవసరాల దృష్టిలో వుంచుకోని గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101కోట్లు రూపాయల నిధలను ప్రభుత్వం మంజురు చేసిందని మరో 71 కోట్ల రూపాయలు కోసం పనుల కోసం టెండర్లను పిలిచామని సూచిం చారు 2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహజాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి శబరిష్, ఐటిడిఎ పి ఓ చిత్రా మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కీషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్దానిక సంస్థలు సంపత్ రావు , రేగ కళ్యాణి, ఆర్‌డిఒ వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

## స్విస్ పార్లమెంటేరియన్లతో హైటీ మీటింగ్‌లో ఎంపి కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** న్యూ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో స్విట్జర్లాండ్ పార్లమెంటేరియన్ల ప్రతినిధి బృందంతో నిర్వహించిన హై టీ మీటింగ్‌లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. భారత్‌టిబెట్ సమన్వయ కార్యాలయం ఆధ్వర్యంలో, జెనీవా (స్విట్జర్లాండ్)లోని టిబెట్ బ్యూరో తరఫున ఈ సమావేశం నిర్వహించబడింది. భారతదేశం, స్విట్జర్లాండ్ మధ్య ద్వైపాక్షిక పార్లమెంటరీ సంబంధాలను బలోపేతం చేయడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడం, పరస్పర అవగాహన, సహకార మార్గాలను పరిశీలించడం లక్ష్యంగా ఈ హైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, శాంతి, అభివృద్ధికి సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశం మరియు స్విట్జర్లాండ్ పార్లమెంటేరియన్లు పరస్పరం అనుభవాలను పంచుకోవడం ద్వారా సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత బలమైన బంధం ఏర్పడుతుందని అన్నారు. స్విస్ ఎంబసి, న్యూ ఢిల్లీలో స్విస్ ఆర్ట్ నైట్ కార్యక్రమంలో కూ డా వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. వివిధ దేశాల పార్లమెంటు సభ్యులు, రాయబారులు,సాంస్కృతిక ప్రతినిధులు హాజరయ్యారు.

## బడుగు బలహీన వర్గాలకు గుండా మల్లేష్ సేవలు చిరస్మరణీయం

### విబికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు




**ప్రజాపక్షం/హనుమకొండ :** అమరజీవి మాజీ శాసనసభ్యులు గుండా మల్లేష్ పీడిత ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువ లేనివని వారి ఆశయాల సాధనకు పునరంకితం కావాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ గుండా మల్లేష్ ఐదో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ చిన్న వయసులోనే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై కార్మిక కర్షక శ్రమజీవుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. పేదలకు భూముల కోసం ఇండ్ల స్థలాల కోసం కార్మికుల వేతనాల పెంపుదల కోసం నిర్బంధాలకు కేసులకు భయపడకుండా అనేక పోరాటాలు చేసినాడని కొనియాడారు.శాసనసభ్యులుగా కష్టజీవుల ప్రయోజానాల కోసం హక్కుల కోసం శాసనసభలో గొంతు విప్పాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల డిమాండ్స్ కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని, బికేయంయు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పేద ప్రజల మన్ననలను పొందారని వారి ఆశయాల సాధనకు పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు కాగలవన్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మ ణ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజం , జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు బిక్షపతి, పసునూరి సునీల్, అంబాల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ కలెక్టరేట్‌లో దారుణం

### మహిళా సిబ్బందిపై అత్యాచార యత్నం




**ప్రజాపక్షం/హనుమకొండ :** హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. కలెక్టరేట్ కార్యాలయంలో పని చేసే ఉద్యోగి తోటి మహిళా సిబ్బందిపై అత్యాచారానికి యత్నించారు. కార్యాలయంలోని ఎస్టాబ్లిష్మెంట్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ అత్యాచార యత్నానికి పాల్పడగా.. బాధితురాలు తప్పించుకొని సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు నిందితుడిపై అట్రాసిటీ కింద కేసు నమోదు చేశారు.కొద్ది రోజుల క్రితమే ఈ ఘటన చోటు చేసుకున్నది. ఈ విషయం తెలియగానే జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సదరు నిందితుడైన ఉద్యోగి ఇర్ఫాన్ సోహెల్ ను సస్పెండ్ చేశారు. నిందితుడు గత కొన్నేళ్లుగా మహిళా సిబ్బందిపై వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సీనియర్ అసిస్టెంట్ గా పని చేసే సాదారణ ఉద్యోగి తన కార్యాలయాన్ని అడ్డాగా మార్చుకుని ఈ అకృత్యాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తన కార్యాలయంలో సొంతగా ఒక క్యాబిన్ ఏర్పాటు చేసుకుని తానే సదరు విభాగానికి అధిపతి గా వ్యవహరిస్తున్నట్లు ఉద్యోగులపై పెత్తనం చెలాయిస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ క్రమంలో ఒక మహిళా ఉద్యోగిని సెలవు రోజు కూడా కార్యాలయంలో పని ఉందని పిలిపించుకుని వేధింపులకు పాల్పడినట్లు చెబుతున్నారు. దీనిపై సదరు మహిళా ఉద్యోగి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తొలుత తీసుకెళ్లగా వారు విచారణ జరిపిస్తామని చెప్పి దాటవేయగా చివరకు కలెక్టర్ దృష్టికి సమస్య వెళ్లడంతో సదరు కామాందుఢిపై చర్యలకు ఉపక్రమించారు. ఈ క్రమంలో మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## పారదర్శకంగా డిసిసి అధ్యక్షుల ఎంపిక

### ఎఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎలాంటి ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని ఎఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, డిసిసి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాల అబ్జర్వర్లుగా అప్సర్ జూ సుపి, సాగరిక రావు, నాగేందర్ రెడ్డి, పిసిసి కోఆర్డినేటర్ సుబ్బారావు, సంజీవ్ ముదిరాజ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా జాన్సన్ అబ్రహం మాట్లాడుతూ.. ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయడం కోసం జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత నిబద్ధత, సామర్థం ఉండేలా ప్రక్రియ చేపడుతున్నామని ఆయన వెల్లడించారు. డిసిసి ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవి దారులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు సీనియర్ నాయకులు అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సంఘటన్ శ్రీజన్ అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంతమందికి మాత్రమే పరిమితం కాకుండా ఎస్‌సి ఎస్‌టి ఒబిసి మైనార్టీల మహిళలు యువత వంటి అన్ని వర్గాలకు నా యకత్వం అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నా రు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చు అని తెలిపారు. ఈనెల 18న డిసిసి జయశంకర్ భూపాలపల్లి సివిక్ సర్వీస్ ఆర్గనైజేషన్ లీడర్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లీడర్స్ భూపాలపల్లి డిస్టిక్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 19న జిల్లా పరిధిలో ఫ్రంటల్ ఆర్గనైజేషన్ లీడర్స్ లెవెల్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎఐసిసికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పిసిసి సభ్యుడు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఆర్టిఏ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, గాదె సమ్మిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భువన సుందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మటేవాడ సురేష్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మాలతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో జలదిగ్బంధంలో గ్రామాలు

### ఉమ్మడి కొత్తగూడ మండలంలో భారీ వర్షాలు

### రాకపోకలకు అంతరాయం







**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు/నెక్కొండ:** మహబూబాబాద్ జిల్లా లో ఆదివారం అర్ధరాత్రి నుంచి కోనసాగుతున్న భారీ వర్షాల వల్ల కొత్తగూడ గంగారం మండలాల్లో జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది.భారీ వర్షానికి కొత్తగూ మండల కేంద్రంలోనీ రాళ్ల తిట్టేవాగు గాదె వాగు బుర్కపల్లి వాగులు పొంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి,లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది. ముఖ్యంగా గ్రామీణ రహదారులు పూర్తిగా నీటిమునిగిపోయాయి. వాగులు పోంగిపోవడంతో ప్రజలు దాన్ని దాటివెళ్లలేని పరిస్థితి ఏర్పాడింది. సమయానుకూలంగా స్పందించిన కొత్తగూడ తహసీల్దార్ కె రాజు ఎస్ఐ రాజు కుమార్ గంగారం ఎస్ఐ రవికుమార్‌లు ప్రజలను అప్రమత్తం చేశారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటకుండా బారికెట్లను ఏర్పాటు చేసి ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు. సహాయక చర్యల కోసం ఎమర్జెన్సీ బృందాలను సిద్దంగా ఉంచారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు వాగులు పోంగిన నీటి ప్రవాహాల దగ్గరికి వెళ్లకూడదు అని అజ్ఞాత మార్గాల్లో ప్రయాణించరాదు. ఎలాంటి అత్యవసర పరిస్థితిల్లో 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని తహసీల్దార్ కె.రాజు ఎస్ఐలు రాజు కుమార్ రవికుమార్‌లు పేర్కొన్నారు. అంతేకాకుండా వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### భారీ వర్షంతో అన్నదాత గుండె కోత


మహబూబాబాద్ జిల్లా గూడూరు కొత్తగూడ గంగారం మండలంలో ఆదివారం అర్థరాత్రి కురిసిన భారీ వర్షానికి మిర్చి మొక్కజోన్న పత్తి పంటలు పాడైపోయి అన్నదాతకు కన్నీరు మిగిల్చాయి. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు కోత్తగూడ గంగారం మండలాలలో ఆదివారం రాత్రి 12 గంటల నుండి ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండలం నుండి మానుకోట వరకు జాతీయ రహదారిపై ఎండ పోసిన జోన్నలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.ముఖ్యంగా భూపతిపేట చెక్ పోస్ట్ వద్ద రోడ్డుపైన ఆరబోసిన మొక్కజోన్న పూర్తిగా తడిసి పోగా రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు.అదేవిధంగా గంగారం మండలంలో భారీ వర్షానికి మొక్కజోన్న పత్తి మిర్చి పంటలు ధ్వంసం కాగా రైతులు చేతికోచ్చిన పంట నేలపాలు అయిందని వాపోతున్నారు.అదేవిధంగా కొత్తగూడ మండలంలో సైతం వర్షం పడితే పంటలు నష్టపోయాయని అన్నారు. మొక్కజోన్న పత్తి మిర్చి పంటలకు భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**నెక్కొండ:** మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పలు గ్రామాలు సోమవారం జల దిగ్భంధంలో చిక్కుకున్నాయి. వెంకటాపురం తోపనపల్లి మధ్య రహదారిపై వర్షపు నీరు ప్రహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మానుకోట, కేసముద్రం, నెక్కొండ నుంచి వరంగల్ వెళ్లే బస్సులు, వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గతంలో ఇదే దారిలో ఆర్టీసీ బస్సు వర్షపు నీటిలో చిక్కుకొని 40 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం గుర్తుకు వస్తోంది. ఆ సమయంలో జిల్లా కలెక్టర్ సత్యశారద, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తక్షణ చర్యలు చేపట్టి వారిని కాపాడారు. ప్రస్తుతం తహసీల్దారు వేముల రాజ్‌కుమార్, ఆర్ఐ హంస నరేందర్, రెవెన్యూ సిబ్బందితో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ఎస్సై మహేందర్ తన సిబ్బందితో ఎవరూ వర్షపు నీటిని దాటకుండా చర్యలు తీసుకుంటున్నారు.అప్పల్‌రావుపేట, గుండ్రపల్లి, చంద్రగొండ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి పలు గ్రామాలు జల దిగ్బంధంలో మగ్గుతున్నాయి.

# క్రీడ

# విండీస్ పోరాటం సరిపోలే..

## క్లీన్‌స్వీప్ దిశగా టీమిండియా




సొంతగడ్డపై చెలరేగిపోతున్న భారత జట్టు సిరీస్ విజయానికి చేరువైంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ తేడాతో వెస్టిండీస్‌ను ఓడించిన టీమిండియా ఢిల్లీ టెస్టులోనూ ప్రత్యర్థిని హడలెత్తిస్తూ గెలుపుబాటలో పయనిస్తోంది. కుల్దీప్ యాదవ్, బుమ్రాల ధాటికి కుప్పకూలిన విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో పోరాడినా స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించగలిగింది. 120 పరుగుల ఛేదనలో యశస్వీ జైస్వాల్ (8) త్వరగానే ఔటైనా.. సాయిసుదర్శన్(30 నాటౌట్), కేఎల్ రాహుల్(25 నాటౌట్) మరో వికెట్ పడనీయలేదు.ఇరువురు అజేయంగా రన్స్ జోడించారు. దాంతో.. నాలుగో రోజు ఆట ముగిసే సరికి 63 రన్స్ చేసింది టీమిండియా. ఇంకా విజయానికి అవసరమైన 58 పరుగులను రేపు తొలి సెషన్‌లోనే కొట్టేసి సిరీస్ క్లీన్‌స్వీప్ చేయడం ఖాయం. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఓటమితో 11 సిరీస్ విజయాల రికార్డును కోల్పోయిన భారత జట్టు మళ్లీ పూర్వవైభవం దిశగా సాగుతోంది. వెస్టిండీస్‌ను తొలి టెస్టులో ఇన్నింగ్స్ తేడాతో చిత్తుగా ఓడించిన టీమిండియా రెండో మ్యాచ్‌లోనూ అదే జోరు చూపించింది. అయితే..తొలి ఇన్నింగ్స్‌తో పోల్చితే.. ఫాలోఆన్ తర్వాత విండీస్ బ్యాటర్ల ఆట కాస్త మెరుగుపడింది. టాపార్డర్‌లో జాన్ క్యాంప్‌బెల్(115), షాయ్ హోప్(105) శతకాలతో చెలరేగి విండీస్‌ను ఆదుకున్నారు. వీరిద్దరి అసమాన పోరాటంతో లంచ్ వరకూ పటిష్ట స్థితిలో ఉన్న విండీస్ ఆ తర్వాత కుదేలైంది. కొత్త బంతి తీసుకున్న తర్వాత సిరాజ్(2–43), కుల్దీప్ యాదవ్(3–104) రెచ్చిపోగా.. టపటపా ఆరు వికెట్లు కోల్పోయింది. చివరి వికెట్ కూడా తీసేసి 300లోపే ఆలౌట్ చేయాలనుకున్న భారత బౌలర్లను జస్టిన్ గ్రీవ్స్ (50 నాటౌట్), జైడన్ సీల్స్ (32) విసిగించారు. వీరిద్దరూ 79 పరుగుల భాగస్వామ్యంతో జట్టు స్కోర్ 350 దాటించారు. టీ సెషన్ తర్వాత బుమ్రా(3–44) ఓవర్లో సీల్స్ ఔట్ కావడంతో 390 వద్ద విండీస్ ఇన్నింగ్స్ ముగిసింది.

### సాయి, రాహుల్ నింపాదిగా

స్వల్ప ఛేదనలో ధనాధన్ ఆడాలనుకున్న యశస్వీ జైస్వాల్(8)ను ఔట్ చేసిన వారికన్ విండీస్ శిబిరంలో జోష్ తెచ్చాడు. కానీ, ఆ తర్వాత వచ్చిన సాయిసుదర్శన్ (30 నాటౌట్) సాయంతో కేఎల్ రాహుల్(25 నాటౌట్) స్కోర్ బోర్డును నడిపించాడు. నింపాదిగా ఆడిన ఇద్దరూ మరో వికెట్ పడకుండా చూసుకునేందుకే ప్రాధాన్యం ఇవ్వడంతో బౌండరీలు తగ్గిపోయాయి. రోస్టన్ ఛేజ్ ఓవర్లో సాయి రెండు ఫోర్లతో స్కోర్ 50 దాటింది. ఇద్దరూ రిస్క్ తీసుకోకపోవడంతో నాలుగో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా వికెట్ కోల్పోయి 63 రన్స్ చేసింది. ఇంకా విజయానికి అవసరమైన పరుగులు 58 మాత్రమే కావడంతో తొలి సెషన్‌లోనే శుభ్‌మన్ గిల్ సేన సిరీస్ అందుకోవడం ఖాయం.



# వైభవ్ సూర్యవంశీకి కీలక బాధ్యతలు!



ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ప్లేట్ లీగ్ సీజన్‌లో బిహార్ జట్టు తమ తొలి మ్యాచ్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌ను ఢీకొట్టనున్నది. ఈ లీగ్‌కు బిహార్ క్రికెట్ అసోసియేషన్ జట్టును ప్రకటించింది. బుధవారం నుంచి ప్రారంభంకానున్న రాబోయే రంజీ ట్రోఫీ సీజన్‌లో తొలి రెండు మ్యాచులకు యువ బ్యాట్స్‌మెన్, 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. సకిబుల్ గని కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. 15న మోయిన్‌ఉల్‌హక్ స్టేడియంలో జరిగే ప్లేట్ లీగ్ సీజన్‌లో బీహార్ తన తొలి మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్‌తో తలపడనున్నది. అయితే, గత రంజీ ట్రోఫీ సీజన్‌లో ఒక్క విజయం కూడా నమోదు చేయకపోవడంతో బిహార్‌ను ప్లేట్ లీగ్ దశకు కుదించారు. సూర్యవంశీ 2023–24 సీజన్‌లో 12 సంవత్సరాల వయసులో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) కాంట్రాక్ట్ పొందిన అతి పిన్న వయస్కుడిగా (13 ఏళ్లు) నిలిచాడు. భారత అండర్19 జట్టుతో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాలో కూడా పర్యటించాడు. ఐపిఎల్ కోసం రాజస్థాన్ రాయల్స్ సూర్యవంశీని ఎంపిక చేసింది. గుజరాత్ టైటాన్స్‌పై టీ20లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా (14) ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇది ఐపిఎల్‌లో రెండో వేగవంతమైన సెంచరీ కూడా. వచ్చే ఏడాది ప్రారంభంలో జింబాబ్వే, నమీబియాలో జరగనున్న అండర్19 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో స్థానం కోసం సూర్యవంశీ పోటీ పడుతున్నాడు.

**రంజీ ట్రోఫీకి బిహార్ జట్టు :**

సకిబుల్ గని (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ (వైస్‌కెప్టెన్), పియూష్ కుమార్ సింగ్, భాస్కర్ దూబే, అర్ణవ్ కిశోర్, ఆయుష్ లోహరుకా, బిపిన్ సౌరభ్, అమోద్ యాదవ్, నవాజ్ ఖాన్, సాకిబ్ హుస్సేన్, రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, సచిన్ కుమార్ సింగ్, హిమాన్షు సింగ్, ఖలీద్ ఆలం, సచిన్ కుమార్.

ఫోకస్

# యువతరంగం

## ఉపాధికి ఊతం..

### ఎన్‌ఎల్‌ఎం పథకం..



భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ ద్వారా 2014–15 ఆర్థిక సంవత్సరం నుండి అమలవుతున్న జాతీయ పశు సంవర్ధక మిషన్ పథకం (ఎన్ఎల్ఎం) గ్రామీణ యువతకు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ రంగంలో ప్రస్తుత అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, పథకాన్ని 2021–22 ఆర్థిక సంవత్సరంలో సవరించి, పునర్వ్యవస్థీకరించారు. ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి, ప్రతి పశు ఉత్పాదకతను పెంచడం, తద్వారా గొడుగు పథకం అభివృద్ధి కార్యక్రమం కింద మాంసం, మేక పాలు, గుడ్డు మరియు ఉన్ని ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనపు ఉత్పత్తి దేశీయ డిమాండ్లను తీర్చిన తర్వాత ఎగుమతి ఆదాయాలకు సహాయపడుతుంది. అసంఘటిత రంగం ఉత్పత్తులను వ్యవస్థీకృత రంగంతో అనుసంధానించడానికి వ్యవస్థాపకుడిని అభివృద్ధి చేయడాన్ని కీలకంగా ఎంచుకున్నారు.

**లక్ష్యాలు..**

- కోళ్లు, పందుల పెంపకం, పశుగ్రాస రంగంలో వ్యవస్థాపకత అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన.
- మెరుగైన పశు జాతుల ద్వారా ఉత్పాదకతను పెంచడం.
- మాంసం, గుడ్డు, మేక పాలు, ఉన్ని, పశు గ్రాసం ఉత్పత్తిలో పెరుగుదల.
- పశుగ్రాసం, దాణా లభ్యతను పెంచడం.. ధృవీకరించిన పశుగ్రాస విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పశుగ్రాస విత్తనాల సరఫరా గొలుసును బలోపేతం చేయడం.. డిమాండ్ సరఫరా అంతరాన్ని తగ్గించడానికి పశుగ్రాసం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనను ప్రోత్సహించడం.
- రైతులకు పశువుల బీమాతో సహా ప్రమాద నిర్వహణ చర్యలను ప్రోత్సహించడం.
- కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకలు, దాణా, పశు గ్రాసం వంటి ప్రాధాన్యతా రంగాలలో అనువర్తిత పరిశోధనలను ప్రోత్సహించడం.
- రైతులకు నాణ్యమైన విస్తరణ సేవను అందించడానికి వ్యవస్థను బలోపేతం చేయడం. పశు యాజమాన్యాన్ని మెరుగుపరచడం.
- ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం... పశువుల రంగం ఉత్పత్తిని మెరుగుపరచడం కోసం నైపుణ్య ఆధారిత శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాల వ్యాప్తిని ప్రోత్సహించడం.



కోళ్లు, గొర్రెలు, మేకలు, పందుల పెంపకంలో వ్యవస్థాపకత అభివృద్ధి, జాతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ పథకం ప్రతిపాదిస్తుంది. వ్యక్తులు, ఎఫ్‌పిఒలు, ఎఫ్‌సిఒలు, జెఎల్‌జిలు, ఎస్‌హెచ్‌జిలు, సెక్షన్ 8 కంపెనీలకు వ్యవస్థాపకత అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందించడం ద్వారా, జాతి మెరుగుదల మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రోత్సాహకాలు అందించాలని ప్రతిపాదిస్తుంది. అదే విధంగా పశుగ్రాసం ఉత్పత్తికి అవసరమైన ధృవీకరించిన పశుగ్రాస విత్తనాల లభ్యతను మెరుగుపరచడానికి, పశుగ్రాస విత్తన గొలుసును బలోపేతం చేయాలని సూచిస్తుంది. వివిధ రకాల ప్రోత్సాహకాల ద్వారా పశుగ్రాస తయారీ యూనిట్ల స్థాపనకు వ్యవస్థాపకులను ప్రోత్సహించడం ఈ ఉపమిషన్ లక్ష్యం. కాగా, గొర్రెలు, మేకలు, పందుల మేత, పశుగ్రాసం రంగానికి సంబంధించిన పరిశోధన, అభివృద్ధిని నిర్వహిస్తున్న సంస్థలు, విశ్వవిద్యాలయాలను ఈ పథకం ప్రోత్సహిస్తుంది. అదే విధంగా, పశువుల బీమాపై అవగాహన కల్పిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉపాధి పొందవచ్చు. అదనపు ఆదాయాన్ని ఆర్జించడానికి కూడా ఈ పథకం ఉపయోగపడుతుంది.

## ఆ యాప్ సృష్టికర్త ఓ టీనేజర్!



కేవలం ఏడు సెకన్లలోనే గుండె సంబంధిత వ్యాధులను గుర్తించగల 'సిర్కాడియా వి' (CircadiaV) అనే యాప్ ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నది. కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత ఈ యాప్‌ను, భారత మూలాలుగల, కేవలం 14 సంవత్సరాల సిద్ధార్థ్ నండియాలా అభివృద్ధి చేశాడంటే ఆశ్చర్యం కలగక మానదు. గుండె జబ్బులు తరచు బాధితుల ప్రాణాలు హరిస్తున్న నేపథ్యంలో, ఈ యాప్ వైద్య రంగాల్లో ప్రశంసలు పొందుతున్నది. అమెరికాలో స్థిరపడిన సిద్ధార్థ్ క్లౌడ్ ఆధారిత మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీని ఉపయోగించి, వివిధ అంశాలను విశ్లేషిస్తూ, గుండె జబ్బులను ముందుగానే గుర్తించే యాప్‌ను రూపొందించాడు. ఇది సరళమైన హార్ట్ సౌండ్ రికార్డింగ్ ద్వారా పని చేస్తుంది. దీని సాయంతో నలభైకి పైగా రకాల గుండె సంబంధిత వ్యాధులను కొన్ని సెకన్లలోనే గుర్తించడానికి వీలు ఉంటుంది. ఈ యాప్‌ను 15,000 మంది అమెరికన్లు, 700 మంది భారతీయులపై ప్రయోగించారు. దాదాపు 96 శాతం ఖచ్చితత్వంతో, వాస్తవ గుండె రోగాల ప్రీస్క్రీనింగ్ విజయవంతమైంది. నగర, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వసతులు తక్కువగా ఉండే చోట కూడా, ఈ యాప్ ద్వారా తక్కువ ఖర్చుతో, వేల మందికి త్వరితగతిన హార్ట్ రోగాన్ని గుర్తించొచ్చు. ప్రస్తుతం ఇది ఆసుపత్రుల్లో మాత్రమే ప్రాథమిక స్క్రీనింగ్ సాధనంగా ఉపయోగపడుతోంది. కానీ క్రొత్త వర్షన్‌లు, మరింత విస్తరణ వల్ల గ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో కూడా ప్రజల ప్రాణాలను రక్షించడంలో సహాయపడే అవకాశం ఉంది. సమస్యల పరిష్కారంలో ఆసక్తి, నిబద్ధతే సిద్ధార్థ్ విజయ రహస్యం. యువత సైంటిఫిక్ ఆలోచనల్లోకి రాగలిగితే, ప్రపంచానికి ఎంతో మేలు చేయగలదనే విషయాన్ని అతను రుజువు చేశాడు. యువతకు మార్గదర్శకుడయ్యాడు.

**యూత్ ఐకాన్స్**

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష లను ఇనుమడింప చేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..

---

# పెంచిన ఫీజులు ఉపసంహరించాలి

## విద్యార్థులపై భారం మోపితే ఆందోళన చేపడతాం


### ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్ హెచ్చరిక




**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ప్రథమ సం. విద్యార్థులకు పెంచిన వివిధ రకాల ఫీజులను తక్షణమే తగ్గించాలని, లేదంటే ఆందోళన బాట తప్పదని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. సోమవారం స్థానిక కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కాలేజీ విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. అజిత్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉమ్మడి కమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో పలు డిగ్రీ కాలేజీలు ఉన్నాయని, వాటి పరిధిలో ప్రథమ సం.లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచిందన్నారు. ఒక్కొక్క విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 ఉండగా, ఇప్పుడు రూ.1200 పెంచారని, రికగ్నేషన్ ఫీజు గతంలో 400 ఉండగా, ఇప్పుడు దానిని రూ.800 చేశారని, ఐయూడిఎఫ్ ఫీజు గతంలో రూ.60 ఉండగా, ఇప్పుడు రూ.200లకు పెంచి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారని చెప్పారు. కేవలం పరీక్ష ఫీజును మాత్రమే పెంచలేదని అన్నారు. విద్యార్థులపై ఇంతపెద్ద ఆర్థిక భారాన్ని పెంచడం ద్వారా వారి చదువులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, ఇంత పెద్ద మొత్తాల్లో పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేరని, తగ్గించాలన్నారు. తగ్గించకుంటే ఉద్యమాలు చేపడతామన్నారు. ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సభ్యులు రాజ్‌కమల్, నాయకులు బ్లెస్సి, వనిత, కళ్యాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నిధులిచ్చినా.. పనులు ప్రారంభించరా?

## ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.కుతుబ్




**ప్రజాపక్షం / అమరచింత :** అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఇటీవల నిధులను మంజూరు చేసినా ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.కుతుబ్ ఆరోపించారు. సోమవారం అమరచింత పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడామైదానం కోసం కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా ఇప్పటివరకు ఆ పనులను చేపట్టలేదని అన్నారు. అలాగే పట్టణ అభివృద్ధికై 15 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ ఆదేశాలను ప్రకటించారు. పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు కూడా చేసుకున్నారు. కానీ పట్టణాభివృద్ధికి ఇప్పటివరకు పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంజూరైన నిధులను వెంటనే పట్టణాభివృద్ధికి పనులకు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన చేపడుతామని కుతుబ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్, రవి, అంజి తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే

# మంత్రుల క్యాంపు కార్యాలయాలు ముట్టడి

## విలేకరుల సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల




**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** రాష్ట్రప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులకు శాపంగా మారాయని, రాష్ట్రప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయి చెల్లించకుండా దళిత గిరిజన విద్యార్థులపట్ల కపట ప్రేమను కనబరుస్తుందని ఎఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ ఆరోపించారు. స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు పాఠశాలలు నమోదు చేసకోగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబందించి సుమారుగా రూ. 9.41 కోట్లు బకాయిలు ఉండటంతో యాజమాన్యాలు విద్యార్థులకు వసతి సౌకర్యాలు, ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపులో ఇబ్బందులు పడుతున్నాయన్నారు.దీనివలన పాఠశాలల నిర్వహణ భారంగా మారిందని, బకాయిలు చెల్లించాకే విద్యార్థులను పాఠశాలలకు అనుమతిస్తామని ప్రకటిస్తున్నాయని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ పేదవిద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్‌ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదని కాని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన రీఎంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు మూసివేతకు సిద్దపడుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని ఆస్కూల్స్‌లో 1వ తరగతినుంచి 10వ తరగతివరకు 23,000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ట్రైబల్‌వెల్ఫేర్ విద్యార్థులు 3వ తరగతినుంచి 10వ తరగతి వరకు 7000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ ద్వారా ప్రతిఏటా 3500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని స్పష్టంచేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని లేకుంటే ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మంత్రుల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు మదుపల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగులమీరా, శివ, మనోజ్, గోపి, సాయి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతంతోనే ఎన్నికలకు వెళ్ళాలి




## బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా మోసం చేసింది బిజెపినే

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు రాయబండి పాండురంగాచారి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని గత ఇరవై నెలలుగా బీసీ సమాజం ముక్తకంఠంతో కోరుతుంటే బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, దీనితో రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాలను వేదికగా చేసుకొని బీసీల రిజర్వేషన్లలకు గండి కొట్టాలని చూస్తున్నారని బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గిన రాష్ట్రం అగ్నిగుండగా మారుతుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు రాయబండి పాండురంగా చారి తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)బిసి హక్కులసాధన సమితి సం యుక్త ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌ఆఫీస్ ముందు వందలాది మందితో ధర్నా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కల్లెం కృష్ణ అధ్యక్షతన జరిగింది. అనంతరం కలెక్టర్ హనుమంత రావుకి వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో ముఖ్యఅతిథిగా పాండు రంగ చారి మాట్లాడారు. బిసి రిజర్వేషన్లను అడ్డుకోవాలని నాటి నుండి నేటి వరకు బిజెపి చేస్తున్న కుట్రల భాగంలో బీసీల వ్యతిరేక పార్టీ బిజెపి అని బీసీలు గుర్తించాలని కోరారు. అదేవిధంగా ఈ సందర్భంగా బిజెపిరెండు నాలుకల విధానం వల్ల బీసీ రిజర్వేషన్లపై తమకున్న వ్యతిరేక భావనతోనే ఢిల్లీలో రాష్ట్రపతి గల్లీలో గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుకుఆమోదం తెలపడం లేదని చెప్పారు. రాష్ట్రపతి భవన్ ను రాజభవన్ ను ప్రభావితం చేస్తున్న అదృశ్య శక్తి బిజెపి అని ఆయన ఆరోపించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కనీసం గవర్నర్ కలిసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదముద్ర వేయించేవారని కానీ ఆ పని బిజెపి చేయడం లేదని ఆయన అన్నారు.అలాగే సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ లేదని రెడ్డి జాగృతి కి చెందిన రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ను వేదికగా చేసుకుని బీసీలను రాజకీయంగా అణచివేయాలని కుట్రలకు పాల్పడుతున్నారని తెలిపారు. వారి కుట్రలను ఎండగట్టి బీసీ రిజర్వేషన్లను రక్షించుకుంటామని ఆయన తెలిపారు. ఇది బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని, రాష్ట్రంలో ఒక్క శాతం తగ్గిన భవిష్యత్తులో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని తీవ్రంగా హెచ్చరించారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో ఈనెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో రాస్తారోకోలు కార్యక్రమాలు జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర సమితి పిలుపు భాగంగా ప్రతి బీసీ బిడ్డ పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు అమలు కు పోరాడాలని పిలుపునిచ్చారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కల్లెం కృష్ణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, వివిధ మండలాల కార్యదర్శులు అన్నెపు వెంకట్, గాదెగాని మాణిక్యం, కళ్లేపల్లి మహేందర్, అన్నెమైన వెంకటేష్, మారుపాక వెంకటేష్, గోదల్ల భూషణ్, రేకల శ్రీనివాస్, కాశపాక దయాకర్, దాసరి లక్ష్మ య్య, జిల్లా సమితి సభ్యులు సోమన సబిత, బబ్బురి శ్రీధర్, జల్లి రాములు, గుర్రం రాజమణి ఆలేటి బాలరాజు, మూల పోచయ్య నాయకులు పుట్ట రమేష్, సామల శోభన్ బాబు, చింతల మల్లేష్, ఎండీ నయీమ్, చొప్పరి సత్తయ్య, గుంటిపల్లి సత్తయ్య, గౌరవంతల శ్రీనివాస్, వల్లస్ నరసింహ, మడుగుల స్వామి, జహంగీర్, కృష్ణ, అరె పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# పేదల నివాస స్థలాల జోలికి వస్తే సహించేదిలేదు




## సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** నిరుపేదలు నివసించే స్థలాల జోలికి వస్తే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరపాలక సంస్థ 15వ డివిజన్ అల్లీపురం కొత్తగూడెం డివిజన్‌లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నగర కార్యదర్శి షేక్ జానిమియా, కొత్తగూడెం డివిజన్ శాఖ కార్యదర్శి జొన్నగడ్డ వెంకటేశ్వర్లుతో కలిసి దండి సురేష్ సోమవారం సందర్శించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతు అల్లీపురం, కొత్తగూడెం 15వ డివిజన్ పరిదిలో సర్వేనెంబర్ 408లో అనేక సంవత్సరాల నుంచి బుడగ జంగాలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు.అలాంటి నిరుపేదలు నివాసం ఉండే ప్రాంతంలో తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ 15వ డివిజన్ పరిధిలో దేవాలయం నిర్మాణానికి అనుకూలం గా ఉందని తెలుపుతూ బుడగ జంగాల నివాసాలు ఖాళీచేయాలనడంపై సిపిఐ నిరసన కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం దేవాలయం నిర్మాణం కోసం పేదల ఇండ్లు ఖాళీ చేయమంటే ఒప్పుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు మేకల శ్రీనివాసరావు, కొత్తగూడెం శాఖ కార్యవర్గసబ్యులు రాపోలు కొండలు, మేడ చిన్ని, ఆలకొండ శ్రీను, రాపోలు సారయ్య, గండికోట భిక్షం, పల్లపు నాగయ్య, 15వ డివిజన్ కొత్తగూడెం ప్రాంత రైతులు గౌని గోవర్ధన్, బీర్ల రవి, గద్దల రాంబాబు, గొర్రెముచ్చు రాంబాబు, పిల్లిమల రాము, నివాసస్థలాల బాధితులు నిడిగుండ వెంకన్న, పస్తం శ్రీను, బోడపాటి కృష్ణ, రేపల్లి గోపి, రేపల్లి అంకారావు, నిడికొండ లక్ష్మి, కొండపల్లి లక్ష్మి, గంధం యాకమ్మ, కళ్యాణి అంజమ్మ, కొండపల్లి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## ప్రజావాణికి 88 ఫిర్యాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్:**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్‌తో పాటు డిఆర్‌డిఒ సాయాగౌడ్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, బోధన్ ఏసిపి శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గుండా మల్లేష్ ప్రజల మనిషి: సిపిఐ



**ప్రజాపక్షం/మంచిర్యాల :**అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవిత కాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతోనే గడిపారని, పేద ప్రజల మనిషిగా ప్రజల మన్ననలు పొందిన నాయకుడు అని సిపిఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలీ ఖాన్ అన్నారు. సోమవారం గుండా మల్లేష్ 5వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవిత కాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతోనే గడిపారని తెలిపారు. బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడారని, తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రకటించాలని గుండా మల్లేష్ డిమాండ్ చేశారని గుర్తుచేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, కొట్టే కిషన్‌రావు, వనం సత్యనారాయణ, దేవి పోచన్న, కుంచాల శంకరయ్య, మోగిలి లక్ష్మణ్, సాంబయ్య, మెండయ్య, రాయమల్లు, బాకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



**బెల్లంపల్లి :**దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంచిర్యాల జిల్లా కార్యదర్శి రాముడు లక్ష్మణ్ అన్నారు. గుండా మల్లేష్ 5వ వర్ధంతిని బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షత వహించిన సభలో ఆయన గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మరణం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటును ఏర్పరిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ శాసనసభ పక్ష నేతగా గుండా మల్లేష్ కీలక పాత్ర పోషించారని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కామ్రే మల్లయ్య, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీ నారాయణ, మహిళా సమాఖ్య నాయకురాలు గుండా సరోజ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



**అదిలాబాద్/నిర్మల్ :**ఆదిలాబాద్‌లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో దివంగత నేత,మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పూలమాలతో నివాళులర్పించారు.గుండా మల్లేష్ నాలుగు సార్లు(3 ఆసిఫాబాద్,1సారి బెల్లంపల్లి) ఎమ్మెల్యేగా గెలిచి,నీతి నిజాయితీలకు నిలువెత్తు రూపంగా నిలిచారని,ఆయన జీవితాంతం పేదల కోసం ,కార్మికుల కోసం,దళితులు,గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజల కోసం పోరాటాలకే అంకితం చేశారని ముడుపు ప్రభాకర్ రెడ్డి కొనియాడారు .ఆయన సేవలు చిరస్మరణీయమని,వారి ఆశయ సాధన కోసం సీపీఐ జిల్లా సమితి మరిన్ని ఉద్యమాలు చేస్తుందని,ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖుర్ఫీ,అర్గాంగి రమేష్,మహబూబ్ ఖాన్,బీఎంసిస్ జిల్లా కార్యదర్శి అమీనా బేగం,బీహెచ్ఎమ్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కామ్లె రాందాస్,సీనియర్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



**ఆసిఫాబాద్ :**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అమరజీవి గుండా మల్లేష్ 5వ వర్ధంతి వేడుకలను సిపిఐ నాయకులు, కార్యకర్తలు సో మవారం ఘనంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా అమరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా స హాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవితకాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతోనే గడిపారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి కార్మికుల హక్కుల కోసం జరిగిన ఉద్యమాలకు ఆయన పెద్దన్న పాత్ర వహించారని గుర్తు చేశారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు పిడుగు శంకర్, కొదురుపాక మహేష్, ధర్మీ రాకేష్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :**ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కనకయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితశాస్త్రం విభాగంలో ఉన్న ఖాళీల భర్తీకి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పోస్టు గ్రాడ్యుయేషన్ (పిజి)లో ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు 50 శాతం, ఇతరులకు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, పిహెచ్‌డి, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్), స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 16 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులను స్వయంగా కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## 'సంఘటన సృజన్ అభియాన్'లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొనగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ రాజ్‌పాల్ ఖరోలాను ఎమ్మెల్యే శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్థాగత పునర్నిర్మాణంలో డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభమైందని, పార్టీ అభ్యున్నతికి పాటుపడే వ్యక్తిని అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వాన్ని కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగా ఎంపిక చేయడం వలన పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలపడడానికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

## ధాన్యం సేకరణలో అక్రమాలకు తావిస్తే
# క్రిమినల్ కేసులు
### రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్లు : కలెక్టర్







**ప్రజాపక్షం/నిజామాబాద్:**ప్రస్తుత వానకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు పెడుతామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. వానకాలం పంట ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సబ్‌కలెక్టర్లు, ఆర్‌డిఒ, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాటాడారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పిదాలతో ఎక్కడైనా రైతులు ఆందోళనలకు దిగితే సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో తహసీల్దార్లు క్రియాశీలక పాత్ర పోషిస్తూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ ఆ కేంద్రంలోనే ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకవచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యతఅధికారులపై ఉందన్నారు. ఎఫ్ఎక్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపర్చాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు జిలా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలందిస్తామని, ఏ చిన్న ఇ బ్బందికి సైతం తావు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ ను సజావుగా నిర్వహించాలని క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రేనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఆర్‌డిఒ రాజేంద్రకుమార్, డిఆర్‌డిఒసాయగౌడ్, డిఎస్‌ఒ అరవింద్‌రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీకాంత్‌రెడ్డి, డిసిఒ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి గోవిందు, జిల్లా రవాణాధికారి ఉమామహేశ్వర్‌రావు మార్కెటింగ్ శాఖ ఎడి గంగవ్వ, అన్ని మండలాల తహసీల్దార్లు , అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలు కాపీ కొడుతున్న బిజెపి

### మోదీ ప్రభుత్వ విధానాలపై ఎఐసిసి పరిశీలకులు అజయ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు..



**ప్రజాపక్షం/నిర్మల్:**కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ,నూతన సంక్షేమ పథకాలతో ప్రజల మన్ననలు పొందుతుంటే, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మాత్రం ఆ పథకాలను సిగ్గులేకుండా కాపీ కొట్టి,ఆ పథకాలనే తాము కూడా అమలు చేస్తున్నట్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎఐసిసి పరిశీలకులు అజయ్ సింగ్ తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హోటల్‌లో సోమవారండిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఈ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.

**'సంఘటన్ సుజన్ అభియాన్'తో కాంగ్రెస్ బలోపేతం..**

ఈ సందర్భంగా అజయ్ సింగ్ మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే లక్ష్యంతో 'సంఘటన్ సుజన్ అభియాన్'అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు.ఈ ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల(డీసీసీ) ఎంపిక ప్రక్రియ చేపడుతున్నామని,దీనికి సంబంధించి పర్యవేక్షణ అభిప్రాయ సేకరణ కోసమే ఎఐసిసి పరిశీలకులను రాష్ట్రానికి నియమించడం జరిగిందని వివరించారు.ఈ ఎంపిక ప్రక్రియలో పార్టీ నిబంధనలు,కార్యకర్తల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.

**మోదీ ప్రభుత్వంపై విమర్శలు,విభజన రాజకీయాలపై మండిపాటు..**

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపిప్రభుత్వం పై అజయ్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.బిజెపిపాలన కేవలం ప్రజలను మతం,కులం పేరుతో విభజించి పాలించే''విభజించుపాలించు'' సిద్ధాంతంపైనే నడుస్తోందని మండిపడ్డారు.ఇది దేశ సమగ్రతకు,సౌభ్రాతృత్వానికి తీవ్ర విఘాతం కలిగిస్తోందని,రాజకీయ ప్రయోజనాల కోసం దేశాన్ని ముక్కలు చేసే ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**స్థానిక ఎన్నికల్లో గెలుపుపై ధీమా,ఇంటింటా ప్రచారం అవసరం..**

రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలమైన విజయాన్ని నమోదు చేస్తుందని,మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యాం నాయక్,సారంగాపూర్,నిర్మ ల్,బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అబ్దుల్ హాది,సోమా భీమ్ రెడ్డి,ఆనంద్ రావు ప టేల్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ ,ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరు కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు,వివిధ మండల పార్టీ అధ్యక్షులు,ఇతర సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి: కలెక్టర్



**ప్రజాపక్షం/మెదక్ :**ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే ప్రజావాణి అని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 58 వి నతులను స్వీకరించామని,భూ సమస్యల కోస ం 24, పెన్షన్ కోసం 10,ఇం దిర మ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 ద రఖాస్తులు, మొత్తం 58 వచ్చాయని క లెక్టర్ వివరించారు. అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతీ అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటి వరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తోందనీ తెలిపారు.

**కలెక్టర్‌కు వినతి**

మెదక్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో మూత్రశాలలు, కనీస వసతులు లేక విద్యార్థిని,విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నట్లు, అక్కడ నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు. చేగుంటలో గిరిజన స్పోర్ట్స్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు గణిత బోధన ఇంకా మొదలు కాలేదని జిల్లా పాలనాధికారి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సిఇఒ,డిఆర్‌డిఒ,ఇతరజిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించిన నిజామాబాద్ సిపి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**భవిష్యత్ పోలీస్ అధికారులను తీర్చిదిద్దే కేంద్రంగా ఉన్న శిక్షణ కేంద్రాల నాణ్యత, సౌకర్యాల పట్ల నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం ఆయన ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాన్కంపేట్ వద్ద గల పోలీస్ శిక్షణ కేంద్రంను పర్యవేక్షించారు. రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు, వసతులు తక్షణమే అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. పోలీస్ శిక్షణ సెంటర్ అనేది భవిష్యత్ పోలీస్ అధికారుల పాత్రను తీర్చిదిద్దే కేంద్రం. ఇక్కడ శిక్షణ పొందేవారికి శారీరక, మానసిక అభివృద్ధి జరిగేలా వాతావరణం ఉండాలని, తగిన వసతులు, శిక్షణ పరికరాలు, శిక్షకులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ ముఖ్యంగా సెంటర్‌లో వసతులు, ట్రైనింగ్ సెంటర్ గదులు, వంటశాల, నీటి సరఫరా, శౌచాలయాలు, ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ వంటి అంశాలను పరిశీలించారు. వీటిలో తక్షణమే కొంతమేర మెరుగుదలలు చేపట్టాలని, అక్కడి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తంగిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :**తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఇటీవల విలీనమైన గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనిలలో 12 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఉదయం స్థానిక నాయకులు వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా వీలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ముత్తంగి పరిధిలోని నూతన కాలనీలలో సీసీ రోడ్లు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ,పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. ముత్తంగి పరిధిలో నూతనంగా నిర్మించబోతున్న మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ , మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్, మండల తహసీల్దార్ రంగారావు మున్సిపల్ కమీషనర్ , అజయ్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్ , మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్ ప్రభాకర్, గుప్తా, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంగ్టీ సంఘటనపై స్పందించిన కలెక్టర్

### బాలుడి మృతి పల్స్ పోలీయో చుక్కల మందు వల్ల కాదని జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల వివరణ


**ప్రజాపక్షం / సంగారెడ్డి :**కంగ్టి సంఘటనపై వెంటనే జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్పందించారు. గ్రామంలోని 108 మంది పిల్లలకు పల్స్ పొలియో చుక్కలు వేయడం జరిగింది. కంగ్టి మండలం బీమ్రా గ్రామంలో మృతి చెందిన మూడు నెలల బాలుడు పోలియో చుక్కల మందు వల్ల కాదని జిల్లా వైద్యాదికారిణి నాగ నిర్మల తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి జిల్లా వైద్య అధికారి ఈ సంఘటనపై వెంటనే స్పందించారు. జిల్లా వైద్య అధికారి అందించిన వివరాలు వైద్య అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) కంగ్టి అందించిన వివరాల ప్రకారం స్వర్ణలత మగ శిశువు, ( మూడు నెలల) బీమ్రా గ్రామం కంగ్టి మండలం నివాసి ఈ శిశువును తల్లిదండ్రులు 12 అక్టోబర్ 2025 న మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో గ్రామంలోని పల్స్ పోలియో బూత్ కు తీసుకువచ్చారు. బూత్ లో శిశువుకు పల్స్ పోలియో చుక్కలు ఇవ్వడం జరిగింది. అనంతరం 12.30 గంటల వరకు పర్యవేక్షణలో ఉంచారు. ఈ సమయంలో శిశువు సాదారణంగనే ఉన్నాడు. ఏలాంటి ఇబ్బందులు కనిపించలేదు. అనంతరం తల్లిదండ్రులు శిశువుకు ఇంటికి తీసుకెళ్లారు మధ్యాహ్నం సుమారు 1.00 గంటల సమయంలో శిశువు, నిరంతరంగా ఏడుస్తున్నాడని ఒకసారి వాంతి అయ్యిందని తల్లిదండ్రులు బూత్‌కు తిరిగి తీసుకువచ్చారు. తల్లి తెలిపిన ప్రకారం ఇంటికి చేరుకున్న తరువాత బాటల్ పాలు ఇచ్చారని తెలిపారు. విధుల్లో ఉన్న ఆశా వర్కర్ వెంటనే శిశువును వైద్య పరీక్ష కోసం కంగ్టి పిహెచ్‌సికి తీసుకెళ్లమని సూచించారు. అయితే తల్లిదండ్రులుశిశువును సుమారు మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో కంగ్టి గ్రామంలోని ఒక ప్రైవేట్ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. ఆయా వైద్యుడు శిశువును పరిశీలించి వెంటనే పిహెచ్‌సి కంగ్టి వైద్య అదికారిని సమాచారం అందించారు. వైద్య అదికారి అక్కడికి చేరుకుని పరిశీలించగా పెదవులు నీలింగులోకి మారడం ,ముక్కు వద్ద నుండి నురుగు రావడం , శ్వాస ఆగిపోవడం గమనించారు. స్థానిక వైద్యుడు సుమారు మధ్యాహ్నం 2.15 గంటలకు శిశువు మృతి చెందినట్లుగా ప్రకటించారు. తరువాత పిహెచ్‌సి కంగ్టి వైద్యఅధికారి తల్లిదండ్రులను ఓప్పించి పోస్ట్ మార్టం పరీక్ష కోసం శిశువు మృతదేహాన్ని నారాయణ ఖేడ్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ నిర్వహించిన మృత దేహ పరీక్షప్రకారం శిశువు మరణానికి కారణం ఆరింజియల్ స్పాసమ్, (గొంతు పట్టు) వలన ఆహారం ఉపరరితిత్తుల్లోకి వెళ్లడం (ఆస్పిరేషన్ ) కారణమై ఉండవచ్చని డాక్టర్ అభిప్రాయపడ్డారు. కడుపులోని పదార్థాలను ప్రయోగ శాల పరీక్షకు పంపించగా తుది నివేదిక కోసం ఎదురుచూస్తున్నారు. అదే విధంగా అదే బూత్‌లోమొత్తం 108 మంది పిల్లలకు అదే వయిల్ ద్వారా పల్స్ పోలీయో చుక్కలు ఇవ్వబడగా వారిలో ఏటువంటి ప్రతికూయలు నమోదు కాలేదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఈ మరణం వాక్సిన్‌కి సంబందం లేని ఆహారం ఉపరితిత్తుల్లోకి పోవడం వలన ఉత్పన్నమైన శ్వాస ఆడకపోవడం ( ఆస్పిక్షియా) కారణంగా సంభవించి ఉండవచ్చని బావించబడుతుంది. పోస్టు మార్టం తుది నివేదిక తరువాత పూర్తి నివేదిక సమర్పించబడుతుందని తెలిపారు.

## బిఆర్‌ఎస్‌లో పెరుగుతున్న అంతర్గత పోరు?



**ప్రజాపక్షం/రామాయంపేట:**మెదక్ అసెంబ్లీ బిఆర్‌ఎస్ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి చేసిన ప్రకటన మెదక్ రాజకీయాల్లో వేడి పుట్టించింది. నిజాంపేట మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావుల అండదండలు, వారు ఇచ్చిన హామీ మేరకు రాబోయే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ టికెట్ నాదేనని ఎమ్మెల్యేగా గెలిచి వస్తానని ప్రకటించడంతో కార్యకర్తలు పార్టీలో ఏమి జరుగుతుందో తెలియక అయోమయానికి గురవుతున్నారు. శాసనసభ ఎన్నికలు జరిగి రెండేళ్లయిన కాకముందే ఇప్పటి నుండి టికెట్ తనదే అంటూ ఎవరికి వారే ప్రకటించుకోవడం ప్రజల్లో పార్టీపై వ్యతిరేకత వచ్చేలా ఉంది. ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాల్సింది పోయి స్వలాభం కోసం ఈప్రకటనలు ఏమిటని ఆపార్టీ శ్రేణులే ప్రశ్నిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ వస్తుందని ఆశించి భంగపడ్డ తిరుపతిరెడ్డి బిఆర్‌ఎస్ గూటికి చేరారు. అప్పటి నుండి ఆయన పార్టీలో పట్టుకోసం తనకంటూ ఓ క్యాడర్ ఉండేలా ప్రణాళికలు రచించి అన్ని మండలాల్లో కొందరిని తనవైపుకు తిపుకున్నారు. పార్టీ ఇచ్చిన పిలుపును కూడా పద్మాదేవేందర్‌రెడ్డికంఠారెడ్డి తిరుపతిరెడ్డిలు ఎవరికి వారే రెండు వర్గాల కార్యకర్తలు వేర్వేరు సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ బలాన్ని బలహీనపరుస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. మెదక్‌లో బిఆర్‌ఎస్ బలంగా ఉన్న గ్రూపుల వల్ల స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తిరుపతిరెడ్డి చేసిన ప్రకటన పార్టీ వర్గాలను ఆందోళనకు గురిచేస్తుండగా, ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూరేలా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన కంఠారెడ్డి వ్యాఖ్యలు**



2029లో బిఆర్‌ఎస్ పార్టీ టికెట్ నాదే..ఎమ్మెల్యేను నేనే అంటూ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి చేసిన వ్యాఖ్యలు అధిష్టానానికి తలనొప్పిగా మారాయని చెప్పవచ్చు. కంఠారెడ్డి చేసిన ప్రకటనతో మాజీ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అనుచరవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పార్టీ నిర్ణయాలు అగ్రనేతలవేనని, వ్యక్తిగత అంచనాలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని వారు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సన్నాహక దశలో ఉండగా ఇలాంటి వ్యాఖ్యలు పార్టీ ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయనే చర్చకు దారితీసాయి. మెదక్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, ఇప్పటి నుండే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని తానేనని బహిరంగంగా ప్రకటించుకుంటుండంతో క్యాడర్ అయోమయానికి గురవుతుందని అధిష్టానానికి పద్మ వర్గీయులు పిర్యాదు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల వేళ పార్టీలో ఉన్న విబేదాలను అదుపులోకి తేవడంలో నాయకత్వం సఫలమవుతుందో లేదో వేచి చూడాలి.





## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మండల పరిధిలోని గద్దలపల్లి గ్రామంలో అక్కపక గణేష్, అద్దూరి వెంకటలక్ష్మి ,చిత్తారి లక్ష్మీ , కొయ్యల శ్రీకాంత్, తోటపల్లి భూమయ్య మరణించగా వారి కుటుంబాలను ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి మృతుల చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు పులి రవి సోదరుడు పులి సాధయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి పరామర్శించి భరోసా కల్పించారు.కాస అజయ్ ఇటీవలే ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కింద పడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుబిట్టు పల్లి గ్రామంలో గుండేటి రాజమ్మ ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారితో పాటు కాంగ్రెస్ నాయకుడు ఉన్నారు.

## యూనిసెఫ్ కార్యక్రమాలపై సమీక్ష



**ప్రజాపక్షం/కరీంనగర్:** యూనిసెఫ్ సహకారంతో రానున్న రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం అయ్యారు. ఈ నెల 15న గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుధ్యం మెరుగుపరచడం వంటి విషయాలపై ప్రతినిధులతో చర్చించారు. జిల్లాలో పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలని అన్నారు. సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ అర్లికట్టి వెంకటేష్, కన్సల్టెంట్ పణీంద్ర, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయ కర్తలు వేణు, రమేష్ పాల్గొన్నారు.

## జడ్‌పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి :కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు. జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన ఎస్‌టి, ఎస్‌సి కమిషనర్



**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** ఇటివల అనుమాస్పద స్థితిలో చనిపోయిన 8 వతరగతి విద్యార్థి వివేక్ మృతిపట్ల సోమవారం రాష్ట్ర ఎస్సీ.ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్య గురుకుల పాఠశాలను సందర్శచారు. అలాగే వంట శాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి తరగతి గదిలో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ వివేక్ మృతి పట్ల విచారణ వ్యక్తం చేశారు విద్యార్థి మృతిపట్ట పూర్తి స్థాయిలో విచారణ జరింపించాలని జిల్లా కలెక్టర్‌ను , సీ పిని అదేశించామని అన్నారు. అలాగే విచారణ అధికారిగా ఎస్సీ కార్పోరేషన్ ఎ డి విజయబాస్కర్‌ను నియమించినట్లు తెలిపారు. ఏ సీ పి , పోస్టుమాటన్ ఇచ్చె రిపోర్టు అధారంగా భాధ్యులపై కఠిమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్ , వడ్లూరి లక్ష్మ న్‌లను కలిసినట్లు తెలిపారు, మృతిని కుటుంబాలనికి ప్రభుత్వం అండగా ఉంటుందని అయన అన్నారు. ఈ కార్యాక్రమంలో అర్ డివో రాంమూర్తి, మాల సంఘం నాయకులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు: ఎస్‌పి

**ప్రజాపక్షం/జగిత్యాల:** పోలీస్ అమరుల ప్రాణత్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా దేశంకోసం ప్రాణాలు అర్పించిన దైర్యవంతులైన పోలీసు సిబ్బందిని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించినట్లు ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, , ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజి వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చునని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28వ తేదిలోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులకు ప్రధానం చేయబడతాయని, విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకోని జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనమరిచిన బహుమతులు పొందాలని ఎస్పీ సూచించారు. వ్యాసరచన అంశం డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలనే దానిపై వ్యాసరచన పోటీ ఉంటుందని తెలిపారు.

## మొసళ్ళ మడుగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఖానాయిపేట గ్రామ శివారులో గల మొసళ్ళ మడుగులో సోమవారం ఉదయం ఓ యువ రైతు ప్రమాదవ శాత్తు కాలుజారి గోదావరి నదిలో పడి మృతి చెందాడు.స్థానికుల వివరాల ప్రకారం... మంథని మండలం ఖాన్సాయిపేట గ్రామానికి చెందిన రైతు గావిడి సూరి ( 25 ) తన పొలం దగ్గర మోటార్ చెడిపోవడంతో బయటకు తీయడానికి ఇద్దరు వ్యక్తుల సహాయం తీసుకొని మోటార్లను పైకి తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి గోదావరి నదిలో పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక దళ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గల్లంతైన వ్యక్తి కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు గాలించి ఎట్టకేలకు మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సరస్వతీ నిలయంగా మంథని అభివృద్ధి

### మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని క్యాంపు కార్యాలయంలో రామగిరి కమాన్పూర్ మంథని ముత్తారం మండలాలకు సంబంధించి 87 మంది లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి వారంలోనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని అన్నారు. వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వ ఉద్యోగులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సకాలంలో వేతనాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే చెక్కులు, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించే దిశగా ఐటిఐ కేంద్రాలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు. ఏటిసి కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇటీవలే కాటారం లో 35 కోట్ల రూపాయలతో ఏటిసి ప్రారంభించామని మంత్రి తెలిపారు. 45 కోట్ల రూపాయల ఖర్చు చేసి మంథని పట్టణంలో నూతనంగా ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సరస్వతి నిలయంగా మంథని నియోజకవర్గం తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఏటిసి కేంద్రం ఏర్పాటు కాబోతుందని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి కు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో తమ హయాంలో ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ సెంటర్, రైతు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. యువతకు మార్గదర్శకం చేసేందుకు ఏ.టి.సి సెంటర్ ఏర్పాటు కాబోతుందని అన్నారు. మంథని ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణంలో వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. పట్టణంలో నిర్మించే కమ్యూనిటీ హాల్స్ మంథని ప్రజలు ఎవరైనా ఉపయోగించుకోవచ్చని అన్నారు. మంథనీ పట్టణ హెడ్ క్వార్టర్ లో 30 కోట్ల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు వేసామని, అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు,మున్నూరు కాపు భవనానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. మధుర పోచమ్మ ఆలయ అభివృద్ధికి 25 లక్షల, వినాయక మండపం 10 లక్షలు, మహా లక్ష్మి దేవాలయానికి 10 లక్షలు, చిన్నప్పపెద్దప్ప ఆలయానికి 10 లక్షలు, మహిళా భవనానికి 50 లక్షల కేటాయించామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు రిక్రియేషన్ అయ్యేందుకు 50 లక్షల మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజల ఇంట్లో వివాహాల సమయంలో ఇబ్బందులు కాకుండా ఉండేందుకు కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి కమ్యూనిటీ వాళ్లు చిన్న కమిటీ ఏర్పాటు చేసుకుని త్వరగా తిను కమిటీ హాల్స్ నిర్మాణం పూర్తి చేసుకోవడంలో కృషి చేయాలని అన్నారు. కమిటీ హాల్స్ నిర్మాణానికి అవసరమైన భూమి ఎంపిక చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఏటీసీ కేంద్రంలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతినెల 2000 రూపాయలను స్కాలర్షిప్ అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 271 దరఖాస్తులు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 271 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ , ఆర్డీవోలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదుల సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్‌పల్లి , కోరుట్ల ఆర్డీవోలు మధుసూధన్, శ్రీనివాస్, జీవాకర్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆల్ఫోర్స్‌కు అత్యుత్తమ సిబిఎస్ఈ పాఠశాల అవార్డు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి చాలా విశిష్టమైనదని, స్ఫూర్తిదాయకమైనదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రయివేట్ వేడుకలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలకు అత్యుత్తమ సిబిఎస్ఈ పాఠశాల అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంస్థల ఆరంభం నాటి నుండే విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ, భారత దేశంలోని అగ్రశ్రేణి అధ్యాపకులచే నాణ్యతమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను ఉత్తమంగా తీర్చి దిద్దడమే కాకుండా భారత దేశంలోని ప్రఖ్యాతి గాంచిన విద్యాసంస్థలైన ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు, ఎయిమ్స్, మెడికల్ కళాశాలలో, సీఏ పరీక్షల ఫలితాలలో సీట్లు సాధించే విధంగా విజయం సాధింపచేస్తున్నామని, పటిష్టంగా స్థిరపడేటట్లు చేస్తున్నామని గర్వంగా తెలిపారు. ఈ అవార్డు రావడానికి అహర్నిషలు కృషి చేస్తున్న సిబ్బందికి, చేయూతనందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలు, యువజన, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ వడ్ల కొనుగోలు కేంద్రం మంజూరు చేయండి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ గ్రామంలో వరి పంట 2300 కు పైగా సాగు విస్తీర్ణకు అణువుగా ఉన్నందున రెండు పంటలు వరి పంటలు పండుతున్న నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు రెండవ కేంద్రం రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా మార్కెట్ అధికారి డిసిఓ కు, సుల్తానాబాద్ సహకార సంఘం అధికారులకు వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెండవ కొనుగోలు కేంద్రంతో రైతులకు భారం తగ్గి కొనుగోలు తరతరగా జరుగుతాయని, రైతులు పండించిన ధా న్యం సకాలంలో విక్రయించడానికి అనగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదంబ పూర్ గ్రామ నాయకులు రైతులు, గోస్కుల రాజయ్య గోస్కుల కొమురయ్య (గుడి) గోస్కుల కొమురయ్య మీసా సంతోష్, మీస రాజయ్య పెద్దమనిషి రాజయ్య, తొంటి బీరయ్య, గోస్కుల తిరుపతి కరే గంటయ్య గోస్కుల తిరుపతి గోసుకుల జగ్గయ్య గోసుకుల ఐలయ్య, ఎలుక పెల్లి శంకర్, ఓదేల్, తొంటి మల్లయ్య తిరుపతి,గుంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్ నగర విలీన గ్రామం బొమ్మకల్, కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్దుంపూర్, చర్లభూత్కూర్, చామన్‌పల్లి, జూబ్లీనగర్ గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఇళ్లకు భూమిపూజ కార్యక్రమాల్లో విస్తృతంగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అన్ని ప్రాంతాల్లో కలిపి యాభైకి పైగా ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని పనులు ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. సంధర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆనాడైన ఈనాడైనా ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు కట్టించడం జరుగుతుందన్నారు. మిగతా ప్రభుత్వాలు మాటల వరకే పరిమితం అయ్యాయని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ఉండి ఇళ్లు మంజూరు కాక మిగిలిపోయిన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో తప్పకుండా మంజూరు చేస్తామని నరేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మండల్ అధ్యక్షుడు కామారెడ్డి రాంరెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, మీసాల సాయిలు, గంగయ్య, నరసయ్య, కూర నరేష్‌రెడ్డి, బుర్ర నారాయణ, రంగయ్య, జగ్గాని కనకయ్య, శంకరయ్య, బుర్ర గంగయ్య, రామస్వామి, దామోదర్‌రెడ్డి, దిలీప్ రెడ్డి, బుస్సా సాయి, రాము, సుదర్శన్, బుర్ర హరీష్, అధికారులు తదితరులున్నారు.

## భారీవర్షంతో మంథని మార్కెట్ జలమయం



**ప్రజాపక్షం/ముత్తారం/-మంథని :** సోమవారం ఉదయం కురిసిన భారీవర్షానికి మంథని మార్కెట్ చెరువును తలపించింది. మార్కెట్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వరద నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి కూరగాయల వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అరగంటలోనే అంతా అతలాకుతలం అయింది. వరద నీరు వెల్లక, వ్యాపారాలు సాగక చిరు వ్యాపారులు నష్టపోయారు. మునిసిపాలిటీ నిర్లక్ష్యం మూలంగానే ఈ పరిస్థితి దాపురించిందని వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ‘ప్రజాపక్షం’ కథనానికి తొలగిన ముసుగు

ప్రజాపక్షం ఎఫెక్ట్



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రం లోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి ఎన్నికల కోడ్‌లో భాగంగా ముసుగు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు నాలుగ వారాలు స్టే విధించింది. దీంతో ఎలక్షన్ కమిషన్ ఎన్నికల కోడును ఎత్తివేసింది. కోడ్ ఎత్తివేసినా, ముసుగు తొలగించలేదు అనే వార్త కథనాన్ని ప్రజాపక్షం దినపత్రికలో ఆదివారం ప్రచురితం అయ్యింది. సోమవారం పంచాయతీ కార్యదర్శి స్పందించి పంచాయతీ సిబ్బంది చేత ఇందిరా గాంధీ విగ్రహం పై నుండి ముసుగు తొలగించారు. దీంతో ప్రజాపక్షం దినపత్రికకు కాంగ్రెస్ నాయకులు, ఇందిరాగాంధీ అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ సారథి ఎంపిక

### కరీంనగర్‌కు ఎఐసిసి, పిసిసి పరిశీలకులు





**ప్రజాపక్షం/కరీంనగర్:** డీసీసీ అధ్యక్షుని ఎంపిక కోసం నియమించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు కరీంనగర్ జిల్లాకు చేరుకున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో పర్యటించి పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలను సేకరించి అధిష్టానానికి పంపనున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సమర్థులైన నాయకత్వాన్ని పార్టీ అధ్యక్షులుగా నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తును ప్రారంబించింది. అందులో బాగంగా జాతీయ స్థాయిలో అన్ని జిల్లాలకు డీసీసీ బాస్ లను ఎంపిక చేసేందుకు పరిశీలకులను నియమించి జిల్లాలకు పంపించి బలమైన నాయకున్ని ఎంపిక చేయనున్నారు. డీసీసీ బాస్‌ను ఎంపిక చేసేందుకు కరీంనగర్ జిల్లాకు కెటాయించిన ఏఐసీసీ పరిశీలకులు మానే శ్రీనివాస్ తోపాటు పీసీసీ ప్రతినిధులు భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణలు జిల్లాకు చేరుకున్నారు. వీరు జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలోని బ్లాక్ కాంగ్రెస్, మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గసభ్యులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరిస్తారు. డీసీసీ పదవి ఆశిస్తున్న ఆశవహుల నుంచి సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయకులు దరఖాస్తులను సమర్పించారు. డీసీసీ పదవి కోసం మొత్తం 32 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో వెలిచాల రాజేందర్ రావు, వైద్యుల అంజన్ కుమార్, కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, తదితరులు ఉన్నారు. నేడు రానున్న ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు దరఖాస్తులను పరిశీలించి, దరఖాస్తు చేసుకున్న నాయకులపై క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలను తెలుకుంటారు. క్షేత్ర స్థాయిలో వచ్చిన ఫీడ్ బ్యాక్, అభ్యర్థుల సమర్థత ఆధారంగా దరఖాస్తులను వడబోసి ముగ్గురు పేర్లను ఏఐసీసీ జనరల్ సెక్రటరి కేసీ వేణుగోపాల్ కు పంపిస్తారు. అక్కడ స్క్రూట్నీ అనంతరం రాష్ట్రానికి పంపిస్తారు. రాష్ట్ర నాయకత్వం ముగ్గురిలో ఒకరిని డీసీసీ అధ్యక్షుని గా నియమిస్తారు. డీసీసీ అధ్యక్ష పదవితో పాటు కరీంనగర్ నగర అధ్యక్షుని ఎంపికకు సైతం దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ నగర పార్టీ అధ్యక్ష పదవి కోరుతూ 22 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## పోలీస్ సిబ్బందికి కిట్స్ పంపిణీ

**ప్రజాపక్షం/పెద్దపలి:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ సిబ్బందికి చలి, వర్షానికి, ఉన్ని దుప్పటి, వులేన్ జాకెట్, కాటన్ టీషర్ట్, రెయిన్ కోట్, స్పెషల్ పార్టీ సిబ్బంది కోసం హవర్ సాక్స్ (వాటర్ ప్రూఫ్) లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బందికి అందజేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని, వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులను దృష్టిలో ఉంచుకుని ఈ వస్తువులను అందించినట్లు సీపీ తెలిపారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యం తో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రీల్

## ప్రతిరోజూ ఒక ఛాలెంజ్

- రిషబ్ శెట్టి



జై హనుమాన్ చేస్తున్న హీరో, డైరెక్టర్ రిషబ్ శెట్టి. కాంతార: చాప్టర్ 1 చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.509 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి కొత్త బెంచ్ మార్క్‌ని క్రియేట్ చేసింది. కాంతార: చాప్టర్ 1 ప్రస్తుతం బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టిస్తూ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి విలేకరులతో మాట్లాడారు. కాంతార చేసినప్పుడే ప్రీక్వేల్ ఆలోచన కూడా ఉంది. కాంతారాకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చూసి ప్రీక్వెల్ స్క్రిప్ట్ రాయడం మొదలుపెట్టాం. కాంతారతో జానపద కథలకు మళ్లీ పునర్వైభవం తీసుకొచ్చారని ప్రశంసించారు. కథని చాలా నిజాయితీగా చెప్పాలనుకున్నాం. అది ప్రేక్షకులకు నచ్చింది. ఇండియా జానపద కథలకు నిలయం. ఈ సినిమా విజయం మరిన్ని జానపద కథలు రావడానికి అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉంది. నాకు జానపద కథలు చేయడం ఇష్టం. కాంతార మా ప్రాంతంలో జరిగిన కథ. అందుకే లొకేషన్ కూడా మా ప్రాంతంలోనే తీసుకోవడం జరిగింది.కాంతార చాలా కాంప్లికేటెడ్ స్క్రిప్ట్. ఈ సినిమా చేయడం ఒక పెద్ద ఛాలెంజ్‌తో కూడుకున్నది. ఈ సినిమా చేస్తున్నప్పుడు ప్రతిరోజు ఒక ఛాలెంజ్‌గా ఉండేది. రుక్మిణి ప్రీవియస్ సినిమాలు చూసి సెలెక్ట్ చేశాను. అలాగే గుల్షన్ దేవయ్య, జయరాం పాత్రలు కూడా అద్భుతమైన ఆదరణ పొందాయి. ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఎన్టీఆర్ నాకు సోదరుడు లాంటివారు. ఆయన చాలా గొప్ప సపోర్ట్ ఇచ్చారు. ఆయన సపోర్టుకి జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రస్తుతం జై హనుమాన్ చేస్తున్నాను. ఇంకొన్ని ఐడియాస్ ఉన్నాయి. అయితే వాటికి ఇంకా సమయం పడుతుంది.



## 'ఆంధ్ర కింగ్ తాలూకా' టీజర్ విడుదల

మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, ఉపేంద్ర ఆన్‌స్క్రీన్ సూపర్ హీరోగా కనిపించనున్నారు. వివేక్ మెర్విన్ సంగీతం అందించారు. ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఈరోజు, మేకర్స్ టీజర్‌ను రిలీజ్ చేశారు. రామ్ సినిమాలను ఆరాధిస్తూ, ఆంధ్ర కింగ్‌ని ఆరాధిస్తూ పెరుగుతాడు. అంకితభావంతో ఉన్న అభిమానిగా, అతను తన అభిమాన స్టార్ విజయాలను సెలబ్రేట్ చేసుకుంటాడు. అతనిని సమర్థిస్తూ గొడవల్లో కూడా పాల్గొంటాడు. అతను తన హీరోని ఎంతగా ప్రేమిస్తాడో, అంతే తీవ్రంగా అతన్ని ప్రేమించే ఒక అమ్మాయి ఉంది. మురళి శర్మ చెప్పిన హార్డ్ హిట్టింగ్ డైలాగ్‌తో టీజర్ ముగుస్తుంది.రామ్ పోతినేని ఈ చిత్రంలో ఒక సినిమా అభిమాని పాత్రలో ఒదిగిపోయారు. ప్రతి హీరో అభిమానికి ఈ పాత్రలో తామే ఉన్నట్టు అనిపించేలా నటించారు. తన ఎనర్జీ తో రామ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భాగ్యశ్రీ బోర్స్ రామ్ లవ్ క్యారెక్టర్ లో గ్రేస్‌ఫుల్, ఎమోషనల్ గా కనిపించింది. రామ్ తల్లిదండ్రులుగా రావు రమేష్, తులసి బాగా నటించారు. రామ్ స్నేహితుడిగా సత్య హ్యూమర్ అందించగా, ఒక సీన్‌లో మురళీ శర్మ ఆకట్టుకున్నారు.ఇది సినిమాను వేడుకలా జరుపుకునే చిత్రం. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చే ఈ టీజర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. భారీ అంచనాలతో ఆంధ్ర కింగ్ నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది.

## డిసెంబర్ 12న 'మోగ్లీ' రిలీజ్



'బబుల్ గమ్'తో సక్సెస్‌ని అందుకున్న హీరో రోషన్ కనకాల 'మోగ్లీ 2025'తో ప్రేక్షకులను అలరించబోతున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత, దర్శకుడు సందీప్ రాజ్ (కలర్ ఫోటో) దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫారెస్ట్ నేపథ్యంలో సాగే యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన 'మోగ్లీ 2025' ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మోగ్లీ 2025' డిసెంబర్ 12న థియేటర్లలోకి వస్తుంది. డిసెంబర్ రెండవ వారంలో ఎలాంటి పెద్ద సినిమాలు లేకపోవడం'మోగ్లీ 2025'కు పెద్ద ప్లస్ పాయింట్‌గా కానుంది.ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్‌గా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ అందిస్తున్నారు.


## చాలా 'సర్‌ప్రైజ్' అయ్యా!

రాశి ఖన్నా



ఉస్తాద్ భగత్ సింగ్ సహా హిందీలో నాలుగు సినిమాలు చేస్తున్న హీరోయిన్ రాశి ఖన్నా 'తెలుసు కదా' సినిమా 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రాశి ఖన్నా విలేకరులతో చిట్ చాట్ చేశారు. చాలా ట్రయాంగిల్ లవ్ స్టోరీస్ చూసుకుంటాం. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ వుంది. ఆ పాయింట్ మీరు థియేటర్స్‌లో చూడాలి. అది ఆడియన్స్‌ని ఎక్సయిట్ చేస్తుంది. ఈ సినిమా షూటింగ్‌లో చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఈ సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ లవ్, బౌండరీస్ గురించి మాట్లాడుకుంటారు. ఇలాంటి పాయింట్‌తో సినిమా ఇప్పటి వరకూ నేను చూడలేదు. కథ చాలా ఎంజాయ్ చేశాను. నీరజ ప్రతి క్యారెక్టర్‌ని అద్భుతంగా రాసింది. చాలా లేయర్స్ వున్నాయి. ఇందులో మూడు పాత్రలు చాలా డిఫరెంట్‌గా వుంటాయి. ఆ మూడు పాత్రలు బ్యాలెన్స్ చేయడం చాలా టఫ్. నేను చాలా లవ్ స్టోరీస్ చేశాను. ఇందులో అంజలి పాత్రలో కనిపిస్తాను. నా రియల్ లైఫ్‌కి ఆ పాత్రకు ఏ మాత్రం పోలికలు లేవు. సిద్ధు ఆన్ సెట్‌లో క్రాఫ్ట్ మీద చాలా సీరియస్‌గా వుంటారు. ఆయనకి ప్రతి క్రాఫ్ట్ మీద చాలా గ్రిప్ వుంటుంది. ఆయనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్. నీరజ కథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. అంత యూనిక్ స్క్రిప్ట్ ఎలా రాయగలిగారనిపించింది. తనకు ప్రతి విషయంపై నాలెడ్జ్ వుంది. ఒక ఎక్స్ పీరియన్స్ డైరెక్టర్‌తో వర్క్ చేసినట్లుగానే అనిపించింది. నాకు మైథలాజిక్ సినిమాలు ఇష్టం, అలాగే హారర్ బ్యాక్ డ్రాప్ వున్న కథలు కూడా ఇష్టం.శ్రీనిధి గురించి చెప్పాలంటే మా కాంబినేషన్‌లో చాలా మంచి సీన్స్ వున్నాయి. తను చాలా ఫన్ పర్సన్. మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. పవన్ కళ్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తున్నాను. పవన్ కళ్యాణ్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఆయన ఫాలోయింగ్ నెక్స్ట్ లెవల్. హిందీలో నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నాను.

## కాటాలన్ ఫస్ట్ లుక్




యాక్షన్ థ్రిల్లర్ కాటాలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ మహమ్మద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరోగా అంటోని వర్గీస్ పెపే మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. మంటల చుట్టూ, సిగరెట్‌తో, కళ్లలో జ్వాలలతో కనిపిస్తున్న అతని లుక్ అదిరిపోయింది. రక్తంతో తడిసిన ముఖం, చేతులు యాక్షన్ ఇన్‌టెన్సిటీని సూచిస్తున్నాయి. డెబ్యుటెంట్ డైరెక్టర్ పాల్ జార్జ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా గ్రాండ్ పూజా కార్యక్రమాలలో ప్రారంభమైంది. పాన్‌ఇండియా కాన్సెప్ట్‌గా భారీ స్థాయిలో నిర్మిస్తునారు. థాయ్‌లాండ్ యాక్షన్ సన్నివేశాలను ప్రపంచ ప్రఖ్యాత ఒంగ్ బాక్ సిరీస్ యాక్షన్ డైరెక్టర్ కెచా ఖాంఫఖ్డీ తన టీమ్‌తో కలిసి రూపొందించారు. అదే సిరీస్‌లో నటించిన పాంగ్ కూడా ఈ సినిమాలో కనిపించనుంది. సినిమాకు అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. కాటాలన్‌లో తెలుగు నటుడు సునీల్ (పుష్ప, జైలర్ 2 ఫేమ్), కబీర్ దుహాన్ సింగ్ (మార్కో), రాపర్ బేబీ జీన్, రాజ్ తిరందాసు (పుష్ప ఫేమ్), బాలీవుడ్ నటుడు పార్థ్ తివారి (కిల్ ఫేమ్), అలాగే మలయాళ సినీ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్‌సింగర్ హనాన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను జోబీ వర్గీస్, పాల్ జార్జ్, జెరో జేకబ్ సంయుక్తంగా రాశారు. డైలాగ్స్‌ను ఉన్నీ ఆర్. రాశారు. కట్టలన్ సినిమా మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

## యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణలో పూరి-సేతుపతి సినిమా



తమిళ నటుడు విజయ్ సేతుపతి హీరోగా సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్న పూరి సేతుపతి సినిమా చివరి షెడ్యూల్ ప్రారంభం అయింది. విజయ్ సేతుపతిపై అత్యంత కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. సమాజంలో జరిగే అన్యాయాలపై ఒక సామాన్య పౌరుడు చేసే తిరుగుబాటుతో ఈ కథను తెరకెక్కిస్తున్నారు. నెలాఖరు వరకు జరిగే షెడ్యూల్ తో దాదాపుగా షూటింగ్ పూర్తవుతుంది. భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. పాటలు చిత్రీకరణ కూడా ఇదే షెడ్యూల్‌లో పూర్తి చేస్తామని సమర్పకురాలు చార్మి తెలిపారు. ఈ సినిమాను తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మళయాళం భాషలలో విడుదల చేయనున్నారు. జేబి మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమాను పూరి జగన్నాథ్, ఛార్మి కలిసి నిర్మిస్తున్నారు.

## అఖండ-2: తాండవం అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్

'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్‌లో మోస్ట్ అవైటెడ్ హైఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం' పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాను తేజస్విని నందమూరి మర్పిస్తున్నారు. థమన్ అందిస్తున్న బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లో వీరు సంస్కృత శ్లోకాలతో మంత్ర ముగ్ధులను చేయబోతున్నారు. ఈ శ్లోకాలు, వేద మంత్రాలు ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెచ్చేలా వుండబోతున్నాయి. థమన్ అందిస్తున్న పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకి హై వోల్టేజ్ ఎనర్జీ అందించబోతోంది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. అఖండ 2: తాండవం డిసెంబర్ 5న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



## మార్కెట్‌కు రక్ష! (మొదటి పేజీ తరువాయి)

తిరుగులేనిదిగా ఉండబోదని వారు స్పష్టం చేశారు. కొత్త నీరు వచ్చి పాతనీటిని తోసిపారేసినట్టుగా మార్కెట్‌లో 'సృజనాత్మక విధ్వంసం' కొనసాగినప్పుడే ఆర్థికమాద్యం నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని తమ పరిశోధనల ద్వారా వివరించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్థిరమైన వృద్ధి అవకాశాలకు మార్గాలను ఈ శాస్త్రవేత్తలు వివరించారు. సరికొత్త ఆలోచనలతో ఆవిష్కృతమైన ఆర్థికవృద్ధి గురించి వివరించినందుకుగాను ఈ ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటించారు. స్వీయ ఉత్పత్తి ప్రక్రియలో నవీన ఆవిష్కరణలు ఒకదానితో మరొకటి ముడిపడి విజయవంతం కావాలంటే వాటిల్లో ఏదో ఒకటి పనిచేస్తుందని మనం తెలుసుకుంటే మాత్రమే సరిపోదనీ, ఎందుకు పనిచేస్తాయన్న విషయాన్ని కూడా సశాస్త్రీయంగా వివరించేందుకు మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంటుందని, సంక్షోభ పరిస్థితుల్లో ఇది కీలకపాత్ర వహిస్తుందని మోకిరీ తన ఆవిష్కరణ ద్వారా తెలియజేశారని నోబెల్ కమిటీ తన ప్రకటనలో వివరించింది.

అదేవిధంగా మిగిలిన ఇద్దరు ఆర్థికవేత్తలు ఫిలిప్ అఘియన్, పీటర్ హోవిట్ కూడా స్థిరమైన వృద్ధివెనుక పనిచేసే యంత్రాంగం ఏమిటో అధ్యయనం చేశారని తెలిపింది. 1992లో ప్రచురితమైన ఒక వ్యాసంలో 'సృజనాత్మక విధ్వంసం' పేరుతో నిర్మించిన గణితశాస్త్ర నమూనా గురించి వివరించారు. ఈ నమూనా గురించి కూడా వారు అధ్యయనం చేశారు. ఒక అత్యుత్తమమైన కొత్త వస్తువు ఆవిష్కృతమైనప్పుడు మార్కెట్‌లో అప్పటివరకూ చలామణిలో ఉన్న దాని తాలూకూ పాతతరం వస్తువు అంతర్ధానమై ఈ కొత్త వస్తువు దానిస్థానంలో వచ్చిచేరుతుంది. పాత వస్తువు అంతర్థానం కావడాన్నే వారు క్రియేటివ్ డెస్ట్రక్షన్‌గా పేర్కొన్నారు. అంటే పాత వస్తువును ఇక ఎవరూ కొనుగోలు చేయరు. క్రమంగా అది మ్యూజియం వస్తువుగా మారుతుంది. ఐతే ఆర్థికవృద్ధి ఎప్పటికీ తిరుగులేనిదిగా, ప్రశ్నింపసాధ్యంకానిదిగా ఉండదని కూడా వారు తమ పరిశోధనల్లో నిరూపించారు. ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణల ద్వారా క్రియేటివ్ డెస్ట్రక్షన్ చేయాల్సి ఉంటుందని వారు వివరించారని నోబెల్ కమిటీ పేర్కొంది.

## బందీలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పాలస్తీనియన్లు ఇజ్రాయెలీ జైళ్ళలో మగ్గుతున్నారు. వీరిలో 53మంది మహిళలు, 350 మంది పిల్లలు ఉన్నారు. ఇజ్రాయెల్ బందీల కుటుంబీకులు, మిత్రులు, బంధువులు,స్నేహితులు రెండేళ్ళుగా ఎదురుచూస్తున్న ఉదయం ఎదురుకావడంతో ఆ ప్రాంతమంతా వేలాదిమంది ప్రజల హర్షధ్వానాలు,కేరింతలతో ప్రతిధ్వనించింది. ఆదివారం సాయంత్రం నుండే హోస్టేజెస్ స్క్వేర్ వద్ద లక్షమంది ప్రజలు గుమిగూడి శుభోదయం కోసం కళ్ళు కాయలుకాసేట్టుగా జాగారం చేశారు. తొలి విడత ఏడుగురు బందీలను రెడ్ క్రాస్‌కు హమాస్ స్వాధీనం చేయగా వారంగా ఉదయంనాటికి ఇజ్రాయెల్‌లోకి అడుగుపెట్టడంతో ఆ ప్రాంతం అంతా భావోద్వేగాలతో నిండిపోయింది. విడుదలైన బందీలలో 28 ఏళ్ళ వయసుగల గాలీ–జివ్ బెర్మన్ అనే ఇద్దరు కవల పిల్లలున్నారు. వారి తిరిగిరాక వేలాదిమంది ప్రజల్లో ఉద్వేగాన్ని నింపింది. మధ్యాహ్నం నాటికి రెండో విడతగా 13 మంది బందీలను కూడా రెడ్‌క్రాస్‌కు ఇజ్రాయెల్ స్వాధీనం చేసింది. బందీలు ఇజ్రాయెల్‌లోకి అడుగుపెట్టక ముందే ఎంతో ఆత్రంగా ఎదురుచూస్తున్న వారి బంధువులు వీడియో ద్వారా వారితో సంభాషించే సదుపాయం రెడ్‌క్రాస్ కల్పించింది. ఈ చారిత్రక ఘట్టాన్ని స్వయంగా తిలకించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్వయంగా వెళ్ళారు. అక్కడి నుండి తర్వాత ఈజిప్టు సదస్సులో పాల్గొన్నారు. గాజాలో 2023 అక్టోబరు ఏడో తేదీన మొదలైన యుద్ధం 734 రోజులు కొనసాగింది. ఈ యుద్ధంలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. 20 లక్షలమంది ప్రజల్లో 90 శాతం మంది నిరాశ్రయులయ్యారు.



ఇజ్రాయెల్ పార్లమెంట్ (నెస్సెట్)లో ట్రంప్ ప్రసంగిస్తుండగా, రికగ్నైస్ పాలస్తీనా(పాలస్తీనాను గుర్తించాలి) అని ముద్రించిన పేపర్‌ను ప్రదర్శిస్తూ, నినాదాలు చేసిన వామపక్ష నెస్సెట్ సభ్యులు అయిమాన్ ఒడే, ఒఫర్ కాస్సిఫ్‌లను వెంటనే బైటికి తీసుకెళ్తున్న భద్రతా సిబ్బంది

## సిబిఐ ఛార్జిషీట్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించింది. 2004–2009 మధ్య కాలంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా పని చేశారు. భారతీయ రైల్వేకు చెందిన రెండు బిఎన్ఆర్ హోటళ్లను ముందుగా ఐఆర్‌సిటిసికి బదిలీ చేసి, వాటి నిర్వహణ కాంట్రాక్టులను బిహార్‌లోని సుజాత హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారని ఛార్జిషీట్‌లో సిబిఐ తెలిపింది. ఆ ఒప్పందానికి బదులుగా లాలూ ప్రసాద్ యాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని పేర్కొంది. ఈ క్రమంలో టెండర్ ప్రక్రియను తారుమారు చేసి ఆ ప్రైవేట్ సంస్థకు సహాయం చేశారని ఆరోపించింది. ఆ రెండు హోటళ్లు ఒకటి రాంచీలో ఉండగా, మరోకటి పూరీలో ఉందని ఈ వ్యవహారం 2004 నుంచి 2014 మధ్య జరిగిందని తెలిపింది. కాగా, 'ఇది సాధారణ కోర్టు ప్రక్రియ. సోమవారం హాజరు కావాలని కోర్టు సమన్లు జారీ చేయడంతో ఇక్కడికి వచ్చాం. ఈ కేసును న్యాయస్థానంలోనే పోరాడుతాం. ఎన్నికల దగ్గరకు రాగానే కోర్టు కేసులు వస్తాయని కొన్ని రోజుల నుంచి మేము చెబుతూనే ఉన్నాం. మేము కోర్టు తీర్పును గౌరవిస్తాం. వీటన్నింటిపైనా ఇప్పటికీ పోరాడుతున్నాం. ఆయన రైల్వే మంత్రిగా చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయనకు మేనేజ్‌మెంట్ గురు అనే పేరు ఉంది' అని లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ అన్నారు.

## సిబిఐ విచారణ (మొదటి పేజీ తరువాయి)

కదిలించిందన్నారు. అన్ని పార్టీల ఆందోళనలను తొలగించడానికి సమగ్ర దర్యాప్తు అవసరం ఉందని అభిప్రాయపడ్డట్లు సుప్రీం తెలిపింది. సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందగా అనేకమంది గాయపడ్డారు. ఈ ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించాలని టివికె కోరగా మద్రాస్ హైకోర్టు అందుకు నిరాకరించింది. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు తీర్పును టివికె సుప్రీంలో సవాల్ చేసింది. మరో వైపు డిఎంకె సర్కార్‌పై టివికె పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. 'విజయ్ ర్యాలీకి ఆలస్యంగా వచ్చాడనే ఆరోపణలు పూర్తిగా నిరాధారం. పోలీసులు టివికె సభ్యులను ఉగ్రవాదుల్లాగా భావించి వారిపై దాడి చేశారు. టివికెను అణచివేయడానికి డిఎంకె ప్రయత్నాలు చేసింది. విజయ్ మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య వచ్చాని టివికె జనరల్ సెక్రటరీ ఆధవ్ అర్జున చెప్పారు.

## సుప్రీం కోర్టు


(మొదటి పేజీ తరువాయి)

నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని పిటిషనర్ తెలియజేయగా.. రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని చెప్పింది. కాగా బిజెపి, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందని విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించడం కోసం ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శలు చేశారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారని ఆరోపించారు. మహారాష్ట్రతోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఓట్ల చోరీ చేయడంలో ఎన్‌డిఎ ప్రభుత్వం విజయవంతమైందని విమర్శించారు. బిహార్‌లో మాత్రం ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై సిట్ విచారణ కోసం పిల్ వేయగా సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.












Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com